# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 25 మే 2024 | సంపుటి: 17 | సంచిక: 74 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగాము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కేరళలో బర్డ్‌ఫ్లూ కలవరం

### పెంపుడు పక్షులను చంపాలని నిర్ణయం



తిరువనంతపురం,మే24: బర్డ్ ఫ్లూ కలవరం కేరళను వణికిస్తోంది. మానర్కాడ్ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాంతీయ కోళ్ల ఫారంలో బర్డ్ ఫ్లూ చాలా వేగంగా వ్యాప్తి చెందినట్లు జిల్లా అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు కోళ్ల ఫారాలు ఉన్న ఒక కి.మీ పరిధిలో ఉన్న పెంపుడు పక్షులను వెంటనే చంపాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని కోడి, మిగతా 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నిక రోజు ఉద్యోగులకు స్పెషల్ లీవ్

### ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు



హైదరాబాద్,మే24: ఈనెల 27న ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మిగతా 2లో..

## ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు

### తిరుమల తరహాలో అందుబాటులోకి సేవలు

యాదాద్రి,మే24: తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఇలా వైకుంఠంగా పేరుందిన తిరుమల తరహాలో యాదాద్రిలో ఆలయనిర్మాణం, మాఢవీధులు, స్వామివారి పూజ కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ

మిగతా 12లో..



# రాష్ట్ర అవతరణ వేడుకలకు ఈసీ అనుమతి

### ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించి సూచనలుచేసిన సీఎస్

హైదరాబాద్,మే24: తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించనున్నారు. ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధశాఖల అధికారులను ఆదేశించారు. దశాబ్ది వేడుకలు కావడంతో ధూమ్‌ధామ్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో తెలంగాణ ఉద్యమకారులను సిఎం రేవంత్ సన్మానించే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో, అందుకు తగిన విధంగా మిగతా 2లో..



## మేడిగడ్డను సందర్శించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,మే24: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడిగడ్డను సందర్శించ నున్నారు. వచ్చేవారం ఆయన పర్యటన ఉడనుంది. ఏ రోజున సీఎం విజిట్ చేస్తారనేది రెండు మిగతా 12లో..

# దేవుడు తనను వెనక్కి పిలవడు

## 2047 నాటికి వికసిత్ భారత్

### లక్ష్యాన్ని సాధిస్తాననే పూర్తి విశ్వాసం ఉంది

### 24 గంటలు పని చేసేలా దేవుడు నన్ను నియమించాడు

### జాతీయ ఛానెల్ ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్రమోదీ



న్యూఢిల్లీ,మే24: సార్వత్రిక ఎన్నికల వేళ బీజేపీలో కొత్త చర్చ మొదలైంది. మోదీ తర్వాత నెక్ట్స్ ప్రధాని ఎవరు? ఒకవేళ బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే.. పార్టీ నిబంధనల ప్రకారం మరో ఏడాది మాత్రమే మోదీ ఆ పదవిలో కొనసాగుతారు. ఆ తర్వాత ఎవరు? అమిత్ షా లేక మరెవరైనా ఉన్నారా? ఇదే చర్చ జాతీయస్థాయిలో కొనసాగుతోంది. బీజేపీలో ప్రస్తుత నేతకు వయసు అయిపోయిందని , ఏడాది తర్వాత రిటైర్మెంట్ కావచ్చని ప్రత్యర్థి పార్టీలు కామెంట్స్ చేస్తున్నాయి. ఈ ప్రచారానికి తనదైన శైలిలో ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు ప్రధాని నరేంద్రమోదీ. ప్రత్యేక కార్య సాధన కోసం భవవంతుడు తనను పంపించాడని చెప్పుకొచ్చారు. లక్ష్యసాధన కోసం 2047 వరకు 24 గంటలు పని చేసేలా దేవుడు తనను నియమించాడని భావిస్తున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. మిగతా 2లో..

## ప్రపంచస్థాయి నగరాల్లో హైదరాబాద్

### దేశంలో టాప్ 10-సిటీల జాబితాలో చోటు

### ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ గ్లోబల్ సిటీస్ ఇండెక్స్ 2024

న్యూఢిల్లీ,మే24: దేశంతో పాటు అంతర్జాతీయంగా హైదరాబాద్ ఖ్యాతి రోజు రోజుకు పెరుగుతోంది. ఐటీ, ఫార్మా రంగాలకు గమ్యస్థానంగా ఉన్న హైదరాబాద్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా ఉంది. ఇతర నగరాలతో పోలిస్తే భౌగోళిక స్వరూపం, శీతోష్ణస్థితి పరిస్థితులు హైదరాబాద్‌ని మరింత విశిష్టంగా మారుస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా 'ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ గ్లోబల్ సిటీస్ ఇండెక్స్ 2024' పేరుతో విడుదల చేసిన నివేదికలో హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరాల జాబితాలో చోటు సంపాదించుకుంది. ప్రపంచ వ్యాప్తంగా 564వ స్థానంలో ఉంది. గ్లోబల్ సిటీస్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని అగ్ర నగరాల జాబితాలో ఢిల్లీ గ్లోబల్ ర్యాంక్ 350 సాధించింది. ఇండియాలో తొలిస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా, ఈ జాబితాలో న్యూయార్క్ అగ్రస్థానంలో ఉంది. స్వతంత్ర ఆర్థిక సలహా మిగతా 2లో..



## కేటీఆర్‌పై పరువునష్టం దావావేస్తా..

### మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మే24: కేటీఆర్ క్షమాపణ చెప్పాలి.. లేదంటే పరువు నష్టం దావా వేస్తా అని మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్.. ఓ యువరాజు, మొన్నటి వరకు కేసీఆర్ ని తిట్టని తిట్టు తిట్టిన ఆర్ఎస్ పీ కేసీఆర్ పంచన చేరారని మండిపడ్డారు. చనిపోయిన శ్రీధర్ రెడ్డి దుర్మార్గుడు కాదన్నారు. హత్య బాధాకరం అన్నారు. కేటీఆర్.. నిన్న ఏం జరిగిందో మిగతా 12లో..

## అమెరికా ఆస్తులను జప్తు చేయండి

### రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశాలు

### పుతిన్ కీలక ఉత్తర్వులు జారీ

న్యూఢిల్లీ,మే24: రష్యా సైనికులు ఉక్రెయిన్‌లో నగరాల మీదుగా ముందుకు సాగుతున్నారు. దీంతో పాశ్చాత్య దేశాలు ప్రత్యక్ష యుద్ధానికి దిగకుండా రష్యాను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా రష్యాపై పలు ఆంక్షలు విధించి పశ్చిమ దేశాల ఆస్తులు, విదేశీ నిల్వలను స్తంభింపజేసింది. ఉక్రెయిన్‌కు సాయం

మిగతా 12లో..

## గనుల శాఖలో అవినీతి చెద

### ఆరుగురు అధికారులపై వేటు

హైదరాబాద్,మే24: తెలంగాణ గనులు, భూగర్భ శాఖలో అవినీతి ఆరోపణలతో ఆరుగురు అధికారులపై ప్రభుత్వం వేటేసింది. గనుల శాఖలో డిప్యుటేషన్ పై జీఎంలుగా పని చేస్తున్న పాండురంగారావు, దేవేందర్ రెడ్డి, ప్రశాంతి, ప్రాజెక్టు ఆఫీసర్స్ దశరథం, తోట శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లను మాతృ సంస్థలకు బదిలీ చేసింది. అధికారుల అవినీతిపై ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మిగతా 12లో..

## బంగ్లా ఎంపి మహమ్మద్ అన్వర్ హత్యలో హనీట్రాప్

- వలపువలలోకి లాగా క్రూరంగా హత్య
- సన్నిహితంగా ఉంటూనే హత్యకు సహకరించిన కొందరు
- అక్రమ వలసదారుడిని అరెస్ట్‌చేసిన కోల్‌కతా పోలీసులు

కోల్‌కతా,మే24: చికిత్స కోసం పశ్చిమ బెంగాల్‌కు వచ్చి హత్యకు గురైన బంగ్లాదేశ్ ఎంపీ మహమ్మద్ అన్వర్ ఉల్ అనర్ కేసులో మరిన్ని దారుణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఓ మహిళతో ఆయనను వలపు వలలోకి లాగి హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఓ అక్రమ వలసదారుడిని

మిగతా 2లో..

# మోసపోతే గోసపడతాం

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి

### నకిరేకల్ ప్రచారంలో బిఆర్ఎస్ నేత కేటీఆర్



**నిజాలు బయటపెడితే కేసులా!!**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కేటీఆర్**

**ఆర్టీసీ లోగోపై కేసులు పెట్టడంపై ఆగ్రహం**

నల్లగొండ,మే24: మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడింట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్దాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు మిగతా 2లో..

## కిషన్‌రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక జరిగితే సన్మానిస్తా

### ఆయనకూ వాజ్‌పేయ్‌లా మంచి గుణాలు ఉన్నాయి

### ప్రధాని మోడీ ఎక్కడికెళితే అక్కడి టోపీ పెట్టేస్తున్నారు

### కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య




హైదరాబాద్,మే24: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్‌గా కిషన్‌రెడ్డి మారారని పొగడ్తలు కురింపించారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలను సంతోషంగా స్వాగతిస్తున్నానని తెలిపారు. మిగతా 12లో..

## రాష్ట్రంలో భారీగా నకిలీ విత్తనాల పట్టివేత

### ఆదిలాబాద్, జడ్చర్లలో దాడులు చేసి పలువురి అరెస్ట్



హైదరాబాద్,మే24: రాష్ట్రంలో నకిలీ విత్తనాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఎక్కడ సమాచారం వచ్చినా వెంటనే అరికట్టి, నకిలీ విక్రేతలను అరెస్ట్ చేస్తోంది. తాజాగా ఆదిలాబాద్ పట్టణంలో,జడ్చర్లలో నకిలీ పత్తి విత్తనాల తయారీ కేంద్రం గుట్టురట్టయింది. శుక్రవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ రాంనగర్ ప్రాంతంలో గోదాంలో నకిలీ విత్తనాలు తయారీ కేంద్రంపై పోలీసులు దాడి చేసి నిర్వాహకుడితో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వివిధ కంపెనీలకు చెందిన 945 పత్తి విత్తనాల ప్యాకెట్లతో పాటు మిగతా 12లో..

## నేడు ఆరో దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

### 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్

### 58 నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలు

న్యూఢిల్లీ,మే24: దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్ జరిగింది. శనివారం 25 మే ఆరో దశ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. ఈ దశలో లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మరో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో మిగతా 2లో..



# సంపాదకీయం

## బిఆర్ఎస్ నేతల పెడబొబ్బలు !

దొంగే దొంగాదొంగా అని అరవాలి. ..అల్లరి చేయాలి. గాయ్ చేయాలి. గత్తర లేపాలి. ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ అదే చేస్తోంది. అప్పులు చేశారంటే సమాధానం లేదు. కాళేశ్వరం కుప్ప చేశారంటే మాటల్లేవు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటే ..అది పోలీసులు చేసే పనులంటూ..దాటవేత... ఒక్కటేంటి.. పదేళ్లలో తెలంగాణను చిక్కుముడులు వేసి కోలుకోకుండా దెబ్బవేసిన ఘనత కల్వకుంట వారిది. అయినా ఇంకా పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరిగిందని అంటున్నారు. ఆరు నెలల్లోనే అస్తవ్యస్తం అయ్యిందని గావు కేకలు పెడుతున్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు ఎక్కడికి వెళ్లినా అంగట్లో పెద్దమ్మలోళ్లు అరిచినట్లుగా చేస్తున్నారు. పాలేందో నీళ్లేందో తేలిపోయిందట... వద్దురా ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారట..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందట.. వడ్లకు బోనస్ కాదు కదా అసలు వడ్లే కొనడం లేదట.. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారట.. రేవంత్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో వెళ్తోందట...మంచి నీళ్లు రావడం లేదు.. కరెంటు లేదు.. పథకాలు బంద్ అయ్యాయట.. కేసీఆర్ హయాంలో రైతులకు కరెంటుకు ఇబ్బంది లేనేలేదట. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయట. వడ్లకు బోనస్ బోగస్.. రైతుభరోసా రాలేదు. మహిళలకు 2500 రాలేదు.. అవ్వాతాతల కు 4 వేల పింఛన్ రాలేదు. రైతులకు 2 లక్షల రుణమాఫీ కాలేదు.. ఒక్క ఉచిత బస్సు తప్ప అన్నీ తుస్ అని అట. నిరుద్యోగులకు 4 వేల భృతి ఇస్తామని ఇవ్వడం లేదట.. ఇలా ఎందుకు జరిగిందన్న ఇంగితం లేకుండా మాట్లాతున్నారు. అడిగేవారు లేరనుకుంటున్నారు. తెలంగాణను అధోగతి పాలు చేసిన బిఆర్ఎస్ ఇప్పుడు ఎదురుదాడి చేయడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. నిజంగా ఇవన్నీ ఇవ్వాలంటే రాష్ట్రం గాడిలో ఉందా లేదా చెక్ చేయాలి. కానీ కారులో వచ్చిన కల్వకుంట్ల వారు బంగారు తెలంగాణ... ధనిక తెలంగాణ అంటూ ఊదరగొట్టి కరిమింగిన వెలగపండును చేసి వెళ్లారు. వారి నిర్వాకంపై ప్రపంచ మంతా కోడై కూస్తుంటే ప్రజలకు తెలియకుండా..వారి మదిలో చేరుకుండా గత్తర లేపుతున్నారు. నిజానికి గత ప్రభుత్వాలు చేసిన పాపాలపై ఆనాటి పాలకులును నిలదీసి కక్కించేలా చట్టాలు రావాలి. ఉత్త పుణ్యానికి తెలంగాణను పూర్తిగా డొల్లగా మార్చారు. చెప్పుకుంటూ పోతే అనేక విషయాలు చర్చించవచ్చు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు అందడంలేదంటే కారణం..గత ప్రభుత్వం. ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు క్లియర్ కావడం లేదంటే గత పాలకులే కారణం. ఇలా చెప్పుఉంటూ పోతే అనేక విధాలుగా అప్పులకుప్ప చేసి అందమైన బొమ్మను చూపారు. ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేసే కంపెనీలకు బిల్లుల చెల్లింపు జరగలేదు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకూ చెల్లింపుల్లేవు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకు పోయిన బిల్లులు ఇప్పటికీ క్లియర్ కావడం లేదు. ఖజానాలో సొమ్ములేక ప్రభుత్వం వీటిని పెండింగ్‌లో పెడుతోంది. దీంతో ఆయా వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. కాలేజీ యాజమాన్యాల నుంచి విద్యార్థులకు సమస్యలు ఎదురవుతుండగా, ఆస్పత్రుల్లో మందులు లభించక, ఆరోగ్యశ్రీ సేవలు సవ్యంగా అందక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారిందని యాజమాన్యాలు వాపోతున్నాయి. కాలేజీలను మూసేసుకునే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఔషధ కంపెనీలు తమకు బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేయలేమంటూ చేతులెత్తేస్తున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ బిల్లులు పది నెలలుగా క్లియర్ కావడం లేదని నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం అంటోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడానికి గతంలో కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం తప్ప మరోటి కాదు. వారు చేసిన అప్పులకు వడ్డీలు తడిసి మోపెడు అయ్యాయి. నెలవారీగా సమకూరుతున్న రాబడులు.. నెలవారీ వ్యయాలకే సరిపోతుండడంతో ప్రభుత్వ ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. జీతాలు చెల్లించడం గగనంగా మార్చారు. రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల బకాయిలు ఐదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయంటే ఎంత దారుణంగా గత ప్రభుత్వం వ్యవహరించిం దో చర్చించాలి. 2019-20 సంవత్సరం నుంచి ఫీజులను ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలకు చెల్లించక పోవడంతో అవి భారీగా పేరుకుపోయాయి. వీటికి ప్రతి ఏటా కొంత కలుస్తూ ప్రస్తుతం ఈ రెండు పద్దుల కింద రూ.6 వేల కోట్ల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రీయింబర్స్‌మెంట్ బకాయిలే రూ.4 వేల కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. ఫలితంగా ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని బయటికెళ్లబోయే విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మరోవైపు ఇంటర్, డిగ్రీ పూర్తియిన విద్యార్థులు రెండు మూడేళ్ల క్రితమే కోర్సును పూర్తి చేసినా.. ఫీజు రీయింబర్స్ కాలేదు. ప్రధానంగా అప్పుల అసలు, వడ్డీలు చెల్లించాలంటేనే ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. నెలవారీగా సమకూరుతున్న రాబడులు... నెలవారీ వ్యయాలకే సరిపోతున్నాయి. ఇందులో ప్రతి నెలా అన్ని రకాల రాబడుల ద్వారా రూ.12-14 వేల కోట్ల వరకు నిధులు సమకూరుతున్నాయి. నెలకు మరో రూ.4-5 వేల కోట్ల వరకు రుణాలు తీసుకుంటోంది. ఇలా వచ్చే రూ.18-19 వేల కోట్లను ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, అప్పుల కిస్తులు, వడ్డీ చెల్లింపులకు సర్దుతోంది. పర్యవసానంగా సప్లిమెంటరీ బిల్లుల క్లియరెన్స్‌కు ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. అప్పుల అసలు, వడ్డీల కింద 2023-24లో ప్రభుత్వం రూ.53,978 కోట్లను చెల్లించాల్సి వచ్చింది. అంటే... నెలకు సగటున రూ.5 వేల కోట్లు అసలు, వడ్డీలకే సరిపోయాయి.ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల కింద రూ.4,500 కోట్లకు పైగా చెల్లించాలి. ఈ వడ్డీలు, వేతనాలే సింహభాగం నిధులను హరిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని శాఖలను ఊడ్చేశారు. అందినకాడికి కల్వకుంట్ల వారు అప్పులు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ మీద పడి కుటుంబమంతా ఏడ్చేస్తోంది. వీరికి తోడు బిజెపి వారు కూడా శాపనార్థాలు లంఖించుకున్నారు. ప్రభుత్వం రాగానే సర్దుకునే లోపే చేస్తున్న విమర్శలు..కేవలం చేసిన తప్పులను,అప్పులను కప్పి పుచ్చుకునేందుకే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు ఈసీ అనుమతి

మొదటిపేజీ తరువాయి..

విస్తృత ఏర్పాట్లు చేయాలని శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. సీఎం ముందుగా గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర పారంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# దేవుడు తనను వెనక్కి పిలవడు

మొదటిపేజీ తరువాయి..

ఈ యవ్వారంపై సొంత పార్టీలో జరుగుతున్న చర్చ, అటు విపక్షాలకు కౌంటరిచ్చేశారు మోదీ. ఇటీవల ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. దేవుడు తనకు మార్గం చూపించాడని, శక్తి ఇస్తున్నాడని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తాననే పూర్తి విశ్వాసం ఉందన్నారు. అప్పటివరకు దేవుడు తనను వెనక్కి పిలవడని అనుకున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలో ఇక్కడ తప్ప మరెక్కడా తనకు చోటు లేదని వ్యాఖ్యానించారు ప్రధాని మోదీ. మోదీ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి



వచ్చిన తర్వాత కొత్త పద్దతిని తీసుకొచ్చారు. 75 ఏళ్లు నిండిన వారు రాజకీయాల నుంచి రిటైర్మెంట్ ఇవ్వాలనే నిబంధన తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్‌జోషి, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్పతోపాటు మరికొందరు నేతలు రాజకీయాలకు దూరమయ్యారు. ఈ లెక్కన మరో ఏడాదితో మోదీ రిటైర్మెంట్ సమయం వచ్చేసింది. ఈ విషయాన్ని సొంత పార్టీలోని నేతలు చర్చించుకోవడం మొదలైంది. మోదీ తర్వాత అమిత్ షాతోపాటు పలువురు నేతలు ఆయన కుర్చీ కోసం పోటీ పడుతున్నట్లు ఢిల్లీ సర్కిల్స్‌లో వార్తలు జోరందుకున్నాయి. ఈ క్రమంలో ఆయా వార్తలకు ప్రధాని మోదీ ఈ విధంగా ఫుల్‌స్టాప్ పెట్టారు.యూపీలోని ఎన్నికల సభలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. బీజేపీ లో పెద్దవాళ్లకు రిటైర్‌మెంట్ వయసు దగ్గరకు వచ్చిందని మహా అంటే ఏడాది మాత్రమే ఉంటారన్నారు. దీని తర్వాత ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్ వయసును ఉద్దేశించి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనకు 77 ఏళ్లు వచ్చాయని, అనేక సమస్యలు వెంటాడుతాయని, రాజకీయాల నుంచి తప్పుకుంటే బాగుంటుందని ఒడిషా ప్రచారంలో చెప్పుకొచ్చారు. దానికి కాంగ్రెస్ పార్టీ నుంచి కౌంటర్లు పడిపోయాయి. మోదీ తర్వాత ఆ కుర్చీ కోసం అమిత్‌షా పోటీ పడుతున్నారని చిదంబరం తనదైన శైలిలో సెటైర్లు వేశారు. ఎన్నికల వేళ జరుగుతున్న ఈ తరహా ప్రచారానికి ప్రధాని మోదీ తనదైనశైలిలో ఫుల్‌స్టాప్ పెట్టారని అంటున్నారు. మరి బీజేపీలో మిగతా నేతల మాటేంటన్నది కొత్త సమస్య.
కాగా.. ప్రధాని మోదీ శుక్రవారం హిమాచల్‌ప్రదేశ్ మండీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా చివరి విడతలో జూన్ 1న మండీ నియోజకవర్గానికి పోలింగ్ జరగనుంది. ఈ సందర్భంగా మండీలో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండి బీజేపీ అభ్యర్థి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్%ర్% ప్రధానికి గులాబీ పువ్వుతో స్వాగతం పలికారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలు షేర్ చేశారు. ప్రధాని మోదీ స్టేజ్ మీదకు రాగానే కంగనా రనౌత్ నమస్కారం చేసి ఎర్ర గులాబీని అందజేశారు. సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేస్తూ%ర్% మండీకి స్వాగతం అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఇక కంగనా రనౌత్ క్రీమ్ చీరతో హిమాచలీ టోపీని ధరించారు. ఇక ఈ కార్యక్రమానికి స్థానికులు భారీగా తరలివచ్చినట్లు కంగనా ఫొటోలు పంచుకున్నారు. ఈ పోస్ట్‌పై ఓ అభిమాని చాలా అద్భుతం అని వ్యాఖ్యానించారు. దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరుగుతోంది. ఇప్పటికే ఐదు దశల పోలింగ్ ముగిసింది. ఆరో విడత శనివారం జరగనుంది. చివరి విడత జూన్ 1న జరగనుంది. మండీ నియోజకవర్గానికి కూడా జూన్ 1న పోలింగ్ జరగనుంది. ఇక ఎన్నికల ఫలితాలు మాత్రం జూన్ 4న విడుదల కానున్నాయి.

# మోసపోతే గోసపడతాం

మొదటిపేజీ తరువాయి..

రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్దాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్దాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్దాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్దాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు విమర్శించారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నిజాలను బట్టబయలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న



కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కానీ అధికార పార్టీ నాయకులే తప్పుడు ప్రచారం చేస్తే వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. నా బంధువుకు రూ. 10 వేల కోట్ల కొవిడ్ కాంట్రాక్ట్ వచ్చిందని సీఎం ఆరోపించారు. సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లు నకిలీ కథ అల్లారు. కేంద్ర హోం మంత్రి నకిలీ వీడియోను రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను సీఎం పోస్టు చేశారు. మరి నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టరు అని కేటీఆర్ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇకపోతే టీఎస్ ఆర్టీసీ కొత్త లోగో ప్రచారం విషయంలో బీఆర్ఎస్ నాయకులు, మద్దతుదారులపై కేసులు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా స్పందించారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా డీజీపీ రవి గుప్తా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్నవారిపై కేసులు ఎందుకు పెట్టలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆర్టీసీ కొత్త లోగో అంటూ ప్రచారం చేసిన ఎన్టీవీ, బిగ్ టీవీ చానెల్స్, వెలుగు దినపత్రికపై కేసులు ఎందుకు పెట్టలేదని అడిగారు. రాజకీయ పెద్దల మాటలు విని వేధిస్తే మిమ్మల్ని కూడా కోర్టుకు లాగుతామని కేటీఆర్ హెచ్చరించారు

# కేరళలో బర్డ్‌ఫ్లూ కలవరం

మొదటిపేజీ తరువాయి..

బాతు, పిట్ట, ఇతర పక్షుల పౌల్ట్రీ ఉత్పత్తుల విక్రయాలను ప్రభుత్వం ప్రస్తుతం నిషేధించింది. ఫ్లూ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైరస్‌ను నిర్వీర్యం చేసేందుకు రసాయనాలు స్ప్రే చేస్తున్నారు. కోళ్ల ఫారం నుంచి 1 నుంచి 10 కి.మీ మేర పరిధిని రెడ్ జోన్‌గా ప్రకటించామని అధికారులు పేర్కొన్నారు.



కొట్టాయం జిల్లాలో చికెన్, బాతు, పిట్ట, ఇతర పక్షుల పౌల్ట్రీ ఉత్పత్తుల అమ్మకం, దిగుమతిపై అధికారులు నిషేధం విధించారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక రోజు ఉద్యోగులకు స్పెషల్ లీవ్

మొదటిపేజీ తరువాయి..



వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రైవేటు ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని చట్టంలో లేనందున తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సీఈవో సూచించారు. ప్రైవేటు కంపెనీలు, వ్యాపార సంస్థలు తమ సిబ్బంది ఓటు వేసేందుకు వీలుగా షిఫ్టులు సర్దుబాటు లేదా ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# బంగ్లా ఎంపి మహమ్మద్ అన్వర్ హత్యలో హనీట్రాప్

మొదటిపేజీ తరువాయి..

కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. హత్య అనంతరం మృతదేహాన్ని అదృశ్యం చేసేందుకు నిందితులు దారుణంగా ప్రవర్తించారని తెలుస్తోంది. దానిపై చర్మాన్ని ఒలిచి.. ముక్కలుగా నరికినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అన్వర్ హత్య కేసులో సీసీటీవీ దృశ్యాలను పోలీసులు పరిశీలించారు. అమెరికాలో నివసించే ఓ మిత్రుడు అద్దెకు తీసుకున్న టౌన్‌హాల్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లిన ఆయన.. ఆ తర్వాత



తిరిగిరాలేదని గుర్తించారు. బంగ్లా ఎంపీని ఓ మహిళతో హనీట్రాప్ చేయించి ఆ అపార్ట్‌మెంట్‌లోకి రప్పించి ఉంటారని ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుడి స్నేహితుడికి ఆ మహిళ సన్నిహితురాలే. ఫ్లాట్‌లోకి వెళ్లగానే ఆయనను హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నాం అని బెంగాల్ సీఐడీ అధికారి ఒకరు వెల్లడించారు. ఇప్పటి వరకు ఉన్న ఆధారాలను పరిశీలిస్తే ఎంపీని గొంతునులిమి చంపినట్లు తెలుస్తోందని పోలీసులు చెబుతున్నారు. ఆ తర్వాత ఆయన మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఉంటారని భావిస్తున్నారు. ఆయన చర్మాన్ని వేరు చేశారు. దుర్వాసన రాకుండా ఉండేందుకు శరీర భాగాలకు పసుపు కలిపి పెట్టినట్లుగా అనిపిస్తోంది. కొన్ని భాగాలను ఫ్రిజ్‌లో పెట్టినట్లు ప్రాథమికంగా నిర్ధరించాం. అక్కడి నుంచి నమూనాలను సేకరించాం. ఎంపీ శరీర భాగాలను ఎ÷-లాస్టిక్ బ్యాగుల్లో తీసుకుని వివిధ ప్రదేశాల్లో పడేసి ఉంటారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి వచ్చిన వలసదారు జిహాద్ హవల్దార్‌ను పోలీసులు ముంబయిలో అరెస్టు చేశారు. ఈ ఘోరంలో అతడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు. ఎంపీని హత్య చేసి ఆయన మృతదేహాన్ని గుర్తించడానికి వీల్లేకుండా ఛిద్రం చేసినట్లు నిందితుడు హవల్దార్ అంగీకరించాడు. ఈ ఘటన వెనుక ప్రధాన సూత్రధారి బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అఖ్తరుజమాన్ అని బయటపెట్టాడు. అతడి ఆదేశాలతోనే తాను ఈ పనిచేసినట్లు విచారణలో చెప్పాడు‘ అని సీఐడీ వర్గాలు వెల్లడించాయి. మహమ్మద్ అనర్ మే 12న కోల్‌కతా శివారులో ఉన్న తన స్నేహితుడి ఇంట్లో బస చేశారు. ఆ మరుసటి రోజు పని ఉందని బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. ఎంపీ కోసం పోలీసులు విస్తృతంగా గాలించగా.. వారం తర్వాత హత్య విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని బంగ్లా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినా.. ఇంతవరకు మృతదేహం దొరకలేదు.

# నేడు ఆరో దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

మొత్తంగా 58 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఉత్తరప్రదేశ్ 14, పశ్చిమ బెంగాల్ 8, ఢిల్లీ 7, ఒడిశా 6, బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కశ్మీర్ 1, జార□ండ్ 4 సీట్లకుగానూ ఏకంగా 889 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారు.గత నెలలో ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా మే 7 నుండి మే 25 కు మార్చింది. ఇక రేపు జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఇక దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు చూస్తే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్, ఫుల్పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, డోమ్రియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజంగఢ్, జౌన్‌పూర్, మచ్లిషహర్, భదోహి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తమ్లుక్, కంఠి, ఘటల్, ఝర్‌గ్రామ్, మేదినీపూర్, పురూలియా, బంకురా, బిష్ణుపూర్ హర్యానా రాష్ట్రంలోని అంబాలా, కురుక్షేత్ర, సిర్సా, హిసార్, కర్నాల్, సోనిపట్, రోహ్తక్, భివానీ-మహేంద్రగఢ్, గుర్గావ్, ఫరీదాబాద్ జార□ండ్ రాష్ట్రంలోని గిరిడి, ధన్‌బాద్, రాంచీ, జంషెడ్‌పూర్ బీహార్ రాష్ట్రంలోని వాల్మీకి నగర్, పశ్చిమ్ చంపారన్, పూర్వి చంపారన్, షెయోహర్, వైశాలి, గోపాల్‌గంజ్ , శివన్, మహారాజ్‌గంజ్ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్, పూరి, ధెంకనల్, కియోంజర్ , కటక్, సంబల్పూర్ జమ్మూ కశ్మీర్ (కేంద్రపాలిత ప్రాంతం) లో అనంతనాగ్-రాజౌరి ఢిల్లీ (కేంద్రపాలిత ప్రాంతం) లో చాందినీ చౌక్, ఈశాన్య ఢిల్లీ, తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీ, వాయువ్య ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీలలో జరగనున్నాయి.

# రాజస్థాన్‌లో తీవ్రమైన వాడగాలులు

## రాష్ట్ర వ్యాప్తంగా 48. 8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

జలోర్,మే24: ఉత్తర భారత్‌ను తీవ్రమైన వడగాలులు హడలెత్తిస్తున్నాయి. గత కొద్ది రోజులు ఎండలు తీవ్రంగా మండిపోతున్నాయి. దీంతో బయటకురావాలంటేనే హడలెత్తిపోతున్నారు.ఉదయం నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. దీంతో వృద్ధులు, పిల్లలు బెంబేలెత్తిపోతున్నారు.భీకరమైన ఎండలు కారణంగా రాజస్థాన్‌లో ఇప్పటివరకు 12 మంది చనిపోయారు. జలోర్‌లో నలుగురు, బార్మర్‌లో ఇద్దరు కార్మికులు ప్రాణాలొదిలారు. రాష్ట్ర వ్యాప్తంగా 48. 8 డిగ్రీల ఉష్ణోగ్రతతో హడలెత్తిస్తోంది. ఈ సంవత్సరం ఇప్పటివరకు దేశంలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఇదే. హీట్ స్ట్రోక్ కారణంగానే ప్రజలు అనారోగ్యానికి గురై చనిపోయినట్లుగా అనుమానిస్తున్నారు. అధికారులు మాత్రం అధికారికంగా ప్రకటించలేదు. గత కొద్ది రోజులుగా వేడి గాలులకు ప్రజలు అల్లాడిపోతున్నారు. అల్వార్, భిల్వారా, బలోత్రా, జైసల్మేర్‌లలో కూడా తీవ్రమైన వేడిగాలులు కారణంగా మృత్యువాత పడ్డారు. బాధితులందరికీ ప్రభుత్వం ‘రిలీఫ్ ప్యాకేజీ’ అందజేస్తుందని రాజస్థాన్ విపత్తు నిర్వహణ మరియు సహాయ మంత్రి కిరోరి లాల్ మీనా తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.పంజాబ్, హర్యానా, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కూడా గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకున్నాయని అధికారిక సమాచారం. తాజా పరిస్థితుల నేపథ్యంలో రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, యూపీకి ‘రెడ్’ భారత వాతావరణ శాఖ వార్నింగ్ జారీ చేసింది. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అన్ని వయసుల వారు జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్‌లలో రాబోయే మూడు రోజుల్లో వెచ్చని రాత్రి పరిస్థితులు ఉంటాయని తెలిపింది.ఇదిలా ఉంటే దేశంలో ఇంకా రెండు విడతల పోలింగ్ మిగిలి ఉంది. శనివార ఆరో విడత, జూన్ 1న ఏడో విడత పోలింగ్ జరగాల్సి ఉంది. తాజా వేడి పరిస్థితులు పోలింగ్‌పై ప్రభావం చూపించే అవకాశం ఉంది.

# రజనీకాంత్‌కు అబుదాబీ గోల్డెన్ వీసా

## అక్కడి హిందూ ఆలయాన్ని సందర్శించిన తలైవా

న్యూఢిల్లీ,మే24: అబుదాబీ ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక యూఏఈ గోల్డెన్ వీసా సూపర్ స్టార్ రజనీకాంత్ అందుకున్నారు. ఈ వీసా అందుకోవడం సంతోషంగా ఉందని రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా అబుదాబీ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు చెప్పారు. అలాగే తన స్నేహితుడు లూలు గ్రూప్ సీఎండీ యూసఫ్ ఆలీకు సైతం ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వీసా అందుకున్న తర్వాత రజనీకాంత్.. అబుదాబీలోని బీఏపీఎస్ హిందూ దేవాలయానికి వెళ్లారు. దేవాలయంలోని కోలువు తీరిన స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయ విశిష్టతతోపాటు నిర్మాణ శైలిని రజనీకాంత్‌కు ఆలయ పూజారులు వివరించారు. ఆ క్రమంలో రజనీ చేతికి ఆలయ పూజారి తాడు కట్టారు. అలాగే ఆయనకు పుస్తకాన్ని సైతం అందజేశారు. ఇటీవల అబుదాబిలోని హిందూ ఆలయాన్ని రజనీకాంత్ సందర్శించారు. ఆ దేశంలోని హిందూ మందిర్‌ను సందర్శించిన అనంతరం ఆలయ అధికారిక సోషల్ మీడియా ఖాతా, చీలో ఆకర్షణీయమైన చిత్రాలను, రజనీకాంత్ ఆలయాన్ని సందర్శనకు సంబంధించిన వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో రజనీకాంత్ కు ఆలయ పూజారి.. ఆలయ ప్రాముఖ్యత గురించి వివరించారు. పూజారి రజనీకాంత్ మణికట్టుకు పవిత్రమైన దారాన్ని రక్షగా కట్టారు. ఆలయం నుంచి బయటకు వచ్చే ముందు బాప్స్ ఆలయాన్ని సందర్శించినందుకు గుర్తుగా ఒక పుస్తకాన్ని అందజేశారు. ఇలా హిందూ ఆలయాన్ని సందర్శిస్తున్న సమయంలో రజనీకాంత్ పరిసరాలను ఫోటోలను తీయడం, పలువురు వ్యక్తులతో ఫోటోగ్రాఫ్‌లకు పోజులను ఇచ్చారు. ఆలయ నిర్మాణ వైభవాన్ని రజనీకాంత్ ప్రశంసించారు.

## యువకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,మే24: ఇండోర్ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానంలో అనిల్ పాటిల్ అనే యువకుడు హల్‌చల్ సృష్టించాడు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ లో విమానం ల్యాండింగ్ అవుతుండగా డోర్ ఓపెన్ చేసేందుకు ప్రయత్నించాడు. విమానంలోని ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. యువకుడిని పట్టుకున్నారు.విమానం ల్యాండింగ్ అవుతుండగా డోర్ తీసి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేది. యువకుడిని అదుపులోకి తీసుకున్న ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ అధికారులు పోలీసులకు అప్పగించారు. హల్ చల్ చేసిన అనిల్ కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ లోని గాజులరామారంకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆర్జీఐ పోలీసులు జిమ్ ట్రైనర్ కి నోటీసులు ఇచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. యువకుడు ఎందుకు అలా ప్రవర్తించాడు అనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు. ఒక్కసారిగా యువకుడు డోర్ వద్దకు వెళ్లి దాన్ని లాగేందుకు ప్రయత్నించడంతో ప్రయాణికులంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కాగా.. గతేడాది జూన్ లో రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఓ యువతిని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కమాండోలు రక్షించారు. అర్ధరాత్రి సమయంలో, బెంగళూరుకు చెందిన ఒక మహిళ ఎయిర్‌పోర్ట్ డిపార్చర్ టెర్మినల్ వద్ద రెయిలింగ్‌ను దాటింది.

# ప్రపంచస్థాయి నగరాల్లో హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

సంస్థ ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ ర్యాంక్ ఇచ్చిన భారతదేశంలోని టాప్-10 నగరాల జాబితాలో హైదరాబాద్ 9వ స్థానంలో నిలిచింది. ఎకనామిక్స్, హ్యూమన్ క్యాపిటల్, జీవన నాణ్యత, పర్యావరణం, పాలన అనే నాలుగు అంశాల ఆధారంగా ర్యాంకింగ్స్ రూపొందించబడ్డాయి. నాలుగు ఇండెక్స్‌లో హైదరాబాద్ ఎకనామిక్స్‌లో అత్యుత్తమ పనితీరు కనబరించింది.



## కార్మికులకు నాణ్యమైన గ్లౌస్, బూట్లు ఇవ్వాలి

మందమర్రి , మే 24(ప్రజాజ్యోతి) : మందమర్రి ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేకే5 ఉద్యోగులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమానాధుని సుదర్శన్ లు హాజరై



మాట్లాడుతూ కార్మికులకు నాణ్యమైన గ్లౌస్, బుట్లు ఇవ్వాలని అదేవిదంగా యాజమాన్యంతో మాట్లాడి ఎంవిటిసి నుండి మైన్ వరకు సిమెంట్ రోడ్ వేయించడం జరుగుతుందని పనులు ప్రారంభించిడం జరిగిందని అన్నారు. అదేవిదంగా డిసెంబర్ 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయని ఎన్నికలలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా విజయం సాధించిందని అయినా ఇప్పటివరకు గుర్తింపు పత్రాన్ని ఇవ్వలేదన్నారు. త్వరగా గుర్తింపు పత్రాన్ని ఇవ్వకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, కేకే5 ఇంచార్జి కంది శ్రీనివాస్, కేకే5 ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్ కుమార్, అసిస్టెంట్ ఫిట్ ప్రేమ్ లాల్, షిఫ్ట్ ఇంచార్జి గోవిందుల రమేష్, కమిటీ సభ్యులు ఎస్. కొండయ్య, గుమ్మడి సంపత్, మైంగ్ స్టాప్ ఇంచార్జి కేకే5 బానోత్ నాగేశ్వరావు, భూక్యా రాజేందర్, రాజకుమార్, హేమ చెందు, భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం నియామకం

మందమర్రి , మే 24(ప్రజాజ్యోతి) : మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షులు గాండ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి



కదారి శ్రీధర్, కోశాధికారి బూర్ల రాజ్ కుమార్ లు తెలిపారు. గౌరవ సలహా దారులుగా వాసాల లింగయ్య, కొక్కుల సారంగపాణి, జాడి ముకుందం, గౌరవ అధ్యక్షులుగా తెల్ల విజయ్ కుమార్, మదాసు కుమారస్వామి, కార్య నిర్వాహక అధ్యక్షులుగా తులసీ శ్రీనివాస్, కుర్రె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి నరేష్ , సకినాల శంకర్, సయ్యద్ వజీర్, పల్లె సమ్మయ్య, సంయుక్త కార్యదర్శులుగా కున్సోత్ సంపత్, కుమ్మరి రమేష్, ప్రచార కార్యదర్శులుగా ఎం.డి హుస్సేన్, మర్రి దేవేందర్, జాడ క్రాంతి కుమార్, కార్యవర్గ సభ్యులుగా మర్రి శ్రీకాంత్, ఎం.డి అక్బర్, చిలుక సంజీవ్, ఇప్ప వెంకటేష్, క్లబ్ ఇంచార్జి శ్రీరామోజు సంతోష్ చారి లను నియమించినట్లు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ కు సన్మానం

మందమర్రి , మే 24(ప్రజాజ్యోతి) :
మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించడం



జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలను చైతన్యం చేసే విధంగా వార్తలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థ అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు నదిపట రాజు కుమార్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, సునాక్కర్ రాంబాబు, జావిద్ ఖాన్,సుందర్, సుజీత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీడీ కార్మికుల కనీస వేతనాల పెంపుపై యాజమాన్యాలతో హైదరాబాదులో చర్చలు

**పెరిగిన ధరలకు అనుగుణంగా వేతన ఒప్పందం చేసి, అమలు చేయాలి: కే రాజన్న తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ( ఐఎఫ్టియు ) డిమాండ్.**

నిర్మల్ మే 24 ( ప్రజాజ్యోతి)
బీడీ కార్మికులందరికీ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతన ఒప్పందం చేసి, అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ( ఐఎఫ్టియు ) ఆధ్వర్యంలో బీడీ కంపెనీ యజమానుల సంఘం అధ్యక్షుడు హెచ్.పీ ప్రకాష్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్ గాంధీ ల కు డిమాండ్ నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ( ఐ ఎఫ్ టి యు ) రాష్ట్ర కార్యదర్శి కే రాజన్నమాట్లాడుతూ 30 ఏప్రిల్ 2024 వరకు వేతన ఒప్పందం ముగిసిందన్నారు. వెంటనే వేతన ఒప్పందం చేసి 01 మే 2024 నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు వేయి బీడీలకు 400 రూపాయలు ఇవ్వాలన్నారు. బీడీ ప్యాకర్లు, నెలసరి జీతాల ఉద్యోగులైన సార్టర్, ఆకు, తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల, చెన్నీవాల, గంపవాల, వాచ్ మెన్ లకు ప్రస్తుత వేతనంపై 50 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కరువు భత్యం ( వీడిఏ) రేటు పాయింటుకు 10 పైసల నుండి 30 పైసలకు పెంచాలని డిమాండ్ చేశారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ, సామరస్యంగా చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనకై రేపు హైదరాబాదులో జరిగే చర్చలలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ పాల్గొంటుందని తెలియజేశారు.



# బాసర అమ్మవారి ఆలయం లో భక్తుల సందడి

## అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

## సరస్వతి నమో నమః నామ స్మరణ తో మార్మోగిన ఆలయం

బాసర మే 24 (ప్రజా జ్యోతి)
నిర్మల్ జిల్లా లోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్ర%శీ% బాసర ఆలయం లో శుక్రవారం అమ్మవారి రోజు శుభదినం కావడం తో భక్తుల రద్దీ నిండుగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం మూడు గంటలకు శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్ (ఐ.ఆర్.పి.ఎఫ్.ఎస్ ఐజి ) కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక కుంకుమార్చన పూజలు







కనిపించింది తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయాధికారులు ఏర్పాట్లు చేశారు ఆలయ ఈవో విజయరామరాజు ఆలయ సిబ్బంది తో కలసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు.. ఆలయం తరపున క్యూలైన్ లలో నిలబడిన చిన్నారులకు భక్తులకు మంచినీటి తో పాటు మజ్జిగ పంపిణి చేశారు అమ్మవారిని శుక్రవారం సిద్ధిపేట డిస్టిక్ సెషన్ జడ్జి సాయి రమాదేవి నిర్వహించారు...ఈమెతో పాటు ఆర్పీఎఫ్ హైదరాబాద్ ఎస్పి అనూప్ శుక్ల, ఆర్పీఎఫ్ నిజామాబాద్ సీఐ వివి సుబ్బారెడ్డి, ఆర్పీఎఫ్ ధర్మాబాద్ ఎ ఎస్ ఐ రమాశీష్, హెడ్ కానిస్టేబుల్ వాఘ్ మారే తో పాటు బాసర మండల ఎంపిపి సునీత విశ్వనాత్ పటేల్, ఆలయ ఈవో విజయ రామరాజు ఉన్నారు.. ప్రముఖులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం శాలువాతో సత్కరించారు ఆలయ వైదిక సిబ్బంది తీర్థ ప్రసాదాలను అందించారు..

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి పకడ్బందీగా చేపట్టాలి

### సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మే 24
నిర్మల్ జిల్లా కేంద్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల



అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీకి తీసుకుంటున్న చర్యలు పకడ్బందీగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఏకరూప దుస్తుల పంపిణీకి జిల్లాలో అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా తరగతుల వారీగా జూన్ 12న ప్రతి విద్యార్థికి ఉచితంగా జత ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 52,264 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్నారని అందులో బాలికలు 28,319, బాలురు 23,945 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటికే మండలాల వారీగా



ఏకరూప దుస్తుల క్లాత్ ను పంపిణి చేయడం జరిగిందని, మునిసిపాలిటీలలో మెప్మా, గ్రామీణ ప్రాంతాలలో డిఆర్డిఓ ఆధ్వర్యంలో ఎస్.ఎచ్.జి మహిళలతో దుస్తులను కుట్టించడం జరుగుతున్నదని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు స్టిచ్చింగ్ సెంటర్లను పర్యవేక్షించి రిపోర్టులను అందజేయాలని సూచించారు. అనంతరం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటివరకు స్టిచ్చింగ్ సెంటర్లు, కుట్టిన దుస్తుల సంఖ్య తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకల్యాణి, డీఈ ఓ రవీందర్ రెడ్డి, డీఆర్డీఓ విజయలక్ష్మి, జడ్పి సీఈఓ గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, మనోహర్, మెప్మా పిడి సుభాష్, అధికారులు, ఎంఈ.ఓలు, ఎపిఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు ప్రారంభమయ్యే లోపు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### టియుటిఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ.మురళీ మనోహర్ రెడ్డి.

నిర్మల్ మే 24 ( ప్రజా జ్యోతి)
గత ప్రభుతం మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయకుండా,కొత్త ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం నాటికి చర్యలు వెంటనే చేపట్టి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి యు టి ఎఫ్ )రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ.మురళీ మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వీరు మాట్లాడుతూ..మూతబడిన పాఠశాలలను తెరిపించాలని, అన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఏఏపిసి) పాఠశాలలతో పాటు,మన ఊరు-మన బడి పనులు వేగవంతం చేసి,పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి అయ్యేట్లు తగుచర్యలు తీసుకోవాలని, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు-ప్రతి తరగతికి ఒక గది ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని,బదిలీ పొంది విడుదల కాని ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని వారి స్థానంలో రెగ్యులర్ ఉపాధ్యాయులు వచ్చే వరకు విద్యా వాలంటీర్లను నియమించాలని,నిలిచిపోయిన బదిలీలు పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, ప్రతి పాఠశాలకు ఒక పారిశుద్ధ్య కార్మికుడు,ఒక నైట్ వాచ్మెన్ ను నియమించాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు రెగ్యులర్ డి.ఇ.ఓ. లు,అన్ని మండలాలకు రెగ్యులర్ ఎం.ఇ.ఓ.లు ఉండునట్లు-%జీ.వో%.2018 ననుసరించి నూతన సర్వీస్ రూల్స్ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన




కార్యదర్శులు తోడిశెట్టి రవికాంత్, వహీద్ ఖాన్, జిల్లా కోశాధికారి పోల ధర్మరాజ్, ఎ.లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు మొయిజుద్దీన్, మతీన్, లక్ష్మారెడ్డి, కరిపె శివప్రసాద్ లు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో మే 24, (ప్రజా జ్యోతి)



ప్రతి గింజను ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని, రైతులు ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఖానాపూర్ ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నా రు. శుక్రవారం ఖానాపూర్ మం దలంలో వడ్ల కొనుగోలు కేంద్రా న్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంద ని, రైతు లెవరు ఆందోళన చెం దొద్దని పేర్కొన్నారు. రైతుల సం క్షేమానికి పెద్ద పిటవేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదన్నారు. అనం తరం ముదిరాజ్ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వ



హించిన పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ, బో నాల జాతర మహోత్సవానికి హాజరై అమ్మ వారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. తదనంతరం పలువురి ని పరామర్శించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు తదితరులు పాల్గొ న్నారు.

## ఆదేశాలొచ్చినా అలసత్వమే

ప్రజాజ్యోతి మే 24(చెన్నూరు)
ఇటీవలే మండలంలోని పొన్నారం గ్రామంలో వడ్ల కొనుగోలులో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టిన అధికారులు తక్షణమే సెంటరు నిర్వాహకుడిపై చర్యలు తీసుకొని, సెంటరు నిర్వాహకుడిని



తొలగించాలనే ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మరియు సీఈవోలు నిర్వాహకుడిని తొలగించడంలో అలసత్వం ప్రదర్శిస్తూ, సెంటరు నిర్వాహకుడు రైతుల పట్ల చేసిన మోసాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పొన్నారం రైతులు ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం పొన్నారం పాక్స్ సెంటరు నిర్వాహకుడిని మార్చడంలో లక్షలాది రూపాయలు చేతులు మారిన కారణంగానే పాక్స్ చైర్మన్ అధికారుల ఆదేశాలను సైతం లెక్క చేయకుండా సెంటరు నిర్వాహకుడు రైతులను మోసం చేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా రైతుల పట్ల వారు చేస్తున్న మోసం పట్ల స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ స్పందించి రైతులను మోసం చేసిన సెంటరు నిర్వాహకుడిపై అతనికి కొమ్ము కాస్తున్న పాక్స్ చైర్మన్ పట్ల చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని పొన్నారం గ్రామ రైతులు కోరుతున్నారు.

## అందుగులను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

మందమర్రి , మే 24(ప్రజాజ్యోతి) :
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన బిజెపి నేత అందుగుల శ్రీనివాస్, కోల బాలక్రిష్ణ, కోల ఉదయ్ లను శుక్రవారం బిఆర్ఎస్



నాయకులు జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్, బడికెల సంపత్, రాజా రమేష్ లు పరామర్శించారు. శ్రీనివాస్ మామ మాజీ గని కార్మికుడు కోల ఎల్లయ్య ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందటంతో పార్టీలకు అతీతంగా పట్టణంలోని నాయకులు శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఓదార్చి ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సమస్యపై స్పందించరు...!

### ఖాళీ బిందెలతో నిరసన

నేరడిగొండ మే 24(ప్రజాజ్యోతి ):
మండల కేంద్రంలో గత రెండు నెలలుగా తాగునీటి సమస్య ప్రజలను వెంటాడుతూనే ఉంది, వేసవికాలం దృశ్య త్రాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే



అన్నట్టు ఉంది అధికారుల తీరు. త్రాగునీటి సమస్య పట్టనట్టుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు గత రెండు నెలల నుండి మహారాజుల కాలనీలో చెడిపోయిన మోటార్ ను మరమ్మత్తులు చేయకుండా బోరుబావి నుండి తీసి రోడ్డుపైనే వదిలేశారని పేర్కొన్నారు. కాలనీవాసులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించకుండా, సమస్య సమస్య గానే మిగిలిపోయి ఉన్నదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బోరుబావి వద్ద కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ అలసత్వాన్ని వీడి త్రాగునీటి సమస్య లేకుండా పరిష్కరిం చాలని విన్నవిస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఎస్ సునంద మల్టిస్పెషాలిటి హాస్పిటల్ నూతన భవనం ప్రారంభం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే24:
నారాయణ పేట పట్టణంలోని పిఎస్ సునంద మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే పర్ణికరెడ్డి,చేతులమీదుగా ఘనంగా ప్రారంభించారు.నారాయణ పేటజిల్లాలో మారుమూల ప్రాంతంలో ఇలాంటి ఆసుపత్రి నిర్మించడం గొప్ప విషయమని పర్ణిక





రెడ్డి,అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరయిన గురుమిట్కల్ ఎమ్మెల్యే శరణ గౌడ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంనుండి నారాయణ పేటకు వైద్యం కోసం చాలా మంది వస్తుంటారని ఇలాంటి ప్రదేశంలో ఆసుపత్రి నిర్మించడం చాలా ఆనందదాయకంగా ఉందని మీలాంటి యువ వైద్యులకు నా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గందే అనసూయ,కౌన్సిలర్ మహేష్,రథంగ్ పాండురెడ్డి,పగుడాకుల శ్రీనివాస్, సత్య యాదవ్, రఘువీర్ యాదవ్,వెంకట్రామిరెడ్డి,బి.రాము,ఉమేష్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ శెట్టి,మరియు దీపికా శెట్టి,మరియు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల పనులు పరిశీలించి న జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ బ్యూరో మే 24, (ప్రజా జ్యోతి)
అదిలాబాద్ పట్టణం మహా ల క్ష్మి వాడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠ శాల కమిటీ ద్వారా చేపడుతు న్న పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించా రు. ఈ సందర్భంగా జిల్లా పాల నా ధికారి రాజర్షి షా పాఠశాల లో మరమ్మతులు నాసిరకం గా చేపడితే చర్యలు తీసుకుంటా మని, ఏ మాత్రం నాణ్యతతో కూడిన పనులు చేయాలని అన్నారు.



## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 24 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నిడుగుర్తి గ్రామానికి భీమప్ప అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నకిలీ పత్తి విత్తనాలు నిల్వ ఉంచి రైతులకు



అమ్ముతున్నాడు పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్,ఊట్కూర్ పోలీసులు దాడులు నిర్వహించి 13.7 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి ఏవో గణేష్ రెడ్డి పంచనామా అనంతరం నకిలీ పత్తి విత్తనాలను ఇంటిలో నిల్వ ఉంచి రైతులకు అమ్మినటువంటి నిడుగుర్తి భీమప్ప అనే వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రైతులెవ్వరూ కూడా నమ్మదగిన ప్రతి విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని ముఖ్యంగా ఐఎస్ఐ మార్కు గల పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని అదేవిధంగా కొనుగోలు చేసిన తర్వాత తప్పకుండా రసీదులు పొందాలని వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు ఇంటిలో నిలువ ఉంచిన రైతులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే24:
నారాయణపేట జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మౌలిక వసతుల నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ పరిశీలించారు.కొస్గి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను చూశారు. పనులను నాణ్యత తో







చేయించాలని,ఇంకా ఏమైనా మిగిలిన పనులు చేయాల్సి ఉంటే వెంటనే ఎస్టిమేట్ చేసి ప్రారంభించాలని ఆదేశించారు.ముఖ్యంగా మరుగుదొడ్ల మరమ్మతు పనులు,ఎలక్ట్రిసిటీ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అనంతరం కొస్గి మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య సేవలపై మున్సిపాలిటీ అధికారులు,సిబ్బందితో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో కొస్గి ఎంపీడీఓ, మున్సిపల్ కమీషనర్, పి ఆర్ ఎ ఈ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కోస్గి బస్టాండ్‌లో దొంగల హల్‌చల్

**బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజల ఆవేదన**

**దొంగలను గుర్తించి పోలీసులు పట్టుకోవాలి**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే24: నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలోని రద్దీ బస్టాండ్‌లో గత కొన్ని రోజులుగా దొంగలు జరుగుతూనే ఉన్నాయి. కోస్గి బస్టాండ్ నుంచి మహబూబ్‌నగర్,పరిగి, వికారాబాద్, నారాయణపేట్, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు బస్టాండ్ లో నిత్యం జనం ఉండడంతో, దొంగలు అదే అనువుగా తీసుకొని దొంగతనాలు చేస్తున్నారు.బస్టాండ్‌లో సీసీ కెమెరాలు పనిచేయక,భద్రత కరువైంది.గత నెలలో పదుల సంఖ్యలో మొబైల్ మిస్సింగ్ కేసులు నమోదైనా చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా మూడో కంటికి తెలియకుండా యాభై వేల బస్టాండులో దొంగల దొంగిలించిన చర్యలు శూన్యం.శుక్రవారం రోజు కోస్గి బస్టాండ్‌లో ఒక్క ప్రయనికురాలు మద్దూరుకు బస్సు ఎక్కుతుండగా,దొంగలు నగలు మూడు




మసాలా కమ్మలు,8తొలల వెండి,డబ్బులు ఎత్తుకెల్లారు.వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు బస్టాండ్ లో సీసీ కెమెరాలు లేవు అని సమాధానం చెప్తునరని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.దొంగలు తరచూ తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు.ప్రయాణికుల రద్దీని అవకాశంగా తీసుకున్న దొంగలు నగదును,బంగారు నగలను దోచుకెళ్తున్నారు. కోస్గిలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని గతంలో వార్తలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పోలీసులు స్పందించి బస్టాండ్లో గట్టి భద్రతను ఏర్పాటు చేసి దొంగతనం జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

# నాగర్ కర్నూలు జిల్లాలో పడగా విప్పిన ఫ్యాక్షనిజం రాజకీయాలు.!

**కొల్లాపూర్ మర్డర్, నేడు అచ్చంపేటలో కత్తితో దాడి**

**వరుస సంఘటనలతో రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది**

**కక్ష రాజకీయాలపై జిల్లా ప్రజలు ఆందోళన మొదలైంది**

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 24: ప్రశాంతమైన తెలంగాణ జిల్లాలతో పాటు పల్లెల్లో నేడు రాజకీయ కక్షలు బగ్గు మంటున్న నేపథ్యంలో ఇన్నాళ్లు రాయలసీమ రాజకీయాల్లో మర్డర్ల సంస్కృతి కొనసాగుతుండగా నేడు తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల్లో కూడా ఫ్యాక్షనిజం పడగా విప్పింది.. ఇదిలా ఉండగా నాగర్ కర్నూల్ జిల్లా లో కూడా తాజగా వరస చోటు చేసుకుంటున్నా హత్యలతో నాగర్ కర్నూలు జిల్లా హత్య రాజకీయాలు హాట్ టాపిక్ గా మారింది. కొల్లాపూర్ నియోజక వర్గం చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన బొట్టు శ్రీధర్ రెడ్డి(50) మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరుడు హత్యకు గురైన ఘటన మరువకముందే శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని నడిబొడ్డులో ఉన్న సాయి నగర్ కాలనీలో రాజకీయ కక్షల నేపథ్యంలో టిఆర్ఎస్ కౌన్సిలర్ లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కౌన్సిలర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయగా ప్రతిదాడిగా కాంగ్రెస్ నాయకుని పై కత్తితో దాడి చేసిన ఘటన పట్టణంలో కలకలం రేపింది. దీంతో పట్టణ ప్రజలు ఆందోళన గురి అయ్యారు. గతంలో కూడా బి ఆర్ ఎస్ నేత మల్లేష్ యాదవ్ మర్డర్ , తాజా మర్డర్లతో నాగర్ కర్నూల్ జిల్లాలో కూడా ఫ్యాక్షనిజం మొదలైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

:వ్యక్తిగతమా రాజకీయ కోణమా..?

నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంటున్న మదర్ల



సంఘటనలు కలకలం రేపుతున్నాయి.. ఇది వ్యక్తిగతమా రాజకీయ కోణమా అని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో టిఆర్ఎస్ నాయకుడు మల్లేష్ యాదవ్ హత్యకు గురైన సంఘటన ముమ్మాటికి రాజకీయ హత్యలే అని బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సంఘటన మరువకే ముందే మళ్లీ మొన్న బుధవారం రాత్రి టీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యకు గురి కావడం నాగర్ కర్నూలు జిల్లాలో చర్చాంశానియంగా మారింది. కాగా ఇదంతా మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతోనే హత్యలు జరుగుతున్నాయని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అయితే మంత్రి జూపల్లి కృష్ణారావు తమపై అవస్థ ఆరోపణలు చేస్తూ టిఆర్ఎస్ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని వివరించారు.



గతంలో జరిగిన మల్లేష్ యాదవ్ హత్యకు కూడా రాజకీయ కోణంలో వాడుకోవడం సరైంది కాదని జూపల్లి కృష్ణారావు విమర్శించారు. రాజకీయ కోణమా లేక వ్యక్తిగత హత్యల తేలాల్సి ఉంది

కక్ష రాజకీయాలపై ప్రజల్లో ఆందోళన

అచ్చంపేట పట్టణం లోని రెండో వార్డ్ సాయి నగర్ కాలనీ కి చెందిన టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ సుంకరి నిర్మలా బాలరాజ్ పై కాంగ్రెస్ నాయకులు లోక్సభ ఎన్నికల అనంతరం కౌన్సిలర్ ఇంటిపై దాడి చేసిన ఘటనకు ప్రతీకారంగా కాంగ్రెస్ నాయకుడు మల్లేష్ యాదవ్ పై కత్తితో దాడి చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కక్ష రాజకీయాలు ప్రతిదాడులు అవ్వడం ద్వారా అచ్చంపేట పట్టణ ప్రజల్లో ఆందోళన మొదలైంది. ఆధిపత్య పోరు వ్యక్తిగత కక్షలు ఉన్నాయని ఓవర్గం వాదిస్తుండగా మరో వర్గం ఇదంతా , రాజకీయ కోణంలో జరుగుతున్నాయని మరో పక్షం నాయకులు వాదిస్తుంది.. ఈ మదర్స్ పాలిటిక్స్ తో పార్టీల నాయకుల వాదపోధాలు ఎలా ఉన్న ఈ కక్ష సాధింపు చర్యల వల్ల ఎలాంటి ఘటనలు అచ్చంపేట పట్టణంలో పునరావతం అయితాయని పట్టణ ప్రజలు భయాందోళనలలో పట్టణ ప్రజలు కాలం వెళ్ళదిస్తున్నారు.

గాంధీభవన్ ప్రెస్ మీట్ లో జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ నియోజక వర్గం చిన్నంబాయి మండలం లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి హత్యకు తీవ్రంగా ప్రభుత్వ పరంగా ఖండిస్తున్నామని గాంధీ భవన్ ప్రెస్ మీట్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ హత్య బాధాకరం అనే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాపై బట్ట కాల్చి మీద వేసే చందంగా ఆరోపణలు చేసే సంస్కృతి మానుకోవాలని జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. పోలీస్ ఉన్నత అధికారులు నిష్పక్షపాతంగా శ్రీధర్ రెడ్డి మర్డర్ పై విచారణకు ఆదేశాలు జారీ చేశామని వివరించారు. కేటీఆర్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్




కుమార్ నాపై అర్థం పడడం లేని అవాస్తవ ఆరోపణలు గుప్పిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఆయన వెంట ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ఉన్నారు

# పేదల ఆకలి తీరుస్తున్న అంబలి కేంద్రం

**పలువురి మన్ననలు అందుకుంటున్న మున్నూరు రమేష్.**

దేవరకద్ర, మే 24 (ప్రజాజ్యోతి) సమాజసేవే లక్ష్యంగా ఎన్నో సామాజిక



కార్యక్రమాలతో పాటు పేదవారికి, మృతి చెందిన కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ అంబలి కేంద్రంతో పేదల ఆకలి తీరుస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు కందూరు గ్రామానికి చెందిన మున్నూరు రమేష్. గత ఆరు సంవత్సరాల నుండి కందూరు గ్రామంలో పేద కుటుంబానికి చెందిన వ్యక్తులు ఎవరైనా మృతి చెందితే వారి అంత్యక్రియల కొరకు ఐదువేల రూపాయలు అందిస్తున్నారు. గత సంవత్సరం నుండి వేసవికాలంలో పేదవారి ఆకలి తీర్చుట కొరకు గ్రామపంచాయతీ దగ్గర అంబలి కేంద్రం ఏర్పాటు చేసి ఉదారతను చాటుకుంటున్నారు. తాను సంపాదించిన సొంత డబ్బులతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేద కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు గ్రామానికి చెందిన పిల్లలు, వృద్దులు, మహిళలు ప్రతి ఒక్కరు అంబలి తాగటంతో పాటు ఉపాధి హామీ కూలీలు తమ వెంట అంబలిని ప్లాస్టిక్ బాటిల్లలో తీసుకుని వెళ్తున్నారు.



**పేదలకు సేవ చేయడమే నా లక్ష్యం.....**

కందూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు మృతి చెందితే వారి అంత్యక్రియలకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నాను. నిరుపేదల ఆకలి తీర్చటం కొరకు వేసవికాలంలో అంబలి కేంద్రం నిర్వహిస్తున్నాను. సమాజసేవే లక్ష్యంగా గత ఆరు సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను.

మున్నూరు రమేష్, కందూరు గ్రామం



అంబలి కేంద్రంతో ఆకలి తీరుస్తున్నాడు

కందూరు గ్రామంలో అంబలి కేంద్రం ఏర్పాటు చేయటంతో వేసవికాలంలో నిరుపేదలైన తమ ఆకలి తీర్చుకుంటు న్నాము. ప్రతిరోజు అంబలి తాగుతున్నాను. అంబలి కేంద్రం నిర్వహిస్తున్న మున్నూరు రమేష్ చల్లగా ఉండాలని కోరుకుంటున్నాము.

వెంకటమ్మ, కందూరు గ్రామం.



అంబలితో కడుపు నింపుకుంటున్నాము..

అంబలి కేంద్రంతో చాలామంది వేసవి తాపం నుంచి బయటపడటంతో పాటు తమ ఆకలి తీర్చుకుంటున్నాము.

మేకల కొండన్న, కందూరు గ్రామం.

## విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే24:
నారాయణపేట మండలంలోని కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన కే.శివ ఇటీవలే విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో 9.8 జీ పీ ఏ సాధించి ఆ పాఠశాల టాపర్ గా నిలిచాడు.శుక్రవారం విద్యార్థి శివ తన తండ్రి సుధాకర్ తో కలిసి



జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థి శివ ను శాలువాతో సన్మానించి అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి శివ పదో తరగతి ఫలితాల్లో మంచి జీ పీ ఏ సాధించడం గర్వ కారణం అన్నారు.భవిష్యత్తులోనూ ఇదే పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థికి సూచించారు.

## ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా తయారవ్వాలి

**మల్టీ జోన్ 2 ఐ.జీ సుధీర్ బాబు**

మహబూబ్ నగర్ మే 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ట్రైనింగ్ అనంతరం క్రమశిక్షణ తో పనిచేస్తూ ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా తయారవ్వాలని మల్టీ జోన్ 2 ఐ.జీ సుధీర్ బాబు అన్నారు. జిల్లా శిక్షణా కేంద్రం జడ్చర్ల పోలీస్ శిక్షణ కేంద్రాన్ని శుక్ర వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో




ఉద్యోగం చేయడం వలన సమాజసేవలో పాల్గొన్నట్లేనని మీరందరూ చాలా నిబద్ధతతో పని చేయాలని అనునిత్యం ఇండోర్ మరియు అవుట్డోర్ పై శిక్షణ యందు దృష్టి సారించి మంచి నాలెడ్జ్ పెంచుకొని సమాజం గర్వించేటట్లు విధులు నిర్వహించాలని, ప్రస్తుతం ప్రజలను మోసం చేసే విధానాలు చాలా మారాయి, అందులో ముఖ్యమైనది సైబర్ నేరాలు సైబర్ నేరాల పట్ల మంచి శిక్షణ తీసుకొని ప్రజలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎంత క్రమశిక్షణగా ఉంటే అంత మంచిదని అలాగే మంచి శిక్షణ పొందగలుగుతారని అన్నారు. మీరందరూ మంచి శిక్షణ పొంది, శిక్షణ కేంద్రానికి మరియు మీ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం డిటిసి అవరణంలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, డిటిసి డీఎస్పీ నర్సింలు, మహబూబ్ నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

**ఒక్క నిమిషం ఆలస్యం వచ్చిన పరీక్ష కేంద్రంలోకి అనుమతిలేదు**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 24(ప్రజా జ్యోతి): జూన్ 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే విద్యార్థులు నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యం వచ్చిన పరీక్ష8 కేంద్రంలోకి అనుమతించబోరని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ మేరకు నియమ నిబంధనలతో కూడిన ప్రకటన ఆన్లైన్ లో ఉ



ఒచినట్లు తెలిపారు.9వ తేదీన ఉదయం 10.30 నుండి 1.00 గంట వరకు జరిగే ప్రిలిమినరీ పరీక్షకు విద్యార్థులను ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రం లోకి అనుమతిస్తారని,10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతి ఉండదని తెలిపారు.విద్యార్థులకు ఓ.యం.ఆర్ షీట్ నింపడంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల జవాబు పత్రం తిరస్కరణకు గురి అవుతుంటాయని దీనిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ పబ్లిష్ సర్వీస్ కమిషన్ ఈసారి ముందుగానే ఆన్లైన్ లో నమూనా ఓ.యం.ఆర్ షీట్( ను అందుబాటులో ఉంచిందని. దీనితో పాటు హాల్ టికెట్ లో ఉన్న నియమ నిబంధనల కాపీనీ సైతం ఆన్లైన్ లో ఉంచడం జరిగిందన్నారు.గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే విద్యార్థులు http://www.tspsc.gov.in వెబ్ సైట్ లో వెళ్లి నమూనా ఓ.యం.ఆర్.షీట్ ను, హాల్ టికెట్ నియమ నిబంధనల కాపీ నీ డౌన్లోడ్ చేసుకొని సాధన చేసుకోవాలని సూచించారు.ముందుగానే సాధన చేసుకోవడం ద్వారా చివరి నిమిషంలో లేదా కంగారులో పొరపాటు చేసే ప్రమాదం తప్పుతుందని తెలిపారు.మే,23 నుండి ఓ.యం.ఆర్ షీట్ ఆన్లైన్ లో అందుబాటులోకి వచ్చిందని అదే విధంగా జూన్ 1 నుండి అభ్యర్థులు తమ హాల్ టికెట్ ను వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ మే 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )
నకిలీ విత్తనాలు విక్రయించకుండా వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీమ్ లు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. శుక్రవారం



సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలం లో వ్యవసాయ అధికారులు విత్తన డీలర్ ఔట్ లెట్ లను అన్ని తనిఖీ లు నిర్వహించాలని అన్నారు. విత్తన డీలర్ ఔట్ లెట్ లలో విత్తన లైసెన్స్, వ్యాలిడిటీ చెక్ చేయాలని, అదే విధంగా వచ్చిన విత్తన స్టాక్, రేట్ బోర్డుపై రాయాలని సూచించారు. విత్తన డీలర్ రైతులకు విత్తనం విక్రయం కు సంబంధించి రశీదు ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ సీజన్ లో నకిలీ విత్తనాల వలన రైతులు పంట దిగుబడి రాక నష్ట పోయే ప్రమాదం వుందని, వ్యవసాయ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక ఇంటెలిజెన్స్ సమాచారం తీసుకోవాలని, నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై టాస్క్ పోర్స్ టీమ్ వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.విత్తనాలు ఎక్కడ నుంచి రైతు దగ్గర నుంచా, గ్రామం లో విత్తన డీలర్ ఔట్ లెట్, బయట నుంచి తీసుకు వచ్చి విక్రయం చేస్తున్నారా, మధ్య వర్తుల ద్వారా విక్రయం చేస్తున్నారా అన్న తదితర అంశాలు వ్యవసాయ అధికారులు పరిశీలించాలని అన్నారు. నకిలీ విత్తనాలు వలన గతం లో పంట నష్ట పోయిన ప్రాంతాల వివరాలు తదితర సమాచారం డేటా ఉండాలని అన్నారు. బయట మార్కెట్ నుండి ఒకటే బ్రాండ్ విత్తనం తక్కువ ధరకు అమ్మితే పరిశీలించాలని అన్నారు.
నకిలీ విత్తనాలు బారిన పడకుండా వ్యవసాయ శాఖ లైసెన్స్ పొందిన డీలర్



దగ్గర నే రైతులు కొనేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు.
విత్తన డీలర్ నుండి రసీదు తీసుకోవాలని, విత్తన పాకెట్ పంట కోత వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. లూజ్ పాకెట్ లు,పగిలిన సంచులు, డబ్బాల విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాలు కొనుగోలు చేయరాదని తదితర విషయాల పై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కలిగించాలని అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మండల అధికారులు, ఏ. ఈ. ఓ. ల ద్వారా ప్రతి గ్రామం లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, రైతులకు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు పై జాగ్రత్త ల పై అవగాహన కలిగించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి.రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన గుర్లోనిబావి కాంగ్రెస్ కార్యకర్తలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే24: శుక్రవారం రోజు గొర్లోనిబావి కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి గారిని గ్రామ అభివృద్ధి నిధులు మరియు గొర్లోనిబావి గేట్ నుండి భోజనాయక్ తండ వరకు బిటి రోడ్డు మంజూరు కొరకై సీఎం గారిని కలవడం కలిశారు.ఎలక్షన్ కోడ్ పూర్తి అయిన తర్వాత మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో చాలా సంతోషభావంతో సీఎంకు కృతజ్ఞతలు.ఈకార్యక్రమంలో అల్లిపురం సర్పంచ్ రమేష్ రెడ్డి,మరియు గొర్లోనిబావి సర్పంచ్ కృష్ణయ్య,బాల్ రెడ్డి,బాలు ముద్దిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం



రాయపర్తి మండలం మే 24 (ప్రజా జ్యోతి): రాయపర్తి (టౌన్) లో శుక్రవారం జరిగిన వివిధ పార్టీలు, సంఘాలు, బలపరిచిన వరంగల్- నల్గొండ -ఖమ్మం,పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఉప ఎన్నికల ప్రచారంలో స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తీన్మార్ మల్లన్న సాధారణ కుటుంబంలో పుట్టి స్వయంకృషితో ఎదిగి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న పట్టభద్రుడు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజు చేయడమే లక్ష్యంగా అనేక విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది. గత పది సంవత్సరాల నుండి యువత కోసం,మహిళల కోసం అన్ని వర్గాల వారికీ న్యాయం జరగాలని పోరాడడంలో ముందు వరుసలో నిలిచారని గత ప్రభుత్వం చేసిన అరాచకాలపై అలుపెరుగని పోరాటం చేసి ,యూట్యూబ్ ఛానల్ వేదికగా తన పదునైన ప్రశ్నలతో ప్రభుత్వాన్ని ఎదిరించిన వ్యక్తి తీన్మార్ మల్లన్న గురువారం బీఆర్ఎస్ నాయకులు తీన్మార్ మల్లన్న పై చేసిన విమర్శలను ఖండిస్తూ మల్లన్న ఫలానా వ్యక్తి దగ్గర డబ్బులు వసూలు చేసిండు,బ్లాక్మెయిల్ చేసిండు చెప్పేవారు నిరూపిస్తే తాను ఎన్నికల నుండి తప్పుకుంటానాన్ని తీన్మార్ మల్లన్న ఓపెన్ ఛాలెంజ్ చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జీవో నెంబర్ 317,46 తో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెడితే ఆ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది అన్నారు.

## తీన్మార్ మల్లన్నకే పట్టభద్రుల మద్దతు

* అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్



కేసముద్రం, మే 24(ప్రజా జ్యోతి): నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ గత 10 ఏళ్ల నిరంకుశ పాలనలో సామాన్యుల సమస్యలపై పోరాడుతూ ప్రశ్నించే గొంతుకగా నిలిచిన నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను పట్టభద్రులు. నిరుద్యోగ యువతీ యువకులు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ఆదరించాలని అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య ప్రజల పక్షాన నిలబడుతూ అందరికీ సమన్యాయం దక్కాలని ఉద్దేశంతో జర్నలిస్టు వృత్తిలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అని అన్నారు .గతంలో నిజాన్ని నిర్భయంగా ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ మల్లన్న పై గత బారాస ప్రభుత్వం ఆయనను వ్యక్తిగతంగా మానసికంగా అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని నిరుద్యోగులు పట్టబద్రులు గమనించాలని ఆయన కోరారు .తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక నీళ్లు, నిధులు ,నియామకాలు అనే మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహించే పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలను లీకేజీ చేస్తూ నిరుద్యోగుల కష్టాన్ని వారి కలలను విచ్ఛిన్నం చేసిందన్నారు. అయినా కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టినా కూడా మళ్లీ పట్టభద్రుల ఎన్నికల్లో నిరుద్యోగులను మభ్యపెడుతున్నారని అన్నారు. గత పది ఏళ్లలో ప్రశ్నించే గొంతుకలను అణచివేసిన చరిత్ర గత పాలకులదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులు ఉన్నత విద్యావంతులు పట్టభద్రులు సరైన నిర్ణయాన్ని ఎంచుకొని ఖమ్మం -వరంగల్- నల్గొండ పట్టభద్రుల స్థానంలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తూ ఆశీర్వదించాలని ఆయన అన్నారు.

## నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోకూడదు



మహాముత్తారం,మే 24. ప్రజాజ్యోతి: విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి సతీశ్ తెలిపారు.శుక్రవారం ఆయన పలు ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.గ్రామాలలో తక్కువ ధరకు లేదా ఎక్కువ ధరకు లైసెన్స్ లేకుండా అమ్మిన లేబుల్ లేని ప్యాకెట్లలో సంచులలో విత్తనాలు అమ్మిన వారి వద్ద ఏమాత్రం కొనుగోలు చెయ్యద్దన్నారు.గ్రామాలలో ఎవరన్నా ఆ విధంగా అమ్మకాలు జరిపితే వారి వివరాలు మాకు సమాచారం ఇవ్వాలని కోరారు.కొనుగోలు చేసిన విత్తనాలకు విత్తన కంపెనీ దాని రకం బ్యాచ్ నంబర్ లాట్ నంబర్ ధరతో వివరాలు కలిగి ఉన్న రశీదు (బిల్ చిట్టి)తీసుకోవాలి.

విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ దాని గడువు తేదీ జీఈఏసి నంబర్లను సరిచూసుకుని కొనుగోలు చేయా లి.అమ్మిన షాప్ నుండి తీసుకున్న బిల్ రశీదు ప్యాకెట్ కవర్ పంట కాలం పూర్తయ్యే వరకు మీ వద్ద భద్రంగా దాచి పెట్టుకోవాలని సూచించారు.బిజీ 1బిజీ 2 పత్తి విత్తనాలు మాత్రమే సాగుచేయలి.బిజీ 3 విత్తనాలు సాగుకు ఎటు వంటి అనుమతి లేదు ఎవరు అమ్మిన సాగు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి సతీశ్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించండి

* సీపీఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్




భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 24.: భూపాలపల్లి పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నీ గెలిపించాలని కోరారు. సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తీన్మార్ మల్లన్న కు వుంటుందని అన్నారు. తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, మీడియా రంగంలో కూడా తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యల పైన మాట్లాడే కొట్లాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. పట్టభద్రులందరూ తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలియజేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు రెండు నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. నిరుద్యోగం పోవాలంటే కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామ్ చందర్, కోరిమీ సుగుణ, నేరెళ్ల జోసెఫ్,పీక రవికాంత్, దొంగల సురేష్, బౌత్ కమలాకర్, సుమలత, సుజాత, తదితరులు పాల్గొ న్నారు.

## తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని ధర్నా




వాజేడు, ప్రజాజ్యోతి: పెండింగ్లో వున్న తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని సీపీఎం పార్టీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో వాజేడు మండలం దూలపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి అటవీ శాఖ సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కుర్సం ప్రవీణ్, శాంత కుమారి మాట్లాడుతూ ఆదివాసుల రెండవ ప్రధాన పంట తునికాకు సేకరణ అని, తునికాకు సేకరణకు అనేక అటుపోట్లు ఎదుర్కొని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సేకరించిన కార్మికులకు ప్రభుత్వం బోనస్ రూపంలో ఆదాయం కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు పంపిణి జరగినా కానీ వాజేడు, వెంకటాపురం మండలాల లబ్ధిదారులకు బోనస్ నిధులు చెల్లించకుండా అధికారులు అలసత్వం చేస్తూ లబ్ధిదారులకు డబ్బులు చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. బోనస్ నిధులు విడుదల అయ్యి సంవత్సర కాలం అవుతున్న లబ్ధిదారులకు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే 2016వ సంవత్సరం నుండి 2022వ సంవత్సరం వరకు పెండింగ్ లో వున్న బోనస్ డబ్బులను మండలంలో వున్న లబ్ధిదారులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల లబ్ధిదారులందరిని ఏకం చేసి పారెస్ట్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దామోదర్, కృష్ణ బాబు, తునికాకు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి రంగు కుమార్గౌడ్



రాయపర్తి మండలం మే 24 (ప్రజా జ్యోతి): రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గాడిపెల్లి మైసయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల కో ఆప్షన్ మెంబెర్ ఆశ్రఫ్ పాషా,పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట కొమురయ్య,గాడిపెల్లి రాములు, సంకినేని ఎల్లస్వామి, ఐత కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### మైలారంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి మండలం మే 24 (ప్రజా జ్యోతి): ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గం పట్టభద్రుల ఉప ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలుపించాలి అని పట్టభద్రుల ఉన్న ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించినబిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో వర్ధన్నపేట బిఆర్ఎస్ నాయకులు



వర్ధన్నపేట, మే 24 (ప్రజా జ్యోతి): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక బిఆర్ యస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కొరకై 1,2,3,7 డివిజన్ల ఇంచార్జీ తుమ్మల యాకయ్య, 9,10,11,12 డివిజన్ల ఇంచార్జీ సిలువేరు కుమారస్వామి ల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను ఇంటి ఇంటికీ వెళ్లి కలిసి బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి క్రమసంఖ్య 3 లో మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించి విద్యావంతుడు, ప్రశ్నించే గొంతు అయ్యిన రాకేష్ రెడ్డి నీ శాసనమండలికీ పంపించాలని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో యం డి, రహీం, కంజర్ల రవి, జాగిల్ల వీరస్వామి, నాగెల్లి సురేష్ ఆరెల్లి నాగార్జున, చెన్న వెంకన్న, దుబాసి కొమురయ్య తదితరులు పాల్గోన్నారు...

### విద్యుత్ సబ్స్టేషన్ సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



రేగొండ ప్రజా జ్యోతి మే 24 ఈరోజు రేగొండ మండలం లోని విద్యుత్ సబ్స్టేషన్ స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గంగ సత్యనారాయణ విజిట్ చేశారు. తరువాత స్టేషన్ లో ఉన్న లాక్ బుక్స్ ని తనిఖీ చేశారు. బుక్కులో మే 22వ తారీఖున వైట్నర్ ఉన్నటువంటి అంశాన్ని అధికారులు AE,ఆపరేటర్లను అడగ్గా వారు సమాధానం దాటేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ నిరంతరాయంగా ఇవ్వాలని వేరే కారణాలతో ఏ మండలంలోనైనా ఏ గ్రామంలోనైనా విద్యుత్ కోత విధిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తెలియజేశారు.

### బొల్లికుంట గ్రామంలో ఇంటింటా ప్రచారం

వర్ధన్నపేట, మే 24 (ప్రజా జ్యోతి) మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు బొల్లికుంట ఎస్సీ కాలనీ లో 55 మంది ఓటర్స్ కలసి ఏనుగుల రాకేష్ రెడ్డి కి ఓటు వేయాలని వివరించి చెప్పడం జరిగింది. ఊళ్లో లేని వారికి , ఎంప్లాయిస్ కి దూర ప్రాంత వారికి కాల్స్ చేసి ఓటు వేయాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అదే విధంగా రాజేష్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని ప్రచారంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసునూరి ప్రవీణ్ (టోనీ) కేయు బిఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నాయకులు. పసునూరి నవీన్ పసునూరి రాజు ఇల్లందుల బిక్షపతి సదువాల క్రాంతి పసునూరి కళ్యాణ్ గజ్వేల్లి శివ కేశవ్ తదితరులు పాల్గొనడం జరిగింది...



### ప్రశ్నించే గొంతుకలపై కుట్ర కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

*విద్యార్థి నాయకుడు కామగోని శ్రావణ్.



కేసముద్రం, మే 24(ప్రజా జ్యోతి): గత మూడు నెలల క్రితం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నేతలపై పెట్టిన పూ సపల్లి కుట్ర కేసులో భాగంగా నిన్న పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డిని పేరు చేర్చడం చాలా దుర్మార్గం అని కాక తీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కామగోని శ్రావణ్ అన్నారు. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి పేరును పూసపల్లి కుట్ర కేసులో చేర్చడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఇది ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రగతిశీల బావజాలం కలిగిన సంఘంలో పనిచేస్తున్న వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి సిగ్గుచేటని, గడిల పాలలను బద్దలు కొట్టి ప్రజల పాలనను తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూన్నదన్నారు. నిరంతరం విద్యారంగ సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారనే కారణంగా ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలనే ఉద్దేశంతో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి పై అక్రమంగా పూసపెల్లి కుట్ర కేసు నమోదు చేయడం చాలా దుర్మార్గమని, మొగిలి వెంకట్ రెడ్డి పై పెట్టిన పూసపల్లి కుట్ర కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో విద్యార్థులుగా, విద్యార్థి సంఘ నాయకులుగా సమాజంలో ఉన్న సబ్బండ వర్గాలను ఏకం చేసి రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నరు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపాలనే ఉద్దేశంతో ఉన్న పాలకవర్గాలు వారి బుద్ధిని మార్చుకోవాలని వారు హితవు పలికారు.

### ఎన్ హెచ్ఆర్సీ ఎమ్మెల్సీ అభ్యర్థి సత్యనారాయణను గెలిపించాలి

* ఎన్ హెచ్ఆర్సీ ములుగు జిల్లా అధ్యక్షుడు పెట్టెం రాజు




ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): ఎన్ హెచ్ఆర్సీ ఎమ్మెల్సీ అభ్యర్థి సత్యనారాయణను గెలిపించాలని ఎన్ హెచ్ ఆర్సీ ములుగు జిల్లా అధ్యక్షుడు పెట్టెం రాజు పిలుపునిచ్చారు.ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ మానవ హక్కుల కమిటి (ఎన్ హెచ్ఆర్సీ) జిల్లా కార్యాలయంలో ఎన్ హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ఎన్ హెచ్ఆర్సీ ములుగు జిల్లా అధ్యక్షుడు పెట్టెం రాజు ఎమ్మెల్సీ ఎన్నికలపై శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పెట్టెం రాజు మాట్లాడుతూ..ఎన్ హెచ్ ఆర్సీ నుండి ఉమ్మడి నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రిటైర్డ్ ఎంఈఓ పూజరి సత్యనారాయణ పోటీలో ఉన్నట్లు తెలిపారు.పూజరి సత్యనారాయణ సీరియల్ నంబర్ 38కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పూర్తి మెజారిటీతో గెలిపించాలని కోరారు. పూజరి సత్యనారాయణ ములుగు జిల్లాలోనే ఎంఈఓ గా ఉద్యోగం నిర్వహించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిరుద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం సాగించడానికి పూజరి సత్యనారాయణను గెలిపించాలని అన్నారు. పట్టభద్రుల ఎన్నికలు జరిగే 12 జిల్లాల్లో ఎన్ హెచ్ఆర్సీ కార్యకర్తలు సుమారు 15 వేల మంది ఉన్నారని, వారంతా నిబద్ధతతో పని చేస్తూ సత్యనారాయణ గెలుపు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే పట్టభద్రుల సమస్యలపై నిబద్దతతో పనిచేసే పూజరి సత్యనారాయణను పట్టభద్రులు గెలిపించాలని కోరారు.పూజరి సత్యనారాయణను గెలి పించడానికి అనేక మంది మేధావులు,రిటైర్డు జడ్జీలు,డాక్టర్లు,లెక్చరర్లు, వివిధ రంగాలలో పనిచేస్తున్న పట్టభద్రులు ఉమ్మడి వరంగల్ - ఖమ్మం - నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎన్ హెచ్ఆర్సీ అభ్యర్థి పూజరి సత్యనారాయణను గెలిపించడానికి కృషి చేస్తున్నారని,అలాగే ములుగు జిల్లాలోని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల కన్వీనర్లు కొడిపాక రవీందర్, ఇంజం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

### దొడ్డిదారిన ఎస్టీ భోగస్ సర్టిఫికెట్లు పొందుతున్న గిరిజనేతరులు

వెంకటాపురం మే 24 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండల వ్యాప్తంగా ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు దొడ్డి దారిన బయటకు వస్తున్నాయని గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం.ప్రతాప్ ఆరోపించారు.శుక్రవారం వెంకటాపురం మండలం కేంద్రంలో శుక్రవారం ఆదివాసి నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.. వెంకటాపురం మండలం వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు ఆదివాసీ ఆడబిడ్డను వివాహం చేసుకొని అదే ఇంటి పేరు పై కోయ కులానికి చెందిన సర్టిఫికెట్లు పొందుతున్నారని ఆయన అన్నారు.మండల వ్యాప్తంగా ఇలాంటి ఆరోపణలు ఇప్పుడిప్పుడే బయటికి వస్తున్నాయని రెవెన్యూ కార్యాలయంలో ఉన్న అధికారులు ఆయా దరఖాస్తుదారుడు ఎస్టీ కేటగిరి ఇంటి పేరు వంశ వృక్షం గురించి పూర్తిస్థాయి విచారణ జరపకుండా చేతివాటం కోసం రెవెన్యూ ఉద్యోగి తన ఆట ప్రదర్శన చూపిస్తూ విచ్చలవిడిగా ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు.అసలైన కోయ సామాజిక వర్గానికి చెందినవారు చాలా తక్కువ ఉన్నప్పటికీ.ఎస్టీ బోగస్ సర్టిఫికెట్ల పొందు తూ, గిరిజనేతరులు దర్జాగా ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంత రిజర్వేషన్లు ఏజెన్సీ వనరులను అనుభవిస్తూ విలాసంగా జీవిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్ర ప్రాంతం నుండి బతుకుదెరువు కోసం ఏజెన్సీలోకి వలస వచ్చిన వివిధ గిరిజనేతరులు సామాజిక వర్గాల కులాలు ఆదివాసీ మహిళలను లోబరుచుకొని రెండో భార్యగా ఉంచుకొని ఆదివాసుల భూములు సైతం ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి బినామీ పేర్లతో ఆస్తులను కూడ గట్టుకుని అనుభవిస్తున్నారని,అలాగే గడిచిన కాలంలో ఎస్టి బోగస్ కుల ధ్రువీకరణ వల్లే ప్రజా ప్రతినిధులుగా కొనసాగారని ఆయన అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

### బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వేంకటేష్వర్ రెడ్డి

భువనగిరి,మే24(ప్రజాజ్యోతి)



బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ,అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని నల్లగొండ వరంగల్,ఖమ్మం,జిల్లా ల పట్టభద్రులను,కోరిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్,రెడ్డి ఈసందర్భంగా ఆయన, వరాటల్లాడుతూ విద్యావంతుడు,బిట్స్ పీలాని లో గోల్డ్ మెడల్ సాధించిన యువకుడు ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి అని కొనియాడారు. ఇటువంటి చదువుకున్న వ్యక్తి చట్ట సభల్లోకి వస్తే.విద్యార్థుల విద్యావంతుల,ప్రభుత్వ ప్రయివేట్,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.అదే విధంగా ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న కళాశాల ల ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయిస్తాడని ప్రభుత్వం తో కొట్లాడి.నిరుద్యోగులకప్రభుత్వ,ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేయిస్తాడని అన్నారు. అలాగే నిరుద్యోగ భృతి వచ్చే విధంగా కృషి చేస్తాడని తెలిపారు. రాకే ష్ రెడ్డి ని గెలిపిస్తే తనకు నెల వారి వచ్చే జీతం.మొత్తం విద్యార్థుల కోసం ఖర్చు పెడతాడని కోచింగ్ సెంటర్ లలో నిరుద్యోగుల కొరకు, ఉచిత విద్యను అమలు చేస్తాడని అన్నారు. పై వన్ని సాధ్యం కావాలంటే చదువు కున్న విద్యావంతులుప్రయివేట్ మరియు గవర్న మెంట్ రంగాలలో మరియు ఇతర రంగాలలో పని చేసే పట్ట భద్రులు,ఆలోచించి ఈనెల 27వ తేదీన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3వ సీరియల్ నెంబర్ పై 1వ ప్రాధాన్యత ఓట్లు వేసి భారీ మెజారిటీ తో రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.

## వైద్యం ఖర్చుల నిమిత్తం కొరకు ఆర్థిక సాయం

నాంపల్లి, మే ,24(ప్రజాజ్యోతి): మండలంలోని పసునూర్ గ్రామానికి చెందిన దండిగ చంద్రయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని మ్యాక్స్ క్యూర్ ప్రైవేట్ హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్నారు. శుక్రవారం విషయం తెలుసుకున్న నాంపల్లి మండల జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి బాధితున్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం కొరకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు.

## ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

చండూర్ ,మే,24(ప్రజాజ్యోతి): నల్గొండ– వరంగల్లు– ఖమ్మం పట్టభద్రుల నియోజక అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ చండూర్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి



మనోహర్ రెడ్డి స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ సోమా నర్సింహా , ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, పట్టణ, మండల అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, ముదిగొండ ఆంజనేయులు, అసెంబ్లీ ప్రబారి వనం మదన మోహన్, రవిరాలా శ్రీను, తడకమళ్ల శ్రీధర్, భూతరాజు శ్రీహరి,పిన్నింటి నరేందర్ రెడ్డి, సోమా శంకర్, మాదగోని స్వామి, కటకం చిన్న, మంచుకొండ సాగర్, చిలువేరు దుర్గయ్య, కర్నాటి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అవినీతిఆరోపణలు తగవు

కోదాడ టౌన్ మే 24 ( ప్రజా జ్యోతి)



నిజాయితీకి మారు పేరైన రూపమైన భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేయడం తగదని కోదాడ జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బిజెపి ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి నిరాధారమైన అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఆయన అన్నారు . దేశ స్థాయి లో అత్యున్నత పదవులను సైతం ఒదు లుకొని ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్నరని అన్నారు. ఆకాశం మీద ఉమ్మేస్తే మనమీదే పడితుందనే విషయాన్ని బీజేపీ నాయకులు గ్రాహి0చాలని అన్నారు.మరోసారి ఉత్తంకుమార్ రెడ్డి పై ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని , గత 30 ఏళ్లుగా ఉత్తమ్ దపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

నిడమనూరు,మే24(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల సర్వసభ్య సమావేశం నిడమనూరు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ బొల్లం జయమ్మ అధ్యక్షతన ఎంపీడీవో వెంకటయ్య నిర్వహించారు. ఈసందర్భంగా జనరల్ బాడీ సమావేశంలో సర్పంచులు పదవికాలంలో ఉన్నప్పుడు పలువురు సర్పంచులు పంచాయతీల సమస్యలను సమావేశంలో లేవనెత్తేవారు. ప్రస్తుతం ఆ అవకాశం లేకపోవడంతో సమావేశంలో పాల్గొన్న ఒక్క ముప్పారం ఎంపీటీసీ సభ్యురాలు భాస్కర్ నాగేంద్ర సహా మిగితా సభ్యులెవ్వరు కూడ వారి సమస్యలను సభలో ప్రస్తావించకపోవడంతో నామమాత్రంగా సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు వారి శాఖల ప్రగతి నివేదికలను సభలో తెలియపరిచారు .ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశం, డా.మాధవ్ కుమార్, మార్కెట్ యార్డు ప్రధాన కార్యదర్శి చందర్ రావు, ఐసీడీఎస్ సీడీపీవో గందం పద్యావతి,ఎంపీటీసీ సభ్యులు మజ్జిగపు లక్ష్మి ,విశ్వనాథుల రాణి, మంజుల శ్రీను, పెదమాము యాదయ్య, సురుగురు చంద్రశేఖర్, బత్తిని రాధ,తదితరులు ,పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలో నూతనంగా అంతర్గత మహిళా పిర్యాదుల కమిటీ, వార్డు ఆఫీసర్ల నియామకం : కమిషనర్ ఎండీ యూసుఫ్

మిర్యాలగూడ, మే 24,( ప్రజా జ్యోతి ) :
రాష్ట్ర మున్సిపల్ పరిపాలన కమీషనర్ అండ్ డైరెక్టర్ డి.దివ్య ఆదేశాలమేరకు మున్సిపల్ కార్యాలయంలో మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 29న ఈ మేరకు ఆదేశాలు జారి అయ్యాయని, ఎన్నికలు ఉండటం వలన ఏర్పాటు చేయలేక పోయామని అన్నారు. కార్యాలయంలో పని చేసే సీనియర్ మహిళా ఉద్యోగి, లేక వేరే శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి అధ్యక్షతన, న్యాయ పరిజ్ఞానం ఉన్న, సామాజిక కార్యకలాపాల్లో అనుభవమున్న ఇద్దరు మహిళలను, మహిళల కోసం పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛంధ సంస్థల నుండి ఒక మహిళను కమిటీలో నియమించేందుకు అన్ని స్థానిక సంస్థల్లో చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు . ఈ మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో పిర్యాదు ల కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పని చేసే ప్రాంతంలోనే మహిళా ఉద్యోగులపై లైంగిక, ఇతర వేధింపులకు పాల్పడిన వారిపై ఫిర్యాదుల నమోదు చేసి 2013 యాక్ట్ ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు.

**సమస్యల పరిష్కారానికి వార్డు ఆఫీసర్ల ఏర్పాటు :–**
మిర్యాలగూడ మున్సిపాల్టీలోని 48 వార్డులలో సమస్యల సత్వర పరిష్కారానికి 11 మందిని వార్డు ఆఫీసర్లుగా నియమించామని కమీషనర్ యూసుఫ్ తెలిపారు. 8, 9,10, 11, 12 వార్డులకు యుడిఆర్ఐ ఎం ఎ. రహీంను, 22, 23, 24, 25, 39 వార్డులకు ఎల్జిఇ ఎం.వెంకటేశ్వర్లు, 14, 33, 34, 35, 46 వార్డులకు



సిహెచ్.సైదులు, 30, 42, 43, 44, 48 వార్డులకు పి.శ్రీనివాస్, 6, 7, 20, 21 వార్డులకు పి.సరిత, 15,16,17, 37 వార్డులకు కె.పావని, 18, 19, 36, 45 వార్డులకు ఏం. సురేష్, 26, 27, 28, 40 వార్డులకు ఎన్.సంధ్య, 13, 29, 31, 32 వార్డులకు వై.రాధ, 1, 2, 3, 4, 5 వార్డులకు జూనియర్ అసిస్టెంట్ ఎస్.సంగీత్, 38, 41, 47 వార్డులకు జె. ప్రణితలను వార్డు ఆఫీసర్లుగా నియమించామన్నారు. ఆయా వార్డుల్లో ఉన్న డ్రైనేజీ, అక్రమ భవన నిర్మాణాలు, తాగు నీటి, పారిశుద్ధ్యం తదితర సమస్యలను ప్రతి రోజు తెలుసుకుని,నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఆయన వెంట అకౌంటెంట్ డి. కళ్యాణి ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా
## రెండు రోజులు మెసేజులు నిషేధం జిల్లా కలెక్టర్

భువనగిరి,మే 24(ప్రజాజ్యోతి)



ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్.ఎం.ఎస్.లపై నిషేధం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంత్ కే.జండగే నేడొక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ –ఖమ్మం –నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్.ఎం.ఎస్. లు ఇవ్వకూడదని,ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమా వళిని ఉల్లంఘించి బల్క్ ఎస్.ఎం.ఎస్.లు పంపించి నట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబ డుతుందని తెలిపారు.ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు,ఆయా రాజకీయ పార్టీలు,అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ, సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్.ఎం.ఎస్.లు ఇవ్వవద్దని కోరారు.

## రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌ల పై నిషేధం

నల్లగొండ మే 24(ప్రజాజ్యోతి): ప్రతినిధి :



ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ ఎం ఎస్ ల పై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ –ఖమ్మం –నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని కోరారు.

## ప్రయివేట్ పాఠశాల లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి

### అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్

భువనగిరి,మే 24(ప్రజాజ్యోతి)
శుక్రవారం నాడు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ కాన్ఫరెన్స్ హా లులోవిద్యాశాఖ అధి కారులు,పి.ఆర్. ఇంజనీర్లతో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్షించారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని, జిల్లాలో 673 ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూరిబా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు 51,848మంది విద్యార్థినీ విద్యార్థులకు,స్టిచింగ్ కోసం అన్ని,మండల కేంద్రాలకు యూనిఫామ్,క్లాత్ పంపించడం జరిగిందని,541 స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా యూనిఫామ్ డ్రెస్సులు కుట్టించి విద్యార్థులకు వచ్చే జూన్ 5 లోగా అందించేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల,ద్వారా చేపట్టిన మౌళిక సదుపాయాల పనులు త్వరగా పూర్తి చేసి అందించాలని తెలిపారు.



## కమిషనర్ వైఖరి నిరసిస్తూ... మున్సిపల్ కార్యాలయం ఎదుట వినూత్న నిరసన

మిర్యాలగూడ, మే 24, ( ప్రజా జ్యోతి ):
పని వేళల్లో కార్యాలయంలో నిద్రపోయిన మిర్యాలగూడ మున్సిపల్



కమిషనర్ వైఖరి నిరసిస్తూ శుక్రవారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిద్రిస్తూ వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరికొండ ఋషికేశ్వర రాజు, చిలుముల కొండలు మాట్లాడుతూ గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గా ఉన్న మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కమిషనర్ ప్రజా సమస్యలపై, ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఆఫీస్ తన సొంతమన్నట్లుగా పని వేళల్లో నిద్రిస్తూ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. గౌరవప్రదమైన సీట్లు టేబుల్ పై రెండు కాళ్లు పెట్టి నిద్రిస్తున్న మున్సిపల్ కమిషనర్ను కొందరు ఫోటోలు తీసి సామాజిక మాధ్యమాలలో ప్రసారం చేయడంతో కమిషనర్ వైఖరి పై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్, సిడిఎంఎ కమిషనర్ సుమోటో గా స్వీకరించి కమిషనర్ ఫర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మచ్చ మధుకర్, దేవులపల్లి కార్తీక్ రాజు, మంద శేఖర్, గణేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార జోరు

### ముక్తపూర్ లో ఊపందుకున్నా కాంగ్రెస్ ప్రచారం

భూదాన్ పోచంపల్లి, మే 23, ( ప్రజాజ్యోతి )
నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం శుక్రవారం రోజున



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో అలాగే ముక్తపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ లిస్ట్ ప్రకారం పట్టబద్రుల ఓట్లు కలిగిన ఇళ్ల వద్దకు చేరుకొని తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లును కాంగ్రెస్ నాయకులు అభ్యర్థించారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలు,ఆగస్టు నాటికి రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ, అందజేయటం జరుగుతుంది అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు దేశ ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై తన మీడియా ద్వారా పోరాటం చేసిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు



పరిష్కారం కావాలంటే పెద్దల సభలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నదే విజయం కావాలని అందుకు పట్టభద్రులు అత్యధిక మెజారిటీతోఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి వార్డ్ అధ్యక్షులు నార్లకంటి రామ్ రెడ్డి ఇట్టమోని మహేష్ నాయకులు గుండ్ల రాజు ఇటమోని నరసింహ ఇటమోని నరేందర్ పుట్టపక రమేష్ కారింగ్ శ్రీను గంగపురం మల్లేష్ కొండమడుగు శ్రీకాంత్ కొండమడుగు మల్లేష్ బండారు వినోద్ రెడ్డి కొండమాడుగు బాలకృష్ణ పోతగాళ్ల తరుణ్ గోదాసు శ్రీనివాస్ బాలరాత్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

### యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేశ్వర్లు

కొండ మల్లేపల్లి మే 24 ప్రజా జ్యోతి:
నల్గొండ ,వరంగల్ , ఖమ్మం పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు భారీ మెజార్టీతో గెలిపించాలని యువజన



కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్ల విద్యావంతులు, నిరుద్యోగులు ప్రజల పక్షాన కాక తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటనికి మండలికి పంపించినట్లు అవుతుంది అని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు విద్యార్థి ,నిరుద్యోగులను మోసం చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి లీకేజీలు, స్కాములు చేసి నిరుద్యోగులను ఇబ్బంది పెట్టింది. ప్రతి ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బీజేపీ పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు.బీజేపీ, బీఆర్ఎస్ లు పట్టభద్రులను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలును ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నికార్సైన జర్నలిస్టుగా పేరుందిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## టై బజార్ డబ్బులు అక్రమంగా వసూలు

### చేస్తే చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్

భువనగిరి,మే 24(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా 2020 3 –24 ఆర్థిక సంవత్సరం యొక్క టై బజార్ కాంట్రాక్ట్ యొక్క కాలపరిమితి పూర్తి అయినందున తిరిగి 2024 –25 ఆర్థిక సంవత్సరమునకు



బహిరంగ వేళము నిర్వహించుటకు గాను నోటీసు జారీ చేయగా సదరు కాంట్రాక్టర్ కందారి శ్రీకాంత్ తండ్రి నరసింహ ఇంటి నెంబర్ 5–3–64 హౌసింగ్ బోర్డ్ కాలనీ భువనగిరి,2023–24 లో లారీలు మరియు గూడ్స్ వాహనముల నుండి వసూలు చేయునందున,వారికి ఇంకొంత కాలం కాల పరిమితి పెంచుతూ గాను హైకోర్టు వారిని ఆశ్రయించడం జరిగింది ఈ విషయంలో హైకోర్టు వారు స్టే విధించడం జరిగింది,కానీ ఈ విషయంలో తరచుగా నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య వ్యాపార వస్తువులు,సరఫరా చేయు లారీలు,మరియు గూడ్స్ వాహనంల నుండి,టై బజార్ రుసుము అక్రమంగా వసూలు చేయుచు న్నాడని అందుకు సంబంధిం చిన రసీదులతో పాటు కార్యా లయంలో పలు ఫిర్యాదులు అందినాయని కమిషనర్ తెలిపారు.కావున భువనగిరి పట్టణ ప్రజలు ఎవ్వరూ కూడా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వాణిజ్య వ్యాపార వస్తువులు,సరఫరా చేయు లారీలు,మరియు గూడ్స్ వాహనములకు సంబంధించి ఎవరూ కూడా ఎటువంటి రుసుము చెల్లించకూడదని తెలిపారు.ఎవరైనాబలవంతంగా వసూలు చేస్తే వారి వివరములతో కూడిన ఫిర్యాదు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించగలరని కమీషనర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## చెరువు కబ్జాకు గురి కాకుండా కాపాడాలని వినతిపత్రం

కోదాడ టౌన్ మే 24 (ప్రజా జ్యోతి)
కోదాడ పెద్ద చెరువు కబ్జాకు గురికాకుండా కాపాడాలని చెరువు సంఘం అధ్యక్షులు కందరబోయిన వీరస్వామి అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం శకం భూముల కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ... ఆర్డీవో కార్యాలయంలో డీఏవో దేవకర్ణ, ఎమ్మార్వో కార్యాలయంలో,, ఎన్ఎస్పి కార్యాలయంలో, డీఎస్పీ కార్యాలయంలో మత్స్య కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా



అధ్యక్షులు వీరస్వామి మాట్లాడుతూ... కోదాడ పెద్ద చెరువు విస్తరణం 742 ఎకరాల ఉండగా కబ్జాకు గురవుతో ప్రస్తుతం 450 ఎకరాల మాత్రమే ఉందని, అయినప్పటికీ కూడా కబ్జాదారులు మాత్రం ఇంకా కబ్జా చేసేందుకు ప్రయత్నించేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే కోదాడ నుండి రామిరెడ్డి పాలెం వెళ్లే రహదారిలోని సుమారు 8 ఎకరాల మేర మట్టి పోసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలో అడ్డుకునేందుకు అధికారులు స్పందించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేముల పుల్లయ్య కార్యదర్శి ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు చెరువు సభ్యులు మర్రి సంతోష్, గుండ్లపల్లి రామారావు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## మండల ఫీల్డ్ అసిస్టెంట్ల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

గరిడేపల్లి మే 24(ప్రజా జ్యోతి)
మండల ఫీల్డ్ అసిస్టెంట్ల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్



యూనియన్ మీటింగ్ లో సంఘానికి కొత్త అధ్యక్షులని ఎన్నుకోవడం జరిగింది. మండల ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షురాలుగా షేక్ సైదాబీ(రంజాన్)ని,ఉపాధ్యక్షులుగా కే గోపినాథ్,మాతంగి స్వామిదాస్, కార్యదర్శిగా బచ్చులకూరి సతీష్, సహాయ కార్యదర్శిగా బి.పున్నం, కోశాధికారిగా టి.ధనలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికకు సహకరించిన మండల ఎంపిడిఓ కె వనజ,అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి(ఏపీఓ)రాయికింది సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్లకు,ఎన్నికైన కమిటీ సభ్యులకు ప్రతీ ఒక్కరికి పేరుపేరునా నూతన అధ్యక్షురాలు షేక్ సైదాభి(రంజాన్) కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు త్వరగా ధాన్యం దించుకుంటేనే కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవుతుంది

– అదనపు కలెక్టర్ చంద్రమోహన్





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 24.** మిల్లర్లు త్వరగా ధాన్యం దించుకుంటేనే కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవుతుందని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. శుక్రవారం బిక్నూర్ లో సిద్ధిరామేశ్వర రైస్ మిల్, సప్తగిరి రైస్ మిల్, పెద్దమల్లారెడ్డి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, దోమకొండ మండలం ముత్యం పేట లో నందిని రైస్ మిల్లులను పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చంద్ర మోహన్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు లోడింగ్ పాయింట్లను ఎక్కువగా పెట్టుకొని ప్రతి రోజు పది నుండి 15 లారీల ధాన్యం దించుకోవాలని కోరారు. మిల్లులలో లారీలు వేచి ఉండకుండా త్వరగా ధాన్యం దించుకొని తిరిగి కేంద్రాలకు పంపించాలని కోరారు. ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తున్న కొనుగోళ్ల ప్రక్రియ ముగియవచ్చిందని, మరో 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే మిగిలి ఉందన్నారు. నేడు 208 లారీలు సమకూర్చి కొనుగోలు కేంద్రాల ద్వారా 5,012 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు ధాన్యం తరలించామన్నారు. 284 కేంద్రాలలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేశామన్నారు. దోమకొండ, బిక్నూర్, బీబీపేట్, సదాశివనగర్, కామారెడ్డి మండలాలలో ధాన్యం ఉందని, కేంద్రాల నిర్వాహకులు హమాలీల సహకారంతో తెల్లవారుజాము నుండే ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించి నాలుగు రోజులల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

– కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ





**కామారెడ్డి టౌన్ ప్రజాజ్యోతి మే 24** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మౌలిక వసతులు కల్పనకు తగిన ప్రాధాన్యమిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ అన్నారు. కామారెడ్డి పురపాలక సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు వార్డు సమస్యలపై చైర్పర్సన్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అభివృద్ధి పనుల విషయంలో నిధుల కొరతను అధిగమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, పట్టణ ప్రణాళిక సిబ్బంది, అధికారులు, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కేంద్ర సెక్రటరీ బృందాలతో సమీక్ష సమావేశం

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 24** కామారెడ్డి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఇక్కడి ప్రజలు ఎంతో సౌమ్యులని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అమలవుచున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుతీరు, ప్రజాభిప్రాయం, ప్రజా సమస్యలపై అధ్యయనం చేయుటకు జిల్లాకు వచ్చిన (27) మంది కేంద్ర సెక్రెటరియేట్ బృందం తో శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో కలెక్టర్ అన్నారు. మానవ వనరుల అభివృద్ధి ఆధ్వర్యంలో వివిధ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజుల పాటు జిల్లాలోని పద్మాజివాడ, శివాయిపల్లి, నర్సన్నపల్లి, దోమకొండ, ఫరీద్ పేట గ్రామాలలో అమలు జరుగుచున్న పలు కార్యక్రమాలను నిశితంగా అధ్యయనం చేసి సందేహాలను ప్రస్తావించడంపట్ల కలెక్టర్ ప్రశంసించారు. బృందం ఐదు రోజుల పాటు పాఠశాలలు, డిజిటల్ తరగతులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామీణ ఉపాధి హామీ పనులు, స్వయం సహాయక బృందాల పనితీరు, ఆసుపత్రులు, విద్యుత్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు, అంతర్గత రహదారులు తదితర అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమాలను లోతుగా అధ్యయనం చేయడం ద్వారా ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయో గుర్తించి ఇంకా పటిష్టంగా అమలు చేయడానికి వీలవుతుందన్నారు. అట్టి కార్యక్రమాలు మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చేరిన నాడే పథకాలకు సార్థకత, నిజమైన అభివృద్ధి జరిగినట్లని అన్నారు. పాఠశాలలో మంచినీరు, విద్యుత్, టాయిలెట్స్, చిన్న చిన్న మరమ్మత్తులు వంటివి చేపడుతున్నామన్నారు. విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలలో సోలార్ ప్యానల్ ల ఏర్పాటుపై అధ్యయనం చేస్తున్నామన్నారు. గ్రామ సభల ద్వారా పారదర్శకంగా రెండు పడకల ఇండ్ల కేటాయింపు, వివిధ రకాల పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ప్రతి కార్యక్రమం డబ్బుతో ముడిపడి ఉంటుందని, చాలా జాగ్రత్తగా కార్యక్రమాలు అమలు చేయవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ చందర్, ఉమ్మడి జిల్లా హెచ్.ఆర్.డి. డా. వసుంధర పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యం వలన విత్తనాలు రాలేదు

– మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 24** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని సహకార సంఘాలకు ఇంతవరకు జిలుగు, పెద్దజనుము విత్తనాలు ఎందుకు రాలేదని మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి ని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు శుక్రవారం కలిసి నిలదీశారు. పద్మాజివాడి సహకార సంఘంలో పలువురు రైతులతో కలిసి పద్మాజివాడి సహకార సంఘానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రైతులకు అవసరమైన జిలుగు, పెద్ద జనం విత్తనాలు ఎప్పుడు వస్తాయని అడిగారు. ఇప్పటికే కొన్ని మండలాల్లో ఇస్తున్నారని మన మండలంలో ఎందుకు రాలేవని ప్రశ్నించారు. దీంతో వ్యవసాయ అధికారి తాను వెయ్యికింటల్లా జీలుగు, 850 కింటాలు పెద్ద జనుము విత్తనాలకు ఆర్డర్ పెట్టామని ఇప్పటివరకు 48 కింటల్లా జిలుగు మాత్రమే వచ్చాయని మిగతా విత్తనాలు సోమవారం వరకు వస్తాయని వెంటనే పంపిణీ ప్రారంభిస్తామని సమాధానమిచ్చారు. ఇలా అయితే రైతుల పరిస్థితి ఏమిటని జిలుగు పెద్ద జనుము వేసుకునే సమయం వచ్చిందని సమయానికి విత్తనాలు అందుబాటులో ఉండకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే విత్తనాలు రావడం ఆలస్యం అవుతుంది అని గతం లో కెసిఆర్ ప్రభుత్వం సమయం అన్ని విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాను సకాలంలోనే విత్తనాలు కావాలని పై అధికారులకు నివేదిక అందజేశామని దశల వారీగా పంపిణీ చేస్తున్నారని తదుపరి ఫోన్ లో పై అధికారికి ఫోన్ లో మాట్లాడారు. జిల్లా అధికారులు మరో రెండు రోజుల్లో విత్తనాలు వస్తాయని ఎలాంటి ఆందోళన చెందవద్దని సమాధానం ఇవ్వడంతో రైతులు శాంతించారు.

## కొనుగోలు కేంద్రాలు కల్లాల్లో ఉన్న వరి దాన్యాన్ని చివరిగింజ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

– ఎంపీపీ కానుగంటి శారద నాగరాజ్, జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్





**కామారెడ్డి జిల్లా దోమకొండ, 24 మే (ప్రజా జ్యోతి)** కొనుగోలు కేంద్రాలు కల్లాలలో ఉన్న వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా సేకరించాలి. ధాన్యాన్ని తరలించడంలో అలసత్వం వహించకూడదని ధాన్యాన్ని తరలించుకుపోని రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్లు అన్నారు. శుక్రవారం దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కానుగంటి శారదనాగరాజు అధ్యక్షతనలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ, జడ్పీటీసీలు పాలుగొని మాట్లాడారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరో 3 రోజుల్లో పూర్తి స్థాయిలో ధాన్యం సేకరన పూర్తవుతుందని తహశీల్దార్ సంజయ్ రావు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ శాఖా అధికారులు గ్రామాల్లో లూస్ లైన్ లు మరియు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ పోల్స్ ని మరమత్తులు చేసి పాడయిన వాటిని సరిచేయాలని సభ్యులు సూచించారు. ప్రస్తుతం గ్రామాల్లో విద్యుత్ లైన్ ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నామని అందువలన కొన్ని సార్లు కరెంట్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ పవన్ కుమార్ తెలిపారు. దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక బురుజు వద్ద గల ట్రాన్స్ ఫార్మర్ వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని కావున దాని స్థానం కొత్త ట్రాన్స్ ఫార్మర్ ని ఏర్పాటు చేయాలని ఎంపిపి సూచించారు. రైతులు ఖరీఫ్ పంటలకు సంబందించి అధికారుల సూచనల మేరకు మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని ఏ వో పేర్కొన్నారు. అదే విదంగా జీలుగ, జనుము విత్తనాలు సొసైటీలకు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. చెరువుల వద్ద తూములను పరిశీలించాలని ఏవైనా తూములకు లీకేజీలు ఉంటే ఇప్పుడే మరమత్తులు చేయాలని సభ్యులు సూచించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో రమేశ్ తెలిపారు. ఇట్టి సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కానుగంటి శారద, జడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్, వైస్ ఎంపిపి బాపురెడ్డి, ఎంపిడివో రమేశ్, , ఎంపివో తిరుపతి రెడ్డి, ఎంపీటీసీలు ఫిరంగి రాజేశ్వర్, కడారీ రమేశ్ కుమార్, నిమ్మ శంకర్, ఆశాని జ్యోతి, వెంకట లక్ష్మి, దోర్నాల లక్ష్మి, కొ ఆప్షన్ సభ్యులు షమ్మీ, ముత్యంపేట్ సొసైటీ చైర్మన్ తిరుపతి గౌడ్, ఇరిగేషన్ డి ఈ అర్చనా మెడికల్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, భాను ప్రియా, ఏ ఈ లు ప్రదీప్ కూమార్, బాల కృష్ణ, శిరిష, ఎపియం రాజు, ఏ పి ఓ రజని, ఫారెస్ట్ రేంజ్ అదనపు అధికారి రమేశ్, ఐ సి డి ఎస్ సూపర్ వైసర్ నిర్మలా, ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ జమ్దార్ మొహినుద్దీన్ ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఖ

## రైతు పండించిన ప్రతి విత్తు కొనుగోలు చేసేలా చర్యలు

– రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

– ఉన్నత అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్న డిఎస్‌సిఓ మల్లికార్జున్





**రాజంపేట ప్రజాజ్యోతి మే 24 :-** రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో గత 20 రోజుల నుండి ధాన్యం కొనుగోలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు కష్టపడి పండించిన కొద్దిపాటి ధాన్యం గత 20 రోజుల నుండి అకాల వర్షాలతో కాపాడుకుంటూ కొనుగోలు సెంటర్ లో రాత్రనకా పగలనకా కాపలాకాస్త తీరా లోడింగ్ అయి రైస్ మిల్ లోకి వెళ్లి తిరిగి రావడంతో రైతులు కలత చెందుతున్నరు. ప్రభుత్వం ప్రతి ఒక్క గింజ కొంటామని చెబుతున్న తీరా పంట దగ్గరికి వచ్చేసరికి కొనడం లేదని రైతులు వాపోతున్నారు. గత ఐదు రోజుల నుండి లోడింగ్ అయ్యి వెళ్తున్న వాహనాలు తిరిగి వాపస్ రావడంతో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, సొసైటీ చైర్మన్ డైరెక్టర్లను నిలదీస్తున్న రైతులు. సొసైటీ చైర్మన్ సిద్ధరాములు మాట్లాడుతూ ఇది మా పరిధిలో లేదని మేము అధికారులకు తెలియజేశాము వారు వచ్చి నిర్ణయాలు తీసుకుంటారని తెలియజేశారు.

**రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే**

గ్రామ నాయకులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి తో రైతులను ఫోన్లో మాట్లాడించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రైతులతో ఫోన్లో మాట్లాడుతూ..రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకుంటానాని మీ సమస్యను అధికారులకు తెలియజేసి, అధికారులను అక్కడికి పంపించి దాన్యం గ్రేడ్ వారీగా రైస్ మిల్లులకు పంపించేలా చర్యలు తీసుకుంటానని, లేనిపక్షంలో నేను ముందుండి మీతో పాటు ధర్నా చేస్తానని రైతులకు భరోసా కల్పించారు.

**– రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటాం డిఎస్‌సిఓ**

డి ఎస్ సి ఓ మల్లికార్జున్ స్థానిక ధాన్యపు సెంటర్ ను సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. తదనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతులు తెలిపిన వివరాల ప్రకారం మిల్లర్లకు వెళ్లిన ధాన్యాన్ని టెస్టింగ్ మిలింగ్ చేసిన మిల్లర్లు ఇవి ఎఫ్ఎస్సి కి సరిపడా నాణ్యత లేవని చెప్పి తిరిగి పంపించారని ,మేము ఏమి చేస్తామంటే రిటన్ వచ్చిన వాటి నుండి ఒక కవార్ ల్లో టెస్ట్ ఛాంపిల్ కోసం తీసామని, అలాగే ఫీల్డ్ లో ఉన్న ధాన్యం కుప్పల నుండి ఒక మూడు శాంపిల్ కోసం తీసామని, వాటిని మంచి ఎక్విప్మెంట్ ఉన్న మిల్లులోకి తీసుకెళ్లి ఒకసారి టెస్ట్ మిల్లింగ్ చేస్తామని వచ్చిన రిజల్ట్ ను చూసి దాంతోపాటు ఏడి, ఏవో వాళ్లది కూడా రిపోర్ట్ కన్ఫరేషన్ తీసుకొని పై అధికారులకు చూయించి సమస్యను వివరించి రైస్ మిల్లార్లను పిలిపించి పరిస్థితి చెప్పి ఈ సమస్య తీర్చాలని తెలియజేస్తాం.కామారెడ్డి జిల్లా నుండి ఇప్పటివరకు రెండు లక్షల 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఎటువంటి సమస్య లేకుండా 55 వేల రైతులకు ఇప్పటివరకు న్యాయం చేశామని, 590 కోట్ల విలువగల దాన్యము కొనుగోలు చేసి కొనుగోలు చేసిన రైతులకు పేమెంట్ కూడా పూర్తి చేశామన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం నుండి గాని మా డిపార్ట్మెంట్ నుంచి గాని రైతులకు ఎలాంటి ఆటంకం కలగకుండా దాన్యం కొనుగోలు చేశామని, ప్రతి సీజన్లో ఇలాంటి ఇష్యూ ఎక్కడో ఒక దగ్గర వస్తూ ఉంటాయని ప్రకృతి అనుకూలించక ఆకాల వర్షాలతో వడగళ్ల వానతో వచ్చిన నష్టానికి రైతులు పాపం బలైపోతారని తెలియజేశారు. ఇలాంటి పరిస్థితులు ఎవ్వరు ఏమి చేయలేరని ప్రభుత్వ పరంగా సాయం అందేలా మా ప్రయత్నం మేము చేస్తామని చెప్పారు. ఈరోజు దాన్యం టెస్టు మీలింగ్ చేసిన తర్వాత మా పై అధికారులకు తెలియజేసి వారు, మేము రైస్ మిల్లర్ పిలిపించి మాట్లాడి ఈ ప్రాబ్లం త్వరగా సాల్వ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు అయ్యి వెళ్లిన రెండు రోజుల్లా పేమెంట్ పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి మా ధాన్యం లోడింగ్ అయి రైస్ మిల్లర్ కి వెళ్లి పొద్దున నుండి సాయంత్రం వరకు వాహనం ఉంచుకొని తిరిగి ధాన్యాన్ని వాపోస్ రావడంతో ఆందోళన చెందుతున్నామని, అగ్రికల్చర్ ఆఫీసర్ గానీ, అధికారులు గానీ సొసైటీ వాళ్ళు గాని పట్టించుకోవడంలేదని తెలిపారు. ప్రభుత్వం పదేపదే చెబుతున్న ప్రతి ఒక్క గింజ కొంటామని అది ఇక్కడ మా దగ్గర జరగటం లేదని మేము ఎక్కువ మొత్తంలో తరువు కటింగ్ చేసిన సరే దాన్యం కొనుగోలు చేయాలని అధికారులను రైస్ మిల్లను కోరిన కొనుగోలు చేయటం లేదని,గత ఐదు రోజులుగా పస్తులు ఉంటూ ఇక్కడ కాపాలం ఉండడం జరుగుతుందని, ప్రభుత్వంగానే అధికారులు గానీ వెంటనే స్పందించి మా ధాన్యం కొనుగోలు చేయలేని సందర్భంలో రోడ్లెక్కి పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఏవో, ఏ ఈ ఓ, ఏ డి, జిల్లా మండల అధికారులు,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న వైస్ ఎంపీపీ ఎన్నిక




**నాగిరెడ్డిపేట్ మే 24(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ ఎన్నిక ఈ నెల 29న ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరాస్వామి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ ఎన్నికకు మండలంలోని ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతులు రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

– సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 24.** కామారెడ్డి జిల్లా కేంద్రం అశోక్ నగర్ కాలనీ చెందిన పులారి సుజిత్ కుమార్ ఉమారాణి దంపతులు గడిచిన ఐదు సంవత్సరాలుగా వివాహ వార్షికోత్సవం సందర్భంగా రక్తదానం చేస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సమాజంలో రక్తదానం పట్ల ఇంకా అపోహలు తొలగిపోవడం జరగలేదని రక్తదానం చేయడానికి చాలామంది ముందుకు రావడంలేదని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి బలహీనతలు అనారోగ్య సమస్యలు ఏర్పడడం జరగని అన్నారు.సంవత్సరానికి ఆరోగ్యవంతమైన వ్యక్తులు నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని రక్తదానం చేసిన తర్వాత 28 రోజుల లోపుగా తిరిగి మన శరీరంలో ఆ రక్తం రావడం జరుగుతుందన్నారు. గడచిన ఐదు సంవత్సరాలుగా వివాహ వార్షికోత్సవం సందర్భంగా రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలిచిన సుజిత్ కుమార్ ఉమారాణి దంపతులకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేబిఎస్ రక్తనిధి ప్రతినిధులు జీవన్ వెంకటేష్ సంతోష్ పాల్గొనడం జరిగింది.

## జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చివరి దశకు వచ్చిందని నాలుగు రోజుల్లో పూర్తి

– కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 24.** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చివరి దశకు వచ్చిందని, నాలుగు రోజుల్లో పూర్తవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం బీబీపేట్ మండలంలోని ఉప్పరిపల్లి , యాడారం, ఇస్సానగర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, ధాన్యం కుప్పలను, తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులున్నాయా? ధాన్యానికి ఏమైనా తరుగు తీస్తున్నారా అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీలేదని సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లారీల తాజా స్థితిని మానిటరింగ్ చేసుకుంటూ కేంద్రాలను అవసరమైన లారీలను పంపి మిల్లులకు ధాన్యం చేరవేస్తున్నామన్నారు. ఇంకా 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిగిలి ఉందన్నారు. ప్రధానంగా బీబీపేట్, బిక్నూర్ , దోమకొండ మండలాలలో ధాన్యం రాసులు ఎక్కువగా ఉన్నాయని, అధికారులను అప్రమత్తం చేస్తూ నాలుగైదు రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు. వర్షాలు పడే సూచనలున్నందున రాత్రి పొద్దుపోయేవరకు కూడా ధాన్యం సేకరణ వేగవంతంగా చేయాలనీ నిర్వాహకులకు సూచించారు. కేంద్రాలలో తూకం వేసి ఉంచిన ధాన్యపు బస్తాలను వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు. కల్లాలలో ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేసి అవసరమైన లారీలను తెప్పించుకొని ధాన్యం లోడ్ చేసి మిల్లులకు పంపాలని, ఎటువంటి జాప్యానికి తావివ్వద్దని అన్నారు. వాతావరణ పరిస్థితుల పట్ల రైతులకు ఎప్పటికప్పుడు సమాచారమందిస్తూ అప్రమత్తం చేయాలని, ధాన్యం తడవకుండా వారు తగు జాగ్రత్తలు తీసుకుంటారని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా అన్ లోడింగ్ పాయింట్లను ఎక్కువ పెట్టుకొని వచ్చిన లారీలు వేచి ఉండకుండా త్వరితగతిన దించుకొని తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపాలన్నారు. కాగా జిల్లాలో ఇప్పటి వరకు 50 వేల మంది రైతుల నుండి రూ . 642 కోట్ల విలువ గల 2,91,475 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో రూ . 571 కోట్లు జమ చేశామన్నారు. 288 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయిందని, మరో 62 కేంద్రాలు కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు.

# రైతులు కంగారు పడకండి

* ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
* కొనుగోలు ప్రక్రియ ముమ్మరం
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రజాజ్యోతి :** చేగుంట మండలం లోని వడియారంలో ఏర్పాటు చేసిన సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వడియారం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు ముమ్మారంగా జరుగుచున్నావని గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈ రోజు నాటికి. 1,34,5,66 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 410 కొనుగోలు కేంద్రాల్లో సుమారు ధాన్యం కొనుగోలు పూర్తికాలేదు కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,35,222,040 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 54,246 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 382.43 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 148 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయింది అని జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు .జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరగా కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 34 బాయిల్డ్ 31 రా మిల్లులకు ధాన్యం కేటాయించడం జరిగిందన్నారు. దాన్యం కొనుగోలు వేగవంతం చేసినందుకు మన జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు పదివేల మెట్రిక్ టన్నులు మహబూబ్నగర్ జిల్లాకు 40,000 మెట్రిక్ టన్నులు దాన్యం పంపించడం జరిగిందన్నారు. ఈరోజు కమీషనర్ సివిల్ సప్లై హైదరాబాదు నుండి జోగులాంబ గద్వాల్ కు 10,000 మెట్రిక్ టన్నులు ఆర్డర్ రావడం జరిగిందని ఆర్డర్న రేపటినుండి మెదక్ జిల్లా నుండి జోగులాంబ గద్వాల్ కు 10,000 మెట్రిక్ టన్నులు ధాన్యం పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 600 పైగా లారీలు అందుబాటులో ఉన్నాయని ఇవి కాకుండా ఇతర జిల్లాల నుండి 150 లారీల వరకు తెప్పించడం జరిగింది అన్నారు. తద్వారా దాన్యం సేకరణ ప్రక్రియ వేగం అవుతుంది అన్నారు.పండించిన ప్రతిధాన్యంగింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది, అకాల వర్షాలకు రైతులు కంగారూపడకండి, ప్రతి రైతు పండిచిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు పూర్తి చేసే వరకు ప్రతి సెంటర్యూడా పని చేస్తుందని చెప్పారు. కలెక్టర్ వెంట, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మానవసేవే మాధవసేవ

– చలివేంద్రంలో త్రాగు నీళ్ల లేక ఇబ్బందులు




**మనోహరాబాద్, మే 24 ( ప్రజా జ్యోతి )** మండలంలోని దండుపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద చలివేంద్రంలో త్రాగడానికి నీళ్ల లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి పక్కనే చలివేంద్రం ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రజలకు దహర్తి తీర్చలేకపోతున్నారు. శుక్రవారం చలివేంద్రంలో చూడగా కుండలు దర్శనమిస్తున్నాయి. ప్రజలకు దాహర్తి తీర్చాలేక చలివేంద్రాన్ని గాలికి వదిలేశారని పలువురు ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి వెంట ఎక్కడ కూడా చలివేంద్రం ఏర్పాటు చేయలేదు. దండుపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రంలో త్రాగునీరు లేదని పలువురు ప్రజలు వాపోతున్నారు. వేసవి కాలం కావడంతో కాస్తని మంచి నీళ్ల త్రాగడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తే ఎంతో పుణ్యం అని ప్రజలు అంటున్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఖేడ్ ఆర్డిఓ



**సిర్గాపూర్ మే 24(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలోని జొన్న కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ రెవెన్యూ డివిజనల్ అధికారి అశోక చక్రవర్తి, తహసీల్దార్ ఉమా శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ జలీల్, శ్రీకాంత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేకల కాపరి అనుమానాస్పద మృతి



**ఝరాసంగం, మే 24( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది. మేకల కాపరి వంశరాజు అంతయ్య వయస్సు 56 సంవత్సరలు అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఝరాసంగం ఎస్సై కె. రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... అంతయ్య నిన్న అనగా బుధవారం ఉదయం మేకల మేపడానికి ఇంటి నుంచి వెళ్లాడు. సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది అంతయ్య కుమారుడు ఆయనకు ఫోన్ చేసినా సమాధానం రాకపోవడంతో గ్రామ శివారు అడవిలో వెతుక్కుంటూ వెళ్లారు. వ్యవసాయ భూమి పక్కన వాగులో చనిపోయి కనిపించాడు అంతయ్య చనిపోయి పడి ఉన్న ప్రదేశంలో 11 కెవి విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయి కరెంట్ షాక్ తో చనిపోయి ఉంటారని మృతుని కుమారుడు అనుమానం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనీ దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపారు.

## మిస్టరీగా మారిన పోచయ్య మృతి

రి పోస్టుమార్టం నిర్వహించిన అధికారులు,,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి;** మిస్టరీగా మారిన పోచయ్య మృతి పలు అనుమానాల మధ్య డెడ్ బాడికి రీపోస్టుమార్టం,శివ్వంపేట మండలం పోతుల బోగూడ గ్రామానికి చెందిన పోచయ్య (55) ఈనెల 8న తన పొలం పక్కన ఉన్న నీటి గుంతలో పడి మృతి చెందాడు,కాగా అతనిది సహజ మరణం కాదని,కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పోచయ్య మృతి మిస్టరీగా మారింది,ఈ విషయం పోలీసు దృష్టి తీసుకుపోవడంతో ఉన్నత అధికారులు స్పందించి శుక్రవారం పోచయ్య మృతదేహన్ని వెలికి తీసి రీ పోస్టుమార్టం నిర్వహించారు,ఎస్సై మహిపాల్ రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస్ చారి, మృతుడి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు, పోలీస్ సంబంధిత అధికారులు ఉన్నారు,

## బ్లడ్ క్యాన్సర్ తో మహిళా మృతి



**సిర్గాపూర్ మే 24(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన చాకలి సాయవ్వ బ్లడ్ క్యాన్సర్ తో శుక్రవారం మృతి చెందింది. ఆమె గత ఆరు నెలల నుండి బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధప డుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే శుక్రవారం పరిస్థితి విషమించడంతి మృతి చెందినట్లు కుటుంబికులు తెలిపారు. ఆమె కుమారుడు అంజనేయులు తెలిపారు. ఆమె మృతి పట్ల గ్రామ పెద్దలు, రజకసంఘం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## సినీ తరహాలో వ్యక్తి కళ్ళల్లో కారం చల్లి కిడ్నాప్



**కల్హేర్ మే 24(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రంలో గురువారం నాడు మల్లొడ్డి వెంకటేశం అనే వ్యక్తిని కళ్ళల్లో కారం చల్లి కిడ్నాప్. కల్హేర్ ఎస్సై వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కల్హేర్ మండల పరిధిలోని క్రిష్ణా పూర్ గ్రామానికి చెందిన మల్లొడ్డి వెంకటేశం పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేసి ఉద్యోగం నుండి తొలగించబడ్డాడు. క్రిష్ణాపూర్ స్వంత గ్రామంలో ఉంటున్నాడు. గురువారం గ్రామానికి చెందిన స్నేహితుడు ఎడ్ల ఆనంద్ తో కలిసి కల్హేర్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి భూ సంబంధిత వివరాలు తెలుసుకున్నాడు. ఆ సమయంలో కార్యాలయ ఆవరణలో ఉన్న వెంకటేశం వద్దకు ఒక మహిళ, ఆమెతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు వచ్చి మాట్లాడాలని చెప్పి వారితో పాటు తీసుకెళ్లారు. వెంకటేశం, ఆనంద్ మోటర్ సైకిల్ పై సమీపంలో ఉన్న నల్లవాగు మహారాజ్ బ్రిడ్జ్ వద్దకు వెళ్ళగానే కామారెడ్డి జిల్లా పిట్లం వైపు నుంచి తుఫాన్ వాహనంలో ఆరేడుగురు వ్యక్తులు వచ్చి వెంకటేశం కళ్ళల్లో కారం చల్లి దాడి చేశారు. ఆయన వెంట ఉన్న ఆనంద్ కు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని బెదిరించారు. అనంతరం అదే వాహనంలో వెంకటేశంను కిడ్నాప్ చేశారు. ఈ విషయాన్ని ఆనంద్ క్రిష్ణాపూర్ గ్రామస్తులకు తెలుపగా వారు కల్హేర్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కల్హేర్ ఎస్సై వెంకటేశం కిడ్నాప్ జరిగిన ప్రదేశాన్ని వెళ్లి పరిశీలించారు. కంగ్టి సీఐ చంద్రశేఖర్ రెడ్డిని సమాచారం అందించడంతో ఆయన కూడా కల్హేర్ చేరుకున్నారు. కామారెడ్డి జిల్లా పిట్లం 161వ జాతీయ రహదారి సీసీ కెమెరాలను పరిశీలించారు. కిడ్నాపర్ల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇదిలా ఉండగా కిడ్నాప్ అయినా వెంకటేశం అక్క,ఆమె కొడుకు ఈ కిడ్నాప్ లో పాలు పంచుకున్నట్లు తెలిసింది. ఇదివరకు వారి మధ్య గొడవలు జరగడం, పోలీసుల సమక్షంలో పంచాయితీలు జరిగినట్లు తెలిసింది. ఆస్థి తగాదాలు కూడా ఉండడంతో ఆ కోణంలో వెంకటేశంను భయపెట్టడానికి కిడ్నాప్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.

## స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి కావాలి



* అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై
* సంబంధిత అధికారులతో సమీక్ష
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రజాజ్యోతి , మే 24:** వేసవి సెలవులు ముగిసి స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సంబంధిత అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ D.E,A.E లతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల ఆయా స్కూల్ లలో తరగతి గదులు, మరుగు దొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగు దొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. పంచాయతీరాజ్ ఈఈ నర్సింలు, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాసులు, మెప్మా పీడీ ఇందిర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భునిలా సమేత రంగనాథ స్వామి

## బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం





* నేటి సాయంత్రం నుండి 31-05-24 వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

**అందోల్, మే24 (ప్రజాజ్యోతి):** అందోల్ గ్రామంలో ప్రతి ఏటా జరిగే భునిలా సమేత రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినవి. 25వ తేదీ శనివారం సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, విశ్వక్ సేన ఆరాధన, పుణ్యా వచనం తో ప్రారంభమై 31 న నూతన రథోత్సవంతో రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయి. 26న యాగశాల ప్రవేశము అఖండ దీపారాధన మూర్తి కుంభ స్థాపన, 27న అష్టోత్తర కలాశాభిషేకం మంగళ స్నానాలు ఎదుర్కోలు ఉత్సవము, 28న శ్రీ భునీలా రంగనాథ స్వామి మరియు ఉత్సవ విగ్రహాలైన రుక్మిణి-సత్యభామ సమేత చతుర్భుజ మురళీకృష్ణుల తిరు కళ్యాణ మహోత్సవ వేడుక, 30న పూర్ణాహుతి దేవతా ఉద్వాసన ద్వజారోహనం భక్తులకు మహదాశీర్వచనం, 31న సాయంత్రం 4గంటలకు నూతన రథోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి.

### రంగనాథ ఆలయ విశిష్టత

కల్పగూరు వాస్తవ్యులైన శౌర్య రామినీయుడు రెడ్డి రాజుల కాలంలో శ్రీరంగంలో కొలువదీరిన తమ కుల దైవమైన రంగనాథ స్వామిని దర్శించుకొని, ఇటువంటి దేవాలయాన్ని తమ రాజ్యంలో స్థాపించాలనే సంకల్పంతో సాలగ్రామ శిలతో శ్రీరంగంలోని శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి విగ్రహాలను చేయించి ఆండాలు పురం (ప్రస్తుత అందోల్) లో 1416 వ సంవత్సరంలో ఆలయాన్ని నిర్మింపజేసి, శత్రుదుర్భేద్యమైన కోటలను నిర్మించి తన రాజ్యపాలనను కల్పగూరు నుంచి అందోలునకు మార్చుకొని రాజ్యపాలన సాగించాడు శౌర్యరామినీయుడు. తురుష్కుల దండయాత్రలో ఆలయ బయటి భాగం కొంత ద్వంసం కాగా రాయబాగిన్ రాణి శంకరమ్మ కాలంలో ఆలయం పునర్నిర్మించబడింది. అందోలులో 200సంవత్సరాల క్రితం నిలిచిపోయిన రతోత్సవ కార్యక్రమం మంత్రి దామోదర దంపతుల సహకారంతో ఈ సారి నూతన రథోత్సవ కార్యక్రమం జరుగుతుంది.

### చెక్కు చెదరని చెక్క రథం

ఈ నెల 31న నిర్వహించే నూతన రతోత్సవ వేడుక కోసం తయారు చేసిన ఈ రథాన్ని పూర్తిగా కలపతో తయారు చేసారు. మంత్రి దామోదర దంపతుల ఆర్థిక సహకారంతో ఈ రథాన్ని తయారు చేయించారు. ఈ నూతన చెక్క రథాన్ని తయారు చేసిన విశ్వకర్మ బాలబ్రహ్మాచారి రథ విషేశాలు తెలియజేస్తూ... రథాన్ని 25అడుగుల ఎత్తు, 8అడుగుల వెడల్పుతో వీదుల్లో తిప్పడానికి అనువుగా స్టీరింగ్ సిస్టంలో తయారు చేసినట్లు తెలిపారు. పెద్ద దినుష కర్రతో ఈ చెక్క రథాన్ని తయారు చేసామని, ఈ పెద్ద దినుష కర్ర 300 సంవత్సరాలు చెక్కు చెదరకుండా ఉంటుందని రథానికి జయ విజయులు, ఆంజనేయ స్వామి, గరుత్మంతుడు, అష్టలక్ష్మి, నారదుడు, రథానికి ముందుబాగంలో గజ కేసరుల బొమ్మలను చెక్కినట్లు తెలిపారు.

### సంతాన సాఫల్యంగా గరుడ ప్రసాధం

ప్రతీ సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాల సంధర్భంగా సంతాన సాఫల్యం కొరకు ఆలయంలో భక్తులకు అందించే గరుడ ప్రసాధం ఎంతో ప్రాచుర్యం పొందినదని, వివిధ జిల్లాల నుండి గరుడ ప్రసాధం కొరకు భక్తులు ఇక్కడికి వస్తుంటారని తెలిపారు. సంతానం కోరుకునే వారు 26-05-24 రోజున ఉదయం 10గంటలకు ఆలయంలో అందజేసే గరుడ ప్రసాదాన్ని పొందడానికి దంపతులు ఇరువురు సాంప్రదాయ దుస్తులలో ఆలయానికి చేరుకొని ప్రసాధం పొందాలని శ్యామ్ నాథ శర్మ ఆలయ ప్రధాన పూజారి సూచించారు.



## అట్టహాసంగా క్రికెట్ పోటీ ప్రారంభం

**పాపన్నపేట,మే 24(ప్రజాజ్యోతి ):** క్రికెట్ క్రీడా పోటీ తొలిరోజు శుక్రవారం అట్టహసంగా ప్రారంభమైంది.వి వరాలలోకి వెళితే..గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ దుర్గాగౌడ్,రాజుగౌడ్,చిన్నన్న జనార్దన్ స్మారకార్థం వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే క్రికెట్ టౌర్నమెంట్ కు ఏర్పాట్లు చేశారు.ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..వారు తమ నుండి దూరమైనా వాళ్ళ జ్ఞాపకాలు దూరం కావని,వాళ్ళ స్నేహం కలకాలం గుర్తుంటుందని అన్నారు.శని,ఆదివారం కూడా క్రీడా పోటీ కొనసాగుతుందని యువజన సంఘము సభ్యులు తెలిపారు.

## ప్రాణం తీసిన ఈత సరదా

* పెళ్లింట విషాదం
* మంజీరాలో ఈతకు వెళ్లి ఒకరు మృత్యువాత



**పాపన్నపేట,మే 24(ప్రజాజ్యోతి):** పెళ్లి ఇంట సరదాగా గడుపు తున్న తరుణంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నా యి. గ్రామ శివారులో ఉన్న మంజీరాలో సరదాగా ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. .రామతీర్థం గ్రామానికి చెందిన నల్లోల్ల గంగయ్య-నిర్మలమ్మ కుమారుడైన మోష వివాహం గత బుధవారం జరిగింది.ఇట్టి వివాహానికి దగ్గరి బంధువైన జయపురం గ్రామానికి చెందిన బజారు కృష్ణ(34)అలియాస్ కిష్టయ్య కుటుంబ సభ్యులతో కలిసి వివాహానికి నాలుగు రోజుల ముందు చేరుకున్నాడు. మూడు రోజులపాటు వివాహ వేడుకలో సరదాగా గడిపారు. శుక్రవారం ఉదయం బంధువులతో కలిసి గ్రామ శివారులో ఉన్న మంజీరాలో ఈతకు వెళ్లారు.సరదాగా అందరూ కలిసి ఈత కొడుతున్న సమయంలో బజారు కృష్ణ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు.ఇట్టి విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు.మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య మమత, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.కృష్ణ హైదరాబాద్ లో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ నరేష్ తెలిపారు.

## విత్తనాలు కొనుగోలులో రైతులు అవగాహన కలిగి ఉండాలి

-ఏవో ఎం రాధ.

**ముదిగొండ మే 24(ప్రజా జ్యోతి)**వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులకు సరైన అవగాహన కలిగి ఉండాలని ఏవో మందుల రాధ అన్నారు. మండలంలోని వెంకటాపురం,మేడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయలలో శుక్రవారం పంటల సాగు విత్తనాలు కొను గోలుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతుల నష్టపోవద్దన్నారు.విత్తనాలు కొనుగోలు విషయంలో అవగాహన ఉంటే,భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చునని రైతులకు ఆమె సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదన్నారు.బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్టీ పత్తి విత్తనాలకు జిఈఏసి అనుమతి లేనందున,ఈరకం విత్తనాలను కొనడం,అమ్మడం,సాగు చేయడం నేరమన్నారు.పురుగుమందుల దుకాణదారుల అడ్రస్ పేరు, సీడ్ లైసెన్స్ నంబరు,జిఎస్టి నంబరు ఉన్న వారి వద్దనే విత్తనాలను కొనుగోలు చేసి విధిగా రసీదును పొందాలన్నారు.

# చిన్నపిల్లలకు ప్రమాదంలో ఉన్న నీటి తొట్టి

-ఎత్తుగా ఉండవలసిన నీటి తొట్టి నేలమట్టం కట్టడంతో మురికిగా మారుతున్న నీళ్లు.
-బోర్ లో ఉండే వాటర్ కొందరికి పరిమితం కాకుండా అందరికందేలా చర్యలు తీసుకోవాలి...?
-గ్రామ అభివృద్ధిలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు.

నవాబుపేట్ మే 24 (ప్రజా జ్యోతి) నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామం నీటి నిల్వ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ నీటి తొట్టి ద్వారా చిన్న పిల్లలకు దోమలు ఇండ్లలోకి రాత్రి సమయంలో వస్తున్నాయని తెలిపారు. అలాగే ఈ నీటి తొట్టి చుట్టుముట్టు ఉన్న గృహాలలో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని





ప్రమాదకరంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. ఈ నీటి తొట్టిలో బోరు వాటర్ కాకుండా వర్షం నీరు నిల్వ ఉండడంతో మురికిగా మారిన నీటి ద్వారా అనేక రకాల కాలనీవాసులు తెలిపారు. బోర్ లో ఉన్న నీరు నీటితోట్టిలోకి రాకుండా బోర్ లో ఉన్న పైపు తోటే ఎవరి ఇష్టానుసారంగా వాళ్ళు బోరు నీటిని వాడుకోవడం జరుగుతుందన్న రు. బోరులో ఉన్న నీరు తొట్టిలోకి ప్రవేశింపజేసి ఆ తొట్టిలో నుంచి అనేకులు ఉపయోగించుకునే విధముగా అధికారులు ఏర్పాటు చేయాలి కానీ ఆ తొట్టి వైపు కూడా ఎవరు మళ్లీ చూడడం లేదంటున్నారు. ఆ తోటి లో ఉన్న నీరు అందులో చెత్త చెదారం పడటంతో మురికిగా మారిన ఆ నీటి ద్వారా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని గ్రామస్తులు తెలిపారు. గ్రామపంచాయతీ అధికారి ప్రతిరోజు గ్రామానికి వచ్చి గ్రామంలో ఉన్న అభివృద్ధిని ఏం చేయలేని ఆలోచన చేసి ఎల్లవేళలా గ్రామానికి అందుబాటులో ఉండటానికి కానీ ఈ నీటితోటి గురించి ఎవరు పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ నీటి తొట్టి నేలమట్టం ఉండడంతో చిన్నపిల్లలు ఆడుకుంటూ ఆ నీటిలో పడి జరగరాని ప్రమాదం జరిగేతే ఏం చేయాలి అని గ్రామస్థులు వాపోతున్నారు ఇది వరకు చాలా సార్లు ఫిర్యాదు చేసిన గాని అధికారులు ప్రజా ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఈ నీటి తొట్టిని నేలమట్టం కాకుండా ఇంకొంచెం పైకి లేపి ఆ నీటితోటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ చిన్న పిల్లలు అటువైపు వెళ్లిన వారికి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ బోరు ద్వారా వచ్చే నీరు మురికి కాల్వ లో ప్రవేశించే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామ అధికారి ద్వారా ఆ నీటితోటి సరిచేసి నీటి తొట్టిలో నీరు పరిశుభ్రంగా ఉండే విధంగా అలాగే బోరు వాటర్ అటు ఇటు తీసుకుపోకుండా ఒకే చోట ఆ తొట్లో ప్రవేశించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాటా పోటీగా ఇసుక వేలం పాట

-ఒక్కో ట్రాక్టర్ కు రూ 2425 రూపాయలు
-ప్రభుత్వానికి రూ. 2,44,925 ఆదాయం
-వేలం పాటలో 101ట్రాక్టర్ల ఇసుకను కైవసం చేసుకున్న గోపాల్ రెడ్డి

తాండూరు మే 24 ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ శివారులోని చెన్గేష్ పూర్ రోడ్డు మార్గంలో అక్రమంగా నిలువచేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఇట్టి ఇసుకను శుక్రవారం రోజు ప్రభుత్వ అనుమతితో





తాండూరు తహసీల్దార్ తారసింగ్, కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి సమక్షంలో వేలం పాట నిర్వహించగా ప్రభుత్వానికి రూ 2లక్షల 44 వేల ,925 రూపాయలు ఆదాయం చేకూరినట్లు తహసీల్దార్ తారసింగ్ వెల్లడించారు . వివరాల్లోకి వెళితే తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామ సమీపంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా 101 ట్రాక్టర్ల ఇసుక డంప్ చేసినట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు ఇసుకను సీజ్ చేసిన విషయం అందరికి తెలిసిందే. పత్రిక ప్రకటనతో పాటు ప్రత్యేక జీవోను జారీ చేసిన అధికారులు సీజ్ ఇసుకను శుక్రవారం రోజు తాండూరు తహసీల్దార్ తారసింగ్ పోలీసు భద్రత మధ్య వేలం పాట నిర్వహించగా ప్రభుత్వానికి రూ 2లక్షల,44వేల 925 రూపాయలు ఆదాయం చేకూరినట్లు పేర్కొన్నారు .

ఈ వేలంపాటలో పలువురు పాల్గొనగా 101 ట్రాక్టర్ల ఇసుకను రూ 2లక్షల ,44వేల 925 రూపాయలకు తాండూర్ పట్టణానికి చెందిన గోపాల్ రెడ్డి అనే వ్యక్తి కైవసం చేస్తుకున్నాడు . ప్రభుత్వ ద్వారా నిర్వహించిన వేలంపాటలో ఒక్కో ట్రాక్టర్ ఇసుకకు రూ 2,425 రూపాయల చొప్పున 101 ట్రాక్టర్ల ఇసుకను వేలం పాటలో దక్కించుకోవడంతో ప్రభుత్వానికి రూ 2లక్షల 44వేల 925 రూపాయలు ఆదాయం వచ్చిందని తహసిల్దార్ తారా సింగ్ వెల్లడించారు . ఈ వేలం పాటలో ఏ విధమైన సంఘటనలు చోటుచేసుకుండా భద్రత పరంగా కరన్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి ఏర్పాట్లు చేశారు. అలాగే ఈ వేలం పాటలో ఆర్. ఐ.బాల్రాజ్, వెలపటలో పాల్గొన్న పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## పిఎం స్క్రూ ఎయిర్ కంప్రెషర్ విడుదల చేసిన ఎల్గి

హైదరాబాద్, మే 24 (ప్రజా జ్యోతి) : ప్రపంచంలోని ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటైన ఎల్గి ఎక్విప్‌మెంట్స్ తమ ఈజీ సిరీస్ శ్రేణికి అప్‌గ్రేడ్ చేస్తూ ఈజీ పిఎం(పర్మనెంట్ మాగ్నెట్) ఆయిల్-లూబ్రికేటెడ్ స్క్రూ ఎయిర్




కంప్రెషర్‌లు పరిచయం చేస్తున్నట్లు ఎల్గి ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్ భవేష్ కరియా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇవి 11-45 కిలో వాట్స్ నుండి అందుబాటులో ఉంటాయని తెలిపారు. అత్యాధునిక ఈగజి పిఎం 15 శాతం వరకు మెరుగైన సామర్థ్య లాభాలను అందించడంతో పాటు పాటుగా మెరుగైన ఎఫ్ఏడీ లేదా ప్రతి కస్టమర్‌కు 16 శాతం ఉచిత ఎయిర్ డెలివరీ అందిస్తుందన్నారు. 80 శాతం లోడ్ సామర్థ్యం కంటే తక్కువ పనిచేసే అనేక కంప్రెసర్‌ల మాదిరిగా కాకుండా 100 శాతం లోడ్ పరిస్థితులలో కూడా వివిధ లోడ్ సామర్థ్యాలలో సాటిలేని జీవిత చక్ర విలువను అందించే అత్యుత్తమ పనితీరు, శక్తి సామర్థ్యాన్ని అందించడానికి ఈజి పిఎం సిరీస్ రూపొందించ బడిందన్నారు. ఈజి పిఎం సిరీస్ వినియోగదారులకు శక్తి వినియోగాన్ని తగ్గించడానికి, దాని ఫలితంగా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి రూపొందించబడిన తెలివైన ఫీచర్ల శ్రేణిని అందిస్తుందన్నారు.

## జూన్ 6 నుండీ 8 వరకు జరిగే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ కు ముఖ్య మంత్రి రేవంత్ కు ఆహ్వానం

కూకట్ పల్లి, మే 23 (ప్రజా జ్యోతి) : నేషనల్ త్రోబాల్ సీనియర్ 47వ ఛాంపియన్ షిప్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వేవంత్ రెడ్డిని శుక్రవారం రేవంత్ రెడ్డి నివాసంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హైదరాబాద్ హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ కి ఆహ్వాన పత్రం అందచేసి, భారతదేశంలోని 25 రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ను రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.



## ఫిర్యాదు చేయడానికి వస్తే దాడి చేస్తారా!

-కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి కి ఫిర్యాదు
-ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు తూట్లు
-ప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాల మండిపాటు

తాండూర్ మే 23 ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ విద్యార్థి సంఘం నాయకుడి పై పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ రెచ్చిపోయాడు. వివరలోకి వెళితే పట్టణంలో కొనసాగుతున్న ఓ ప్రైవేట్ టివిఎస్ ఫైనాన్స్ సంస్థ లో పిడిఎస్యు విద్యార్థి సంఘ నాయకుడు శ్రీనివాస్ తీసుకున్న లోన్ విషయంలో తనకు న్యాయం జరుగలేదని చెల్లించిన కిస్తులను సైతం చెల్లించ లేదంటూ తనపై ఒత్తిడి చేస్తూ టార్చర్ చేస్తున్నారంటూ ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బిడ్డ తీస్తే ఇంకా నాయకుడు శ్రీనివాసపై అకారణంగా దాడి చేశారని తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి కలిసిన విద్యార్థి సంఘాల నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. గురువారం సాయంత్రం పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ స్థానిక తాండూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వస్తే అకారణంగా బూతులు తిడుతూ , ఫిర్యాదు రాయనీయకుండా అడ్డుపడి పోలీస్ స్టేషన్లోకి తీసుకెళ్లిన కానిస్టేబుల్ సత్తార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ వ్యవస్థలో తీసుకొచ్చిన ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇలాంటి వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, తెలంగాణ జన సమితి నాయకులు, కౌన్సిలర్ సోమశేఖర్ ,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, పి ఓ డబ్ల్యు జిల్లా



నాయకులు గీతా మహేందర్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మహేందర్,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, స్వేరో జిల్లా ఉపాధ్యక్షుడు శివ, తెలంగాణ ప్రైవేటు లెక్చరర్ ఫోరం అధ్యక్షుడు పర్యాద రామకృష్ణ, విద్యార్థి ,నిరుద్యోగ జేఏసీ ఇంచార్జ్ అశోక్ , ప్రైవేటు మరియు జేఏసీ , ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సంజయ్ గౌడ్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప, తదితరులు ఉన్నారు.

## పేదల పక్షాన పోరాటం చేసిన యోధుడు...పేదల నేత మహేష్ కుమార్ గౌడ్

పేదలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే
అన్ని వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయే
కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి బొకే అందజేసి మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని పేదల పెన్నిధి అయిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో కీలక పదవి లో ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో కి తీసుకువచ్చిన ముఖ్యుల్లో మహేష్ కుమార్ గౌడ్ ఒకరు అని చెప్పక తప్పదు అన్నారు. పేదల పక్షాన నిలిచి ఉండే పార్టీ కాంగ్రెస్ అయితే దేశంలో దారిద్య నిర్మూలనకు కృషి చేసిన రాజకీయ పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే మహేష్



కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో అబ్దుల్ బాకీ, ప్రభాకర్ రెడ్డి నగర్ అధ్యక్షులు సంజీవరావు, కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షరాలురేష్మ, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ పొన్నం రజిత, అరవింద, నితీష్ కుమార్ గౌడ్, అక్బర్ భాయ్, అల్లావుద్దీన్, టిల్లు, మధు మొయిస్, డా. విజయ భవాని, మధు, కలాం, దుర్గా ప్రసాద్, మహేష్, నిశ్చల్, శ్రీకాంత్, సుదర్శన్, నమ్రత, ప్రసన్న, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరకే ప్రత్తి విత్తనాలు విక్రయించాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

వికారాబాద్ ప్రతినిధి, మే 24(ప్రజా జ్యోతి): ప్రత్తి విత్తనాలను భారత ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరకే విక్రయించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోపాల్ తెలిపారు. ఎలాంటి కంపెనీలైన విత్తనాలైన నిర్దేశించిన కంటే ఎక్కువగా విక్రయించరాదని అన్నారు. విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ, విడిగా, గుర్తింపు పొందని ప్రత్తి విత్తనాలను విక్రయించరాదని ఆయన అన్నారు. ప్రత్తి విత్తన సంచి మీద జిఈఏసి సంఖ్య లేనివి ఎట్టి పరిస్థితులలో విక్రయించరాదన్నారు. విత్తనాల కృత్రిమ కొరత సృష్టించరాదని, క్రయ విక్రయాలను ఎప్పటికప్పుడు దస్త్రాలలో నమోదు చేయాలని ఆయన తెలిపారు. స్టాక్ బోర్డు పై ఎప్పటికప్పుడు



నిలువ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకలను అతిక్రమిస్తే వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందాని ఆయన హెచ్చరించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్తి విత్తనాల గరిష్ట ధర బిజి -1కి 635 రూపాయలు, బిజి 2 కి 864 రూపాయలుగా నిర్ధారించడం జరిగిందని ఆయన అన్నారు. రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన ప్రత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని లేబుల్ సంఖ్య, లాట్ సంఖ్య, కాలపరిమితి తేదీతో పాటు జిఇఏసి సంఖ్య వంటి వివరములతో ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్ లను మాత్రమే అధీకృత విత్తన డీలర్ వద్ద విత్తనాలను కొనాలని ఆయన సూచించారు. విత్తనాలు కొన్న పిదప రశీదును పొందాలని, పంట కాలం పూర్తి అయ్యేంతవరకు రసీదును జాగ్రత్త పరిచాలని ఆయన రైతులకు సూచించారు. సూచించడమైంది. ప్రత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతుల దృష్టికి వస్తే నేరుగా దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి పిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలోని విత్తన షాప్ డీలర్లు అందరు తప్పనిసరిగా రైతులకు అమ్మిన వివరములు రైతు వారిగా రిజిస్టర్ లో పొందుపరచాలని, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు తప్పనిసరిగా రిజిస్టర్ లను తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలను, లూజ్ ప్రత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే మండల వ్యవసాయ అధికారులకు పిర్యాదు ఫిర్యాదు చేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల వద్ద ఉన్న నిల్వను స్వాదీనం చేసుకోవడంతో పాటు, వారిపై పి.డి యాక్ట్ కింద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజా జ్యోతి ఎఫెక్ట్..

ప్రజా జ్యోతి వార్తకి స్పందించిన విద్యుత్ అధికారులు

మొయినాబాద్ మే 24 (ప్రజా జ్యోతి) గత కొన్ని రోజులుగా విద్యుత్ సమస్య ఉండగా స్పందించిన విద్యుత్ అధికారులు. మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి లో శుక్రవారం ప్రజాజ్యోతి దినపత్రికలోని ప్రచురించిన వార్తపై మొయినాబాద్ మండల్ .ఏ ఈ. రాకేష్ బాబు. సి ఎల్. నర్సింగ్ రావు. తనతో పాటు 3 పని వాళ్ళతో. ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎర్తింగ్ సరిగ్గా లేకపోవడంతో పాత ఎర్తింగ్ పట్టిలు తీసి వాటి జాగాలో




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
24 May 2024 - Page 6

గత కొన్ని రోజులుగా యెన్కెపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలు

మైసమ్మ గుడి వెనకాల 100 ఇండ్లకి విద్యుత్
- సమస్యలో వోల్టేజ్ అసలే వేసవి కాలం ఉక్క బోధతో ఉక్కిరిబిక్కిరవుతున్న జనం

మొయినాబాద్ మే 23 (ప్రజా జ్యోతి) అసలే వేసవి కాలం. ఉక్క బోత ఉబ్బరింపులతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతుంటే దానికి తోడుగా కరెంటు పోతుంటే పరిస్థితి ఏమిటి ? లో వోల్టేజ్ ఇలా వస్తుంది అలా పోతుంది. దీనితో నరకయాత్రంగా ఉందని జనాలు వాపోతున్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి [illegible]

గ్రామంలో లో వోల్టేజ్ కారణంగా ఇండ్లల్లో విద్యుత్ పరికరాలు కాలిపోతున్న విద్యుత్ అధికారులకు పట్టడం లేదు. గత కొన్ని రోజులుగా ఈ సమస్య మరింత ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత కరెంటు కోతల ఇబ్బందులు మరింతగా ఎక్కువయ్యాయి. యెన్కెపల్లి గ్రామానికి చెందిన సి ఎల్ నర్సింగ్ రావు. వచ్చి చేసిన ప్రయోజనం లేకపోయింది. ఈ సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు విద్యుత్ అధికారులు [illegible]

కొత్తవి అమర్చారు. అలాగే విద్యుత్ స్తంభాలపై ఉన్న న్యూటన్ కనెక్షన్లను. లూస్ గా ఉండడంతో సంబంధం పై ఎక్కి వాటిని గట్టిగా బిగించి సమస్యను పరిష్కరించారు. మొయినాబాద్ ఏఈ ప్రత్యేక ధన్యవాదాలు.

## సాయి నాథాపురంలో 'బోరు సీజ్' చేసిన మండలాధికారులు

ఆరున్నర అంగుళాల బోర్లకు అనుమతి లేదు

అక్రమంగా బోర్లు వేస్తే చర్యలు తప్పవు:

తహశీల్దార్ సీతారాం మూర్తి

మౌలాలి, మే24, (ప్రజా జ్యోతి): మల్కాజిగిరి మండల పరిధిలో ఆరు న్నర అంగుళాల పవర్ బోర్ల




నిర్మాణానికి అనుమ తి లేదని, నిబంధనలను అతిక్ర మించి ఎవరైనా పవర్ బోరు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి మండల తహశీల్దార్ సీతారాం మూర్తి హెచ్చరించారు. శుక్రవారం మౌలాలి డివిజన్ లోని సాయి నాథాపురంలో ఓ వ్యక్తి అనుమతి లేకుండా వేస్తు న్న ఆరున్నర అంగుళాల పవర్ బోరును సీజ్ చేశా రు. ఈ సందర్భంగా తహ శీల్దార్ మాట్లాడుతూ.. తమ అనుమతి లేకుండా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఆరున్నర అంగుళాల పవర్ బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశా రు. సాయినాథాపురంలో ఓ వ్యక్తి గురువారం ఉద యం నుండి తన స్థలం లో అనుమతి లేకుండా ఆరున్నర అంగుళాల కమర్షియల్ బోరు బావి నిర్మాణ పనులు చేపట్టా డని తెలిపారు. సమాచా రం రావడంతో, తమ సిబ్బంది వెళ్లి, దానిని పరి శీలించి సీజ్ చేశారని చెప్పారు. ఎటువంటి భద్రతా చర్యలు తీసుకో కుండా రెండు రోజులుగా బోరు నిర్మాణ పనులు చేపట్టాడని తెలిపారు. దీంతో పరిసర ప్రాంతాల లో నివాసితులు దుమ్ము, ధూళితో ఉక్కిరి బిక్కిరి అయ్యారని చెప్పారు. స్థానికులు నుంచి ఫిర్యా దు రావడంతో తన ఆదే శాల మేరకు గిర్దావర్ శ్రీశైలం సంఘటన స్థలాని కి వెళ్లి, అక్రమంగా వేస్తు న్న ఆరున్నర అంగుళాల బోర్ వెల్ ను సీజ్ చేశా రని చెప్పారు. ఎవ రైనా పవర్ బోరు వేసే ముందు తమ అనుమతి తీసుకో వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించి అక్ర మంగా బోర్లు వేస్తే, సదరు బోరు బండిని సీజ్ చేసి, చట్ట పరమైన చర్యలు తీసు కుంటామని తహశీల్దార్ సీతారాంమూర్తి హెచ్చరిం చారు.

# గ్రామాల సమస్యల పరిష్కరించండి

– రామగుండం కార్పొరేషన్ కమిషనర్‌కు కాంగ్రెస్ పార్టీ వినతి



**గోదావరిఖని, మే 24 (ప్రజా జ్యోతి)** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎలకలపల్లి గేట్ వీర్లపల్లి, లక్ష్మీపురం, చైతన్యపురి కాలనీ తదితర ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పార్టీ అధికార ప్రతినిధి కందుల సతీష్,పార్టీ ఎస్ ఎస్ సి ఎల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కన్నూరి శంకర్ రామగుండం కార్పొరేషన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మురికి కాలువల మట్టిని తొలగించే హెడ్ లైన్స్ లో వీధి దీపాల మరమ్మత్తు స్పెషల్ డ్రైవ్ డ్రైనేజ్ పూడికలు తొలగించాలని కోరారు. డివిజన్ లో సైడ్ డ్రైనేజీలు పూడికతో నిండిపోయాయని ,డివిజన్ లోని చాలా డ్రైనేజీలు దుర్గంధం వ్యాప్తి చెందుతున్నాయని వాపోయారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ డ్రైనేజీల్లో పూడిక తీయాలని గతంలో పలు మార్లు కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. ఈ ప్రాంతంలో కార్పొరేషన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపడితేనే ఈ డ్రైనేజీలు శుభ్రమయ్యే పరిస్థితి ఉందని, డివిజన్ పరిధిలో వీధి దీపాలు సరిగా వెలగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి అయ్యిందంటే చాలా ప్రాంతాలు చీకటి మారుతున్నాయని ,పాములు, విష పురుగులతో డివిజన్ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి వెంటనే 14వ డివిజన్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఖని యువకుడు తెరంగేట్రం

– రాజు యాదవ్ సినిమాలో సెకండ్ హీరోగా ప్రశాంత్



**గోదావరిఖని, మే 24 (ప్రజా జ్యోతి)** గోదావరిఖనికి చెందిన నామని ప్రశాంత్ (ఉత్తర ప్రశాంత్) తెరంగేట్రం చేశారు. సినిమాలలో నటించాలన్న తన కలను సహకారం తీసుకున్నాడు. రాజుయాదవ్ అనే సినిమా లో రెండవ హీరోగా నటించాడు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ సినిమా విడుదల స్థానిక రాజేష్ థియేటర్ లో రాజు యాదవ్ సినిమా రిలీజ్ సందర్భంగా ప్రశాంత్ మిత్ర బృందం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. టాకీస్ లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణాల మౌనిక రాజు పలువురుతో కలిసి సినిమాను వీక్షించారు. గోదావరిఖని ముద్దు బిడ్డ నామని ప్రశాంత్ (ఉత్తర ప్రశాంత్) నటించిన సినిమాని విజయవంతం చేసి మన గోదావరిఖని ముద్దు బిడ్డను ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సాయి కుమార్ సీనియర్ రిపోర్టర్ గాంధీ, లక్ష్మి నగర్ వ్యాపారవేత్త నామని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ 7వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు బాదం వసంత, లక్ష్మి నగర్ యూత్ లీడర్ సుధీర్ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో అక్రమ దందాలతో రెచ్చిపోతున్న మాఫియా

- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొంత కడుపు నింపుకుంటున్న అక్రమ వ్యాపారులు
- ప్రభుత్వ ఆఫీసుల ముందు నుండే అక్రమ ఇసుక మట్టి రవాణా
- అధికారుల నిర్లక్ష్యమా ప్రజా ప్రతినిధుల ఒత్తిడా !



**సుల్తానాబాద్ మే 24 (ప్రజా జ్యోతి)** మండలంలో అక్రమ మట్టి, ఇసుక రవాణా కు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధుల అండదండలతో నిత్యం అక్రమ మట్టి, ఇసుక రవాణా కొనసాగుతుంది. అధికారులు పట్టుకున్న, నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల ఫోన్ కాల్ రాగానే అన్ని సర్దుకుంటాయి. ఇది సుల్తానాబాద్ మండల అక్రమ మట్టి, ఇసుక వ్యాపారుల తీరు. ఆ ప్రజా ప్రతినిధి అండదండలతో ఎంత చేసిన అధికారులు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఎందుకంటే ఆ ప్రజా ప్రతినిధి ఫోన్ కాల్ అంతా బలమైనది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వారు ఎలాంటి రాయల్టీ ప్రభుత్వానికి చెల్లించకుండానే తమకు ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ భూములతో పాటు, తమకు నచ్చిన భూములలో మట్టిని తోడేస్తూ ఉంటారు. ఇటుక బట్టీల వ్యాపారులు చెరువుల నుండి నల్ల మట్టిని ఇష్టారాజ్యంగా ఇతర ప్రాంతాల నుండి తరలిస్తున్న సదరు నియోజకవర్గ ప్రజా ప్రతినిధి చూచి చూడనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు పట్టుకున్నట్లే పట్టుకొని జరిమానా వేసి వదిలివేసేమని చేతులు దులుపుకుంటున్నారు ఇది సుల్తానాబాద్ మండలంలో జరుగుతున్న మాఫియా ఆగడాలు. అంతేకాకుండా ఇదే మండలంలో కాంట్రాక్టర్లు సైతం తమకు ఇసుక మట్టి కావాలంటే ఆ ప్రజాప్రతినిధి అండదండలతో ఏదైనా చేస్తారు. ఇలా సుల్తానాబాద్ మండలంలో అవినీతి అక్రమార్కుల చేతిలో బందీ అయింది. ఇకపోతే మట్టి అక్రమ వ్యాపారులు ఇంటి నిర్మాణాలతో పాటు, రియల్ ఎస్టేట్ కు కూడా మట్టిని అధిక ధరలకు విక్రయించుకుంటూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అన్న ఆరోపణలు లేకపోలేదు. ఇలా అక్రమ మట్టి ఇసుక వ్యాపారం ద్వారా కోట్లాది రూపాయలు ఆర్జిస్తూ పబ్బం గడుపుకుంటున్నా వారికే సమాజంలో పేరు ఉంటుంది అన్న అపోహలు ఉన్నాయి. ప్రజాస్వామ్య దేశంలో ఇలా అక్రమ వ్యాపారం ద్వారా లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ పబ్బం గడుపుతున్న వారే ఎక్కువ అయ్యారు. ఇప్పటికైనా ప్రజల జీతాలతో ఉద్యోగం చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు తాము ప్రజలకు ఏమి చేస్తున్నామని ఒకసారి ఆత్మ విమర్శన చేసుకొని, ప్రజలకు అవసరం అయ్యే కార్యక్రమాల పట్ల దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఇకనైనా మండలంలో జరుగుతున్న అక్రమ దందాలకు అధికారులు చెక్కు పెట్టెన లేదా వేచి చూడాల్సిందే

# ప్రత్యక్ష పరిశీలన మంచి అనుభవం

– పథకాల అమలపై సంపూర్ణ అవగాహన – కలెక్టర్ అనురాగ్ జయంతి

– జిల్లా పర్యటనకు వచ్చిన ఏఎస్ఓ శిక్షణ అధికారులతో సమావేశం




**రాజన్న సిరిసిల్ల, మే 24, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై పథకాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించడంతో మంచి పని అనుభవం వస్తుందని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్ కు చెందిన ఏఎస్‌ఓలు (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్) శిక్షణలో భాగంగా జిల్లాకు 27 మంది ఈ నెల 20 వ తేదీన రాగా, 24 వ తేదీన వారి పర్యటన ముగింపు సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ, పట్టణ గృహ నిర్మాణ, హైవే రహదారుల, కార్మిక, ఉపాధి కల్పన తదితర శాఖలకు ఎంపికైన ఏఎస్‌ఓలు ఐదు రోజుల్లో గ్రామాల్లో ఏమి పరిశీలించారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలును పరిశీలించడంతో సంపూర్ణ అవగాహన వస్తుందని వివరించారు. విధి నిర్వహణలో ఈ అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలలో ఇక్కడి పండుగలు, పూజలు, జీవన శైలి శిక్షణకు వచ్చిన వారందరికీ ఒక మధురానుభూతిగా నిలిచిపోతుందని కలెక్టర్ వివరించారు. శిక్షణకు వచ్చిన వారు తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి, ముస్తాబాద్ మండలం నామాపూర్, ఎల్లారెడ్డి పేట మండలం బొప్పాపూర్, చందుర్తి మండలం సనుగుల, గంభీరావుపేట మండలం నర్మాలలో గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, వైకుంఠ దామాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అంగన్ వాడీలు, ఎగువ మానేరు, వివిధ పంటల సాగు తీరును నేరుగా పరిశీలించారని జడ్పీ సీఈవో ఉమారాణి తెలిపారు. ఇక్కడ రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు "ఉపాధి" కష్టాలు.. కనీస సౌకర్యాలు కరువు

- పెరిగిన ఉపాధి కూలీ రేటు
- రోజు రోజు పెరుగుతన్న ఉపాధి ఆదరణ
- కూలీలకు ఉచిత పనిముట్లు "కరువు"
- ప్రథమ చికిత్స కిట్స్, టెంట్స్ "కరువు"





**జమ్మికుంట, మే24( ప్రజా జ్యోతి):** గ్రామాల్లో వలసలు తగ్గించి స్థానికంగా పని కల్పించాలనే లక్ష్యంతో గతంలో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2005 ఆగస్టు లో ప్రారంభించారు.. ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి వంద రోజుల పాటు పని కల్పించాలి..కానీ కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పాటై ఐదేళ్ల పదవీ కాలం ముగిసినా.. నేటికీ ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకాలు చేపట్టకపోవడంతో పనులకు వచ్చే కూలీల సంఖ్య పెరగడంలేదని చెబుతున్నారు.. గతంలో ఉపాధి హామీ పనులకు వెళ్లి కొన్ని నెలలుగా వెళ్ళినట్లయితే కేవైసీ కాకపోవడంతో కొంతమంది ఉపాధి హామీ కూలీలకు కూడా సమయానికి పని కల్పించలేకపోతున్నారు...నూతనంగా ఉపాధి హామీ పనులుకు చేరే కూలీలు వారం పనిచేసాక వారికి పని బుక్ వస్తుంది.

**●●● కూలి రేటు పెంపుపై పెదవి విరుపు :**

ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు కేంద్ర ప్రభుత్వం 272 రూపాయల నుండి 300 రూపాయలకు పెంచారు..ఏకంగా 28 రూపాయలు పెంచడంతో గ్రామాల్లో, పల్లెల్లో వ్యవసాయ,వ్యవసాయేతర పనులు వేసవికాలంలో తగ్గుముఖం పట్టడంతో గతంతో పోల్చినట్లయితే ఎక్కువ మంది ఉపాధి హామీ పనులకు వెళుతున్నారు.. నడవడానికి చేతగాని ముసలి వాళ్లు సైతం ఉపాధి హామీ పనులకు పరుగులు తీస్తున్నారు...అయితే కూలీ డబ్బులు మాత్రం చేసిన పనికి కొలతల ప్రకారం వేతనం చెల్లిస్తూండడంతో ఒక్కో కూలీకి రోజుకు 180 రూపాయలు నుంచి 250రూపాయల వరకు మాత్రమే అందుతోంది. కూలీ రేటును 300 రూపాయలకు పెంచినంత మాత్రాన తమకు ఒనగూరేదేమీ ఉండదని కూలీలు పెదవి విరుస్తున్నారు....ఉపాధి హామీకి పెంచిన కూలీ 300 రూపాయలు ఎవరికి పూర్తిగా అందడం లేదని దీనికి తోడు పని జరిగే ప్రదేశానికి ద్విచక్ర వాహనాలపై వెళ్లి రావడానికి పెట్రోల్ చార్జి అవుతుందని, ఉపాధి హామీ పని చేసే ప్రదేశం సుమారు 2 కిలోమీటర్ల నుండి 4 కిలోమీటర్ల దూరం ఉంటుందని ఇది ప్రయాణించడానికి వచ్చిన కూలీ డబ్బులో కొంత ఖర్చవుతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అంతేకాకుండా సాంకేతిక కారణాలవల్ల కొందరికి రెండు మూడు నెలలైనా కూడా చేసిన పనికి డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

**●●● అప్పుడలా.. ఇప్పుడిలా..**

ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలలో కొంతమంది గడ్డపార తో మట్టి తవ్వుతుంటే,మరి కొంతమంది పార,డబ్బాల సహాయంతో పనులు చేస్తారు.. 2007లో కూలీలకు గడ్డపారలు అందించారు. 2001లో గ్రామ పంచాయతీకో టెంటు ఇచ్చారు. 2014లో గ్రూపుకో మెడికల్ కిట్ ఇచ్చారు. ఆ తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి పరికరాలు.. సదుపాయాలూ లేవు. వీటికి బదులు కూలీ సొంతంగా గడ్డపార సమ కూర్చుకుంటే రోజుకు 10రూపాయలు వేతనంలో కలిపేవారు. తాగునీటికి మరో 5రూపాయలు అందించేవారు. అయితే కూలీల వేతనాలు రెండేళ్ల క్రితం నుంచి రాష్ట్రంలో కేంద్ర సర్వర్‌కు అనుసంధానం చేయడంతో అసలు సమస్య మొదలైంది. అప్పటి నుంచి కూలీలకు సదుపాయాలు కల్పించలేకపోగా, వాటికి బదులు ఇచ్చే డబ్బులు కూడా అందించడం లేదు..కొన్ని చోట్ల నేల గట్టిగా ఉండి మట్టి తవ్వడం కష్టమవుతోంది. దీంతో కూలి గిట్టుబాటు కావడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడ్డపారలు, పారలు వంటి పరికరాలను కూలీలే వెంట తెచ్చుకుంటున్నారు. గడ్డపారలకు మొన చేయించాలంటే వారానికి 100రూపాయల వరకు ఖర్చు అవుతోందని, తామే భరించాల్సి వస్తోందని వాపోతున్నారు.

**●● కానరాని ప్రథమ చికిత్స కిట్లు –కనీస సౌకర్యాలు :**

# మీ సేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలి

– తహసీల్దార్లతో కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల, మే 24, (ప్రజాజ్యోతి):** మీ సేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలని తహసీల్దార్లను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ధరణి, మీ సేవ, పెండింగ్ కోర్టు కేసులు, ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. ధరణిలో వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు పరిశీలించి తమ పరిధిలోని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్ల పరిధిలో లేని వాటిని ఆర్డీఓలు, కలెక్టర్ కు ఫార్వర్డ్ చేయాలని సూచించారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు తమ పరిధిలోని కోర్టు కేసులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్లు పరిశీలించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. లారీల కొరత, ఇతర ఇబ్బందులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రైస్ మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్త దితరులు పాల్గొన్నారు.

# రైతులకు బేడీలు వేసిన ఘనత బీఆర్ఎస్ దే

- రైతుల కష్టాలపై ఆ పార్టీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం
- రైతుల సంక్షేమం కోసం ప్రాజెక్టులు నిర్మించిన కాంగ్రెస్
- కమిషన్ల కోసం కక్కుర్తి పడి కాళేశ్వరం నిర్మించిన బిఆర్ఎస్
- ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది
- జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్
- జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి




**కరీంనగర్, మే 24, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రైతన్నలు రుణమాఫీ పంట నష్టం ధాన్యం దోపిడీపై కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ కల్లాల్లో కంటే రోడ్లపైనే ఒడిగాపులు కాశారని, అప్పుడు హరీష్ రావు, కేటీఆర్ మొద్దు నిద్రలో ఉన్నారా అని ప్రశ్నించారు. వారి పాలనలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పోయిలో పడినట్లు అయిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ఆరు నెలలు గడవక ముందే బిఆర్ఎస్ నేతలు రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నెల చట్టాలను వ్యతిరేకించే క్రమంలో చేపట్టిన ఆందోళన వల్ల 925 మంది రైతులు చనిపోయినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు దీరిన సందర్భంలో పండిన ప్రతి గింజను కొనడం జరుగుతుందని మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి చెంగబోతున్నారని ముందే గ్రహించి మతిభ్రమించి బిఆర్ఎస్ నేతలు రైతుల సమస్యల పట్ల రాజకీయం చేస్తున్నారని, ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుంటే ఓర్వలేక బిజెపి, బిఆర్ఎస్ నేతలు అస్పష్టమైన విధానాలతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన సమయంలో దాన్యం కొనుగోలు చేపట్టకుండా గోదాములను ఎత్తివేసి, తూకంలో అవకతవకలు సృష్టించి మిల్లర్ల ద్వారా అందిన దగ్గరికి దోచుకొని ఎరువుల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వకుండా రైతన్నలను ఇబ్బందులు పెట్టింది వాస్తవం కాదా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కమిషన్ల కోసం కక్కుర్తి పడి తన ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మించామని చెప్పుకుంటున్న కాళేశ్వరం పూర్తిగా నిండకుండానే దెబ్బ తినడం వల్ల ఏర్పడిన నీటి కొరతతో నేడు ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. రైతుల పట్ల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ నిర్మించిన భారీ నీటి పారుదల ప్రాజెక్టులు ఎన్ని వరదలు వచ్చినా చెక్కుచెదరలేదని, ఇది కాంగ్రెస్ పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా కొలువుదీరిన మూడు నెలల్లోనే ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి నడిరోడ్డుపై నడిపించినప్పుడు జాతీయ మీడియా సంస్థల్లో ఆ వార్తలు ప్రచురితమైతే అప్పుడు హరీష్ రావు కేటీఆర్ ఎక్కడ పడుకున్నారు, కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదని అన్నారు. నాడు వైయస్సార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క సంతకంతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఉచిత కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు రైతులకు అందించిన సంక్షేమ ఫలాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, సిరికొండ శివప్రసాద్, జూపాక సుదర్శన్, చింతల ఎల్లా రెడ్డి, గాలి అనీల్ కుమార్, కొత్తూరి ప్రమీల, బత్తుల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నయనానందకరంగా నరసింహస్వామి రథోత్సవం



**కథలాపూర్, మే 24(ప్రజాజ్యోతి):** దుంపేట శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం శుక్రవారం నయనానందకరంగా సాగింది. జాతర అనంతరం సంప్రదాయబద్ధంగా సాగే రథయాత్రను తిలకించేందుకు భక్తులు వందల సంఖ్యలో పోటెత్తారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు పూజలు మహ దీపారాధనలు నిర్వహించారు. అనంతరం పుష్పాలతో స్వామివారిని అలంకరించి రథంపై కొలువుదీర్చి గ్రామంలో పుర వీధులగుండా ఊరేగించారు. కొండ ఎగువనున్న స్వామి వారిని దర్శించుకునే వీలు లేని భక్తులు రథంపై స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడకారులకు పండ్ల పంపిణీ



**ఇల్లంతకుంట మే 24 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు చదువు తో పాటుగా క్రీడల్లో రాణించాలని ఇల్లంతకుంట ఎంపిటిసి ఒగ్గు నర్సయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడశిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మండలంలోని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. విద్యార్థులు క్రీడలను ఆడడం వలన ఆరోగ్యంగా ఉంటారని, మానసికంగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చదువు తో పాటుగా, క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ప్రతి విద్యార్థి ముందుకు సాగాలన్నారు. చేడు వ్యసనాలకు బానిసకాకుండా యువత సన్మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. విద్యార్థులకు , యువతకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకరావాలని కోరారు. అనంతరం అరటి పండ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటిలు సానబాబు, నర్ర శ్రీనివాస్ రెడ్డి,మామిడిశ్రీనివాస్, నిర్వహకులు దాసరి శివరాం, ఒగ్గు మధు, కీసరి బాబు, యాస నిఖిల్, పైస మోజేష్, నవీన్, రుషి, విక్కీ, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యన్ని పాటించి ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలి

– జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



**ఎల్లారెడ్డిపేట, మే 24 ప్రజా జ్యోతి–:** గ్రామంలో పారిశుద్ధ్యన్ని కాపాడి ప్రజలను ఆరోగ్యవంతులను చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య మండల, పంచాయతీ అధికారులను శుక్రవారం ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామ పంచాయితీని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తనిఖీ చేశారు. గ్రామంలోని కాంపోస్ట్ షెడ్డు, పార్కు, నర్సరీలను పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పంచాయతీ సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్యం కాపాడడానికి సక్రమంగా, నిత్యం విధులను నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవు అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంట మండల పరిషత్ అధికారి వజీర్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి ఎల్ సంపత్ రెడ్డి, కారోబార్ పంతంగి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పులి రాజులు ఉన్నారు.

## రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని

అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్



**సుల్తానాబాద్ మే 24 (ప్రజా జ్యోతి)** రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలి శుక్రవారం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలోని వినాయక రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి ప్రక్రియను, గోదామును అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు ధాన్యం అన్లోడింగ్ వేగవంతంగా పూర్తి చేయాలని, ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు మిల్లుల వద్ద ఎలాంటి కోత విధించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైస్ యంపిపిగా మండల రామ్ మహేష్ ..

11 మంది యంపిటిసిలు మద్దత్తు ..
16 మందికి గాను 11 మంది హాజరు ..

ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి: ఇల్లందు మండల వైస్ యంపిపిగా ఇందిరానగర్ యంపిటిసి మండల రామ్ మహేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి రామకృష్ణ వైస్ యంపిపి ఎన్నికను నిర్వహించారు. మొదట వైస్ యంపిపి కోసం నామినేషన్ల ప్రక్రియ చేపట్టారు. కాగా మండలంలో 16 మంది





యంపిటిసిలకు గాను 11 మంది హాజరయ్యారు. బాలాజీనగర్, సుభాష్ నగర్, పోలారం, కొమరారం యంపిటీసిలు దాస్యం ప్రమోద్ కుమార్, శీలం ఉమా, వీసాల పాపమ్మ, అజ్మీర బిచ్చా లు గైర్హాజర్ అయ్యారు. రేపల్లెవాడ యంపిటిసి మోకాళ్ళ జయమ్మ గత కొన్ని నెలల క్రితమే అనర్హత కావడం జరిగింది. దింతో కోరం పూర్తి కావడంతో ఎన్నికను అధికారులు నిర్వహించారు. కేవలం ఒక్కరే వైస్ యంపిపికి నామినేషన్ వేయడంతో పాటు 11 మంది యంపిటిసిలు మద్దతు తెలుపడంతో మండల రామ్ మహేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు వైస్ యంపిపిగా ఎన్నికైన మండల రామ్ మహేష్ తో ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య, యంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు మండల రామ్ మహేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన దీశాలి గిరిప్రసాద్..

నేటితరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం..
సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా..

కొత్తగూడెం, మే24, ప్రజాజ్యోతి : కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని,



భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనతగిరిప్రసాదుకు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతి శుక్రవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ధృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉ ద్యమం గురించి అధ్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు వట్టికొండ మల్లికార్జున్ రావు, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల పాస్టర్స్ కమిటీ ఏర్పాటు

కారేపల్లి, మే 24, ప్రజా జ్యోతి: ఏసుక్రీస్తు ఈ లోకంలోని ప్రజలందరికీ ప్రేమ, అప్యాయతను నేర్పించారని, ఎదుటివారిని ప్రేమించేగుణం మనలో ఉండాలని




పాస్టర్ కిషన్ లాల్ రాజపుత్, అన్నారు.సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో శుక్రవారం సింగరేణి మండల పాస్టర్స్ నూతన కమిటీనీ పోలంపల్లి ఆరాధన ప్రార్ధన మందిరములో జాన్ ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నూతన కమిటీ నఫెలోషిప్ వ్యవస్థాపకులు%ు%. మధు సుధన్ రావు,అధ్యక్షులు గా %+%. ప్రేమ్ సాగర్,ప్రధాన కార్యదర్శి%ూ%. విలియం కేరీ,గౌరవ అధ్యక్షులు,గాడ్సన్,ఉపాధ్యక్షులుపాల్ రాజు,స్టీఫెన్ పాల్,సహాయ కార్యదర్శి జాన్ ప్రకాష్,జాషువా,ప్రచార కార్యదర్శిజయ రాజు,ఉ పేందర్,కోశాధికారిమోషే లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాజపుత మాట్లాడుతూ మనమందరం వివిధ స్థాయిలలో నిరాశ నిరాశతో వ్యవహరిస్తా మన్నారు. జీవితం కోసం బేరంలో ఉన్న ఏకైక ప్లస్ ఏమిటంటే, ఒక స్పర్శ, ఒక చిరునవ్వు, ఒక సాంత్వన కలిగించే పదం దయగల వ్యక్తుల ద్వారా మనం మార్గంలో సేకరించడం. అటువంటి దయగల ఆత్మ మన జీవితంలో క్షణికమైన అంశం కావచ్చు, వారి దయ లేదా మాటలు మన మనసులో స్థిర స్థాయిగా నిలిచిపోతాయి అని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ వారు మాట్లాడుతూ సంఘ బలోపాతానికి మా వంతు కృషి చేస్తామని ప్రభువు దీవెనలు అందరికీ ఉండాలని తారతమ్యాలు లేకుండా అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుకై ఎమ్మెల్యే ప్రచారం

ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి: ఈనెల 27న జరగనున్న వరంగల్- నల్గొండ- ఖమ్మం జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శుక్రవారం ఇల్లందు



కోర్టులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ అయినా న్యాయవాదులు, పలువురు ఉద్యోగులు, ప్రైవేటు సంస్థలలో పని చేసే గ్రాడ్యుయేట్స్ అలోచించి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు బార్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రవికుమార్ నాయక్, కె. ఉ మామహేశ్వరరావు, కోశాధికారి సిహెచ్ నవీన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జున రావు, పి. బాలకృష్ణ, దంతాల. ఆనంద్, సువర్ణపాక. సత్యనారాయణ, కలవల సుధాకర్, ఎస్డి రబ్బాని, కొండ నారాయణ, తాడూరి మహేశ్వరరావు, సుడిగాలి వెంకట నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ యదలపల్లి అనసూయ, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవ రావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు ఎండి జాఫర్, సీపీఐ జిల్లా నాయకుడు సారయ్య, %జూవీ% జిల్లా నాయకుడు ఎస్‌ఏ నబీ, టిడిపి



నాయకుడు చందవత్ రమేష్ బాబు, ఆదివాసి ఉద్యోగుల నేత కబ్బాకుల రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, చీల్లా శ్రీనివాసరావు, బొల్లా సూర్యం, గందె సదానందం, మారగాని శ్రీనివాస్ గౌడ్, గ్రాడ్యుయేట్స్ పట్టణ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి విద్యాసాగర్, ములుగునూరి రమేష్ గౌడ్, ప్రైవేట్ అధ్యాపకుల సంఘం నేత దండ రామచందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల హరికృష్ణ, పర్రె శ్రీనివాస్, పులిగళ్ల గంగాధర్, బొల్లి రాజు, వరలక్ష్మి, పెండ్యాల రాజు, కమల్ కోరి, రేఖ రవిశంకర్, ఎండి యాకూబ్, శంకర్, మేకల శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలి

ప్రతి తరగతికి ఒక టీచర్ ను కెటాయించాలి.
టీపీటీఎఫ్ డిమాండ్..

భద్రాచలం, మే 28, ప్రజాజ్యోతి: ప్రతి ఆవాస ప్రాంతంలో పాఠశాలలను ఏర్పాటు చేయాలని, అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల



షెడ్యూల్ ను విడుదల చేయాలని, టిఆర్టి నిర్వహించి ఉపాధ్యాయుల నియమకాలు చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా అధ్యక్షులు బి.రాజు ఉపాధ్యక్షులు టి.సత్తిబాబు ఉ పాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భద్రాచలం డివిజన్లోని జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల బాల బాలికలు ఉచిత నిర్బంధ విద్యను ఒకటి నుండి 8వ తరగతి వరకు హక్కుగా పొందవచ్చునని, విద్యా హక్కు చట్టం అనేది బాల బాలికలందరికీ నాణ్యమైన, సమానమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలలను అందుబాటులో ఉంచాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సూచించిందాని, కానీ గత దశాబ్దికాలంలో తెలంగాణ రాష్ట్రంలోని అనేక గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాలలో పాఠశాలలు మూతబడి ఉన్నాయని, మూతబడిన అన్ని పాఠశాలలను తెరిపించాలని, పాఠశాలలు అందుబాటులో లేని ఆవాస ప్రాంతాలలో కొత్త పాఠశాలలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించకపోవడం, ప్రతి తరగతికి ఒక గది లేకపోవడం,ఒకరిద్దరు టీచర్లే ఐదు తరగతులను బోధించే దుస్థితులు ఉండటము, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, ఉద్యోగ విరమణ వల్ల ఖాళీ అయిన స్థానాలను వెంటనే భర్తీ చేయకపోవడం, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పజెప్పడం తదితర ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల ఫలితంగానే సమాజం ప్రభుత్వ బడులకు దూరంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వ విద్యా విధానాల లోపభూయిష్ట ఫలితంగానే బడిఈడు పిల్లలు గ్రామంలో ఉన్నప్పటికీ పాఠశాలలు మూసివేతకు గురయ్యాయని వాపోయారు. ముఖ్యమంత్రి మూసి వేయబడిన పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామనీ. దానికి తగిన సమాజ ఆమోద కార్యాచరణ రూపొందించాలని, విద్యా విధానాల్లో మార్పు తీసుకురావడానికి తల్లిదండ్రులకు ప్రభుత్వం హామీ పడాలని కోరారు. ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఉ పాధ్యాయ సంఘాలు, విద్యాభిమానులతో కమిటీలు ఏర్పాటు చేసి మూసి వేయబడిన పాఠశాలలను తెరిపించడంలో కృషి చేయాలని కోరారు. ప్రతి తరగతికి ఒక టీచర్ ను కేటాయించాలని, అన్ని యాజమాన్యాలలో ఉ పాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో విద్యావాలం టరీలను నియమించాలని, ప్రతి పాఠశాలకు ఒక సర్వీస్ పర్సన్ ను నియమించి పాఠశాలలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇన్చార్జిలతో నిర్వహించబడుతున్న ఎంఈఓ, డిఈఓ తదితర ముఖ్యమైన పర్యవేక్షణ పోస్టులో రెగ్యులర్ పద్ధతిలో పర్యవేక్షణ అధికారులను వెంటనే నియమించాలని, అలాగే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యావంతుడు,ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించండి

మాజీ మంత్రి హరీష్ రావు

సత్తుపల్లి మే 24 (ప్రజా జ్యోతి)ఆర్. సి. విద్యావంతుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడే వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించాలని మాజీ మంత్రి హరీష్ రావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ గులాబీ పార్టీ ఆవిర్భావం జరిగిన దగ్గర నుంచి ఖమ్మం,వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తూ వస్తుందని అదే స్ఫూర్తితో విద్యావంతులు ఆలోచించి బిట్స్ పిలానీలో ఉన్నత చదువులు చదివిన రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని నిరుద్యోగ భృతి, మహిళలకు ప్రతినెలా 2500, 100 కేజీల వడ్లబస్తా కు 500 రూపాయల బోనస్, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, 7500 రైతు భరోసా, కౌలు రైతులకు 12 వేల రూపాయలు తదితర హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు అయ్యేటట్లు చూస్తామన్నారు. సండ్ర వెంకట వీరయ్య ఓడి పోవటం దురదృష్టకరమని నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేసేవారని అన్నారు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కన్న కళలను హరీష్ రావు ప్రాజెక్టులు,కాలువల ద్వారా రైతులు వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలంగా రాష్ట్రమంతా నీటి వసతులు కల్పించారన్నారు. విద్యావంతుడు ప్రజల పక్షాన పోరాడే రాకేశ్ రెడ్డిని గెలిపించాలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థుల గుణగణాలు వారి నేర చరిత్రను కూడా పరిశీలించి, ఆలోచించి పట్టభద్రులు ఓటు వేయాలని కోరారు. పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో



చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీ మంత్రులు అడ్డగోలుగా పూటకో మాట మార్చి చెబుతూ పాపం కడుపు నింపు కుంటున్నారన్నారు. పార్టీలకతీతంగా విద్యావంతులను, ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తులను గెలిపించడం ఆనవాయితీగా వస్తుంది కాబట్టి ఇదే స్ఫూర్తితో విద్యావంతుడు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే వ్యక్తి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జడ్పిటిసి కట్ట అజయ్ రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, మల్లూరు అంకమరాజు, రఫీ, చల్లగుండ్ల కృష్ణయ్య,వల్లభనేని పవన్, పర్వతనేని వేణు,ఆయుబ్ పాషా,మిద్దె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పది సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : అదనపు కలెక్టర్ వేణుగోపాల్.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 24, ప్రజాజ్యోతి : పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శుక్రవారం ఐడిఓసి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 3వ తేదీ నుండి జూన్ 13 వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం జిల్లాలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు అవుతాయని, నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ లు,స్మార్ట్ వాచ్ లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలు చెయ్యాలని,విద్యార్థులకు తాగునీరు అందుబాటులో వుంచాలని,



విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేలాగా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల సమీపంలో ఉ న్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆయన ఆదేశించారు. 1612 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని అదనపు కలెక్టర్ చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపెరెడెంట్ ఆఫీసర్లు 06, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 06, ఇన్విజిలేటర్స్ 83 మరియు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 02 నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వివరాలు జడ్పీఎస్ఎస్ ఆనందఖని ఓల్డ్ కొత్తగూడెం , జిహెచ్ఎస్ ఓల్డ్ కొత్తగూడెం, బూడిదగడ్డ, కొత్తగూడెం ఎయిడెడ్ ఎస్సి. హై స్కూల్, ఇల్లందు. జడ్పీస్ స్కూల్, పాల్వంచ. ప్రకాష్ వాన కాలనీ మణుగూరు, ఎస్ ఎన్ ఎం జడ్ పి హై స్కూల్, కొర్రాజులగుట్ట, భద్రాచలం. జిల్లా కేంద్రంలో విద్యార్థుల సందేహాలను నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఏసీజీఈ ఎస్. మాధవరావు - 8919279238, సెక్షన్ క్లర్క్స్ - టీజేఎస్వి ప్రసాద్ - 9701842606, కే. నవీన్ - 9705547915 ఈ హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించి తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్,జిల్లా విద్యాధికారి అధికారి వెంకటేశ్వరాచారి , జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన

మండల వ్యవసాయ శాఖ అధికారి. రామడుగు వాణి

కూసుమంచి మే24 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం రైతులకు నకిలీ విత్తనాలు ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని కోక్య తండా, చేగొమ్మ సంధ్య



తండా గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా ఇంటింటికి తిరిగి విత్తనాలు అమ్మినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలను కచ్చితంగా లైసెన్స్ పొందిన డీలర్ వద్ద నుండి మాత్రమే తీసుకోవాలని, విత్తనాల బిల్లుపై రైతు పూర్తి పేరు, వారు కొనుగోలు చేసిన విత్తనం, కంపెనీ, వెరైటీ , లాట్ నెంబరు, గడువు తేదీ మొదలైన అంశాలను సరిచూసుకోవాలని తెలియజేశారు. ఈ బిల్లులను మరియు ఖాళీ విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. రైతులు తొందరపడి ప్రత్తి గింజలను విత్తకూడదని , కనీస వర్షపాతం 60 మిల్లీమీటర్లు ఉ న్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని సూచించారు. అదేవిధంగా మట్టినమూన పరీక్ష యొక్క ప్రాముఖ్యత, జీవన ఎరువులు ఉ పయోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వేసవి లోతు దుక్కులు మొదలగు అంశాలపై రైతులకు వివరించారు.

గంగ బండ తండా, కిష్టాపురం, లోక్య తండా, పోచారం, జుజ్జులరావు పేట, మల్లాయి గూడెం, లాల్ సింగ్ తండా, భగత్ వీడు, మంగల్ తండా గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు.

## దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి: ఏఐసీసీ క్రైస్తవ నాయకులు డిమాండ్

కల్లూరు మే 24 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి తన నివాస గృహం నందు గత 45



సంవత్సరాలుగా నివాసముంటున్న దైవజనురాలు పాతూరి కాంతమ్మ ఇంటి వద్దకి వచ్చే దారికి ఏర్పాటు చేసుకున్న దారీ గోడను దౌర్జన్యంగా పగల గొట్టి తీవ్ర మనస్థాపనకు గురి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఎఐసిసి మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ ఏఐసీసీ క్రైస్తవ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా క్రీ.శే. అపోస్తులు సీమోను సతీమణి పాతూరి కాంతమ్మ ప్రధాన రహదారి వెంబడి నివాసముంటు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పరిసర ప్రాంతాలలో ఘనమైన దేవుని పరిచర్య కొనసాగించారు. పరిచర్య చేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుతో 2018లో అపోస్తులు సీమోను మృతి చెందారు. తదనంతరం ఆయన సతీమణి కాంతమ్మ తన ఒంటరి కూతురితో పాటు ఆ గృహంలో నివాసం ఉంటూ దేవుని పరిచర్య కొనసాగిస్తున్నారు. ప్రజలను సన్మార్గంలో నడిపించే గొప్ప సేవకులుగా ఉన్న కుటుంబాన్ని 22 మే 2024న మంద అహరోను,బోయిని రూబేను, మట్టాడ జాకబ్ జాన్ మరి కొంతమందితో కలిసి కాంతమ్మ నివాసం ఉంటున్న ఇంటి వద్దకు వచ్చి ఇల్లు ఖాళీ చేపిస్తామని బెదిరించి,దౌర్జన్యంగా సుమారు లక్ష 75 వేల రూపాయలతో నిర్మించుకున్న దారీ గోడను ధ్వంసం చేసి పడగొట్టారనీ వారు తెలియజేశారు. అన్యాయంగా దారీ గోడను పగలగొట్టి దైవజనురాలకు తీవ్ర నష్టం కలిగించడంతో నియోజకవర్గ ఏఐసీసీ క్రైస్తవ



నాయకులు స్పందించి బాధితురాలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చర్చిలపై, చర్చి స్థలాలపై దాడులు చేస్తే సహించేది లేదని జరుగుతున్న దాడులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. పోలీసు వ్యవస్థపై,చట్టాలపై నమ్మకం ఉందని న్యాయం జరిగే విధంగా చట్టాలకు లోబడి శాంతియుతంగా పనిచేయి%శీ%చుకుంటామని అన్నారు. ఇలాంటి సంఘటనల పట్ల క్రైస్తవ సమాజం అంత శాంతియుతంగా ఎదుర్కొంనేదుకు సిద్ధంగా ఉ ండాలని తెలియజేశారు. ఎవరైతే ఈ విధ్వంసానికి పాల్పడ్డారో ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.నిర్మల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మోదుగు ఓనేసిము,స్టీఫెన్, టి.సంజీవరావు,గడ్డం యోహాను,దాసరి నతానియల్, టి.ఇశ్రాయేల్,అర్.తిమోతి,మోదుగు జాన్ పరంజ్యోతి,పి.దయాకర్, అధూరి రాజశేకర్,నారాయణ,జే.జాన్ పాల్,సందర్ రాజు,సుదీర్,ఐదు మండలాల క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

## అమెరికా ఆస్తులను జప్తు చేయండి

మొదటిపేజీ తరువాయి..

చేసేందుకు ఈ ఫ్రీజ్ మనీ కూడా ఇస్తున్నారు. ఇప్పుడు రష్యా కూడా ఇదే తరహాలో తన ప్రతీకారం తీర్చుకుంది. అమెరికా ఆస్తులను జప్తు చేయాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవలే %+%7 సభ్య దేశాలు రష్యా ఆస్తులలో సుమారు 300 బిలియన్ డాలర్లు ఉక్రెయిన్‌కు సహాయం చేయడానికి ఉపయోగించాలని నిర్ణయించాయి. యూరోపియన్ యూనియన్ కూడా స్వాధీనం చేసుకున్న ఆస్తులపై వడ్డీ నుండి ప్రతి సంవత్సరం ఉక్రెయిన్‌కు 2.7–3.3 బిలియన్ డాలర్ల సహాయాన్ని పంపుతుందని ఈ వారం ప్రారంభంలో ప్రకటించింది. రష్యాకు వ్యతిరేకంగా పాశ్చాత్య దేశాలు నిరంతరం ఇటువంటి చర్యలు తీసుకుంటున్నాయి. దీనిపై పుతిన్ స్పందిస్తూ ఓ ప్రతిపాదనపై సంతకం చేశారు. ఈ ప్రతిపాదన రష్యా



సరిహద్దుల్లో ఉన్న అమెరికా ఆస్తులపై రష్యా క్లెయిమ్‌లను అనుమతిస్తుంది. రష్యా ఆస్తులను ఎందుకు జప్తు చేస్తోంది? అమెరికాలోని రష్యన్ చర, స్థిరాస్తులను జప్తు చేయడం వల్ల కలిగే నష్టాలు.. అమెరికన్ కంపెనీలలో రష్యన్ కంపెనీల వాటాలు ఈ అమెరికన్ ఆస్తుల నుండి భర్తీ చేయబడతాయి. రష్యా మీడియా ఈ సంవత్సరం ప్రారంభంలో క్రెమ్లిన్ సుమారు 290 బిలియన్ డాలర్ల దాని కూటమి ఆస్తులను గుర్తించిందని ఆస్తుల స్తంభనలను ఆఫ్‌సెట్ చేయడానికి స్వాధీనం చేసుకోవచ్చని పేర్కొంది. రష్యా ఇప్పటికే అనేక విభిన్న పాశ్చాత్య కంపెనీల భౌతిక ఆస్తులను.. రష్యాలోని యూరోపియన్ బ్యాంకుల వద్ద ఉన్న మిలియన్ల డాలర్లను స్వాధీనం చేసుకుంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి రష్యాలో పనిచేస్తున్న వేలాది పాశ్చాత్య కంపెనీలు దేశం విడిచిపెట్టాయి. %+%7 దేశాలైన కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్,యూరోపియన్ యూనియన్‌ల ముందు ఉక్రెయిన్‌కు సహాయం చేయడానికి అమెరికా ఒక ప్రణాళికను సమర్పించింది. దీని కింద రష్యా ఆస్తులు ఉక్రెయిన్‌కు 50 బిలియన్ డాలర్ల సహాయం అందించడానికి ఉపయోగించబడతాయి. ఈ అమెరికన్ ప్రతిపాదన కాంగ్రెస్‌లో ఆమోదించబడింది. అధ్యక్షుడు బిడెన్ గత వారం ఈ చట్టంపై సంతకం చేశారు. ఆ తర్వాత అమెరికా రష్యా ఆస్తులను జప్తు చేసి ఉక్రెయిన్‌కు సహాయం చేయడానికి ఉపయోగించుకోవచ్చు. అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థలో రష్యా సెంట్రల్ బ్యాంక్ ఆస్తులలో కనీసం 5 బిలియన్ డాలర్లను టాస్క్ ఫోర్స్ గుర్తించింది. జర్మనీ కూడా అమెరికా ప్రణాళికను స్వీకరించి జర్మనీలోని రష్యన్ ఆస్తులను స్వాధీనం చేసుకుంటుందని సూచించింది.

## మేడిగడ్డను సందర్శించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

రోజుల్లో తెలియనుంది. ఈ టూర్‌లో భాగంగా ఏ మేరకు డ్యామేజ్ అయ్యింది, పనులకు ఎంతకాలం పడుతుందని అనేదానిపై ఓ అంచనాకు రానున్నారు. తాజాగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజ్ మేడిగడ్డ మరమ్మతులను వేగం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ఆదేశించారు. గురువారం సచివాలయంలో నిర్మాణ సంస్థ ప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, సీడబ్ల్యూసీ ఇంజనీర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ పునరుద్ధరణ పనులపై ఇటీవల జాతీయ ఆనకట్టల భద్రత పర్యవేక్షణ సంస్థ ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగా పనులు కొనసాగించాలని ఆదేశించారు. వర్షాలు వచ్చేలోగా తాత్కాలిక పనులను పూర్తి చేయాలని సూచన చేశారు. ముఖ్యంగా మేడిగడ్డ పనులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అదే సమయంలో అటు అన్నారం, సుందిళ్ల వద్ద పనులను చేపట్టాలన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని అధికారులను కోరారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వచ్చేవారం మేడిగడ్డ బ్యారేజ్‌ని సందర్శిస్తారని చెప్పుకొచ్చారు. ఇదిలా వుండగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు సూచనలు, సలహాలు అందించేందుకు వివిధ రంగాలకు చెందిన నిపుణులతో కూడిన కమిటీని నీరుపారుదల శాఖ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ కమిటీని ఏర్పాటు చేస్తూ నీటిపారుదల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఆయా ప్రాజెక్టులను సందర్శించి సమగ్ర అధ్యయనం చేశాక కమిషన్‌కు నివేదిక ఇవ్వనుంది. ఇదిలావుండగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద మళ్లీ ప్రకంపనలు వచ్చాయి. కుంగిన ఏడో బ్లాకులోని 16వ నెంబరు గేటును ఎత్తడానికి నీటిపారుదల శాఖ అధికారులు ప్రయత్నించారు.అయితే బ్యారేజీ కింద నుంచి భారీగా ధ్వనులు రావడంతో వెంటనే ఆ పనులను నిలిపివేశారు. అక్కడి సెన్సార్లు సైతం శబ్దాలను గుర్తించి అలర్ట్ చేశాయి. దీంతో బ్యారేజీ పెను ప్రమాదానికి లోనయ్యే అవకాశముందని ఆ శాఖ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## రాష్ట్రంలో భారీగా నకిలీ విత్తనాల పట్టివేత

మొదటిపేజీ తరువాయి..

50 కిలోల విడి పత్తి విత్తనాలు, 330 బ్యాగులు జొన్న విత్తనాలు, నకిలీ విత్తనాల తయారీకి ఉపయోగించే కలర్, కెమికల్‌ను పట్టుకున్నారు. వీటి విలువ రూ.19,39,908 ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య తెలిపారు. విత్తన కేంద్రం నిర్వాహకుడు సామ అశోక్ రెడ్డితో పాటు అందులో పనిచేసే మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలో నకిలీ పత్తి విత్తనాలుపట్టుబడిన ఘటన చోటు చేసుకున్నది. జడ్చర్ల మండలం గోప్లాపూర్ గ్రామంలో వ్యవసాయ, పోలీసుశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 2.21 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. ఈ క్రమంలో జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏఎస్పీ రాములు విలేకరులతో మాట్లాడారు. గోప్లాపూర్‌లో ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి నకిలీ పత్తి విత్తనాలు విక్రయించేందుకు విత్తనాలు నిల్వ చేసినట్లు విశ్వసనీయ సమాచారం అందిందన్నారు. దీంతో వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా దాడి చేసి 2.21 క్వింటాళ్లు నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నారని తెలిపారు. విత్తనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. సమావేశంలో జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి, వ్యవసాయాధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ను నిర్వహించాలి

నల్లగొండ మే 24(ప్రజాజ్యోతి): ప్రతినిధి : ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా





వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరై పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన శిక్షణలో అన్ని విషయాలు తెలుసుకోవాలని శిక్షణలోనే మాదిరి పోలింగ్ ను నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున బ్యాలెట్ పేపర్ ఎలా మడవాలో తెలుసుకోవాలని, ఇండిలేబుల్ ఇంక్ తో సహా అన్ని విషయాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పట్టబద్రుల ఉప ఎన్నిక సందర్భంగా 800 పైబడి ఉన్న ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 2 బ్యాలెట్ బాక్సులు ఇవ్వడం జరుగుతుందని, ఇటీవలే పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించినందున ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లకు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్క్ చేయాలని అన్నారు. ఓటర్లు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేసిన వాయిలెట్ స్కెచ్ పెన్ ద్వారా మాత్రమే ఓటు వేయాలని, ఓటును ప్రాధాన్యత క్రమంలో వేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇంకు బాటిల్, ఇంకు పెన్నుల లాంటివి అనుమతించవద్దని ఆమె చెప్పారు. ఎవరైనా ఓటు వేసిన తర్వాత సెల్ఫోన్తో ఫోటో తీసినట్లైతే క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రతి పోలింగ్ కేంద్రం వెబ్ కాస్టింగ్ నియంత్రణలో ఉంటుందని అన్నారు. అంతేకాక సూక్ష్మ పరిశీలకులు, పిఓ, ఏపిఓ ఇతర పోలింగ్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాన్ని గమనిస్తూ ఉండాలని, బ్యాలెట్ బాక్స్ లను సీల్ చేయడం ,అన్ని స్టాట్యూటరీ మెటీరియల్ సక్రమంగా సీల్ చేయడం జాగ్రత్తగా చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం బయట ఓటు ఎలా వేయాలో తెలియజేసే పోస్టర్లు ప్రదర్శించడం జరుగుతుందని, అదేవిధంగా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను సైతం ప్రదర్శించడం జరుగుతుందని వీటన్నిటిని ఓటర్లకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఫామ్-16 సరిగా తీసుకోవాలని మాక్ పోలింగ్ మొదలుకొని పి ఓ డైరీ అన్ని విషయాల్లో పూర్తి అప్రమత్తంగా ఉండి ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆమె సూచించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై తెలియజేశారు.

మొదటి ప్రెసిడింగ్ అధికారి రెండవ ప్రెసైడింగ్ అధికారి చేయాల్సిన విధులను ఆయన వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ ఎలా మడవాలో శిక్షణకు హాజరైన పోలింగ్ సిబ్బందితో మాదిరి ప్రదర్శన నిర్వహించారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవోలు, మాస్టర్ ట్రైనర్ బాలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాల కతీతంగా వీసి పోస్టులను భర్తీ చేయాలి....

కూకట్ పల్లి, మే 24 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలో వీసీల పోస్టులను రాజకియాలకతీతంగా భర్తీ చేయాలని, జూన్ 2 స్వరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లోపు రెగ్యులర్ విసీలను నియమించాలని ఆల్ తెలంగాణ యూనివర్సిటీస్ ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర చైర్మన్, జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాల వల్ల గత ప్రభుత్వానికి అణువుగా ఉన్న వ్యక్తులకే విసి పోస్టులను కట్టబెట్టి యూనివర్సిటీలను భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యున్నతమైన సాంకేతిక విశ్వవిద్యాలమైన జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీకి టెక్నికల్ బ్యాక్ గ్రౌండ్, మరియు జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీలో ప్రొపెసర్స్ గా పని చేసిన ప్రొపెసర్స్ నే నియమించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీలలో ఇన్చార్జి పాలనను గతంలో వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇన్చార్జి వీసీల నియమించడం విద్యార్థులోకానికి విస్మయానికి గురి చేసిందన్నారు. తక్షణమే రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియామకంపై దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాజాగా నియమించిన విసీలు ఐఏఎస్ అధికారులు ప్రభుత్వంలోని ఆయా శాఖలలో బాధ్యత నిర్వహించేవారు కావడం వలన విశ్వవిద్యాలయాల పరిపాలన బాధ్యతలు నిర్వహించడం విద్యార్థుల సంక్షేమానికి ఆటంకం అవుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర విశ్వవిద్యాలయాల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండులోపు ప్రొఫెసర్లను వైస్ ఛాన్సలర్ గా నియమించాలని కోరారు.



విద్యార్థుల సమస్యల పరిష్కారం కేంద్రంగా యూనివర్సిటీలో నిరంతరం అందుబాటులో ఉండే వైస్ ఛాన్సలర్ ఉంటే వర్సిటీ ఉపయోగమని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్లను రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ గా నియమించాలని, అదేవిధంగా విద్యాభివృద్ధి కోసం యూనివర్సిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మార్వాడి అభిషేక్, రుద్రపాటి జాహ్నవి, వొజ్జల జ్యోత్స్న, భూక్య కల్పన చంద్రశేఖర్ ఆజాద్, కోడం సంతోష్, లింగాల సాగర్, నునావత్ ప్రశాంత్, ఉదయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై పరువునష్టం దావావేస్తా..

మొదటిపేజీ తరువాయి..

పూర్తి వివరాలు రానివ్వండి అన్నారు. మళ్ళీ నాపై ఆరోపణలు చేశాడని మండిపడ్డారు. రాజకీయంగా వాడుకోవడం కోసం నాపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీధర్ రెడ్డి ఎలాంటోడో ఊరికి వెళ్లి అడగండని తెలిపారు. ఆయన ప్రవర్తనతో.. ఊరు కూడా విసుగు ఎత్తిందన్నారు. కానీ హత్య తప్పన్నారు. నేను బీఆర్ఎస్ వ్యతిరేకించానని కసితో.. నాపై దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నాడు కేటీఆర్ అంటూ మండిపడ్డారు. ఎఫ్ఐఆర్ లో భూముల వివాదం ఉందని.. అన్నదమ్ముల పంచాయతీకి నాకేం సంబంధం లేదన్నారు.



ఎఫ్ఐఆర్ కాపీలను .. ఆర్ఎస్ పి కి పంపిస్తా కేటీఆర్ అని జూపల్లి అన్నారు. మా కార్యకర్తను కూడా చంపారన్నారు. నీలాగే నేను ఆరోపణలు చేయలేదన్నారు. బట్టకాల్చి మీద వేస్తాం అంటే ఏం రాజకీయం చేస్తున్నట్టు అన్నారు. నెరెళ్లలో దళితులని ఇసుక అక్రమ దందా అపారని కేటీఆర్ ఎంత హింస పెట్టారో అందరికి తెలుసన్నారు. అలాంటి వ్యక్తి.. నా పై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. రాజకీయంగా ఎలాంటి అంశం లేదని ఏదేదో ఆరోపణలు చేస్తున్నాడన్నారు. కేటీఆర్.. గంద్రపల్లి ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బుద్ధి జ్ఞానం ఉండాలన్నారు. చదివిన చదువుకు సంస్కారం ఉండాలి కేటీఆర్ అంటూ మండిపడ్డారు. సీబీఐ విచారణతో కాకుంటే.. జ్యుడిషియల్ విచారణ కు కూడా సిద్ధం అన్నారు. మీకు దమ్ముంటే ఆ గ్రామంలోకి వచ్చి ప్రజలను అడుగు.. నిజం తెలుసుకో అంటూ సవాల్ విసిరారు. గ్రామంలో ప్రజలను అడుగుదాం.. బేవకూఫ్ మాటలు మాట్లాడుతున్నావు అంటూ మండిపడ్డారు.

## ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు

మొదటిపేజీ తరువాయి..

దర్శనాలు, ప్రసాదాలతో తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకుంది.తిరుమల తరహాలో యాదాద్రి సేవలను, దర్శనాలను ఆన్‌లైన్ చేయాలని యోచిస్తున్నారు. ఇది యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించే భక్తులకు శుభవార్తగా చెప్పుకోవాలి రోజు రోజుకు లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయ పునర్నిర్మాణం తరవాత గణనీయంగా యాత్రికుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు వస్తున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రీశుడి దర్శనం కోరి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతి తిరుమల దేవస్థానం తరహాలోనే యాదాద్రి ఆలయంలో కూడా టికెట్లును ఆన్‌లైన్‌లో పొందే విధంగా ఏర్పాటు చేసింది ఈ పుణ్యక్షేత్రానికి భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మరోవైపు వీఐపీ, వీవీఐపీ, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల సిఫార్సులపై వచ్చే భక్తులకు 300 రూపాయల టికెట్‌తో బ్రేక్ దర్శనం కల్పిస్తున్నారు. రూ.150 చెల్లించి శీఘ్రదర్శనం ఆన్ లైన్ లో నమోదుకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అన్ని సేవలను ఆన్ లైన్ అందుబాటులోకి దేవస్థానం తీసుకువచ్చింది. ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ను సందర్శించి టికెట్స్ బుక్ చేసుకోవచ్చు. ఇక ఇదే వెబ్ సైట్ నుంచి ఈ హుండీ ద్వారా డొనేషన్స్ కూడా ఇవ్వవచ్చు. ఆన్ లైన్ బుకింగ్ ద్వారా గంట ముందు దర్శన, పూజ కైంకర్యాలకు బుకింగ్ చేసుకునే అవకాశం యాదగిరిగుట్ట దేవస్థానం కల్పించింది. ఆన్ లైన్ బుకింగ్ లో పేరు, గోత్రం, పూజ వివరాలు, ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ, తేదీ, ఎన్ని టికెట్లు, అడ్రస్, ఆధార్ నెంబర్, ఆలయ సందర్శన వేళ వంటి వివరాలు నింపాలి. ఆన్ లైన్ బుకింగ్, కౌంటర్ లో కంప్యూటరైజ్డ్ టికెట్లు పొందిన భక్తులకు తూర్పు రాజగోపురం వద్ద టికెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆలయంలో లోనికి అనుమతిస్తారన్నారని ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. ఇది మంచి ఆలోచన అని భక్తులు కూడా ఆహ్వానిస్తున్నారు.



## కిషన్‌రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ పాలన బాగుందని కిషన్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని ప్రశంసించారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డికి వ్యవసాయ శాఖపై ఎలాంటి అవగాహన లేదని చెప్పారు. ధాన్యం మద్దతు ధర కేంద్రం నిర్ణయిస్తుందనే కనీస అవగాహన కిషన్ రెడ్డికి లేదన్నారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కిషన్ రెడ్డి అన్నారన్నారు. ప్రభుత్వ పాలన నచ్చే 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కిషన్ రెడ్డి ఒప్పుకున్నారని చెప్పారు. దివంగత ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయ్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తి కిషన్ రెడ్డి అని కొనియాడారు. అధికార పార్టీలు మంచి చేస్తే మెచ్చుకునే గుణం వాజ్‌పేయ్ లాగే కిషన్ రెడ్డికి వచ్చిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టలేరన్నారు. ఎన్ని ప్రయోగాలు చేసిన బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. మోదీ ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్రం బట్టలు, టోపీలు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని జగ్గారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పినందుకు కిషన్ రెడ్డి మాటలు స్వాగతిస్తున్నామని.. అదే జరిగితే సన్మానిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ ఐనట్టున్నారు. ఐదేళ్లు సీఎం రేవంత్.. కాంగ్రెస్ ప్రభుత్వం సేఫ్. ప్రభుత్వాలను పడగొట్టే దాంట్లో బీజేపీ నేతలు



ప్రొఫెసర్లు. తెలంగాణ లో బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా పడగొట్టే అవకాశం లేదు. బీజేపీ మళ్ళీ కేంద్రంలో అధికారంలోకి రాదని తేలిపోయింది. అందుకే రోజుకో భాషా.. రోజుకో వేషం మారుస్తున్నారు. కిషన్ రెడ్డి చాలా గొప్పవారు. అటల్ బీహార్ వాజ్ పాయ్ దారిలో నడుస్తున్నట్టు కనిపించింది. మంచి పని చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రశంసించే గుణం వాజ్‌పాయ్ ది. నిండు పార్లమెంట్ లో ఇందిరాగాంధీని దుర్గమాతతో పోల్చారు. 25 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారు అంటే.. ఐదు నెలల కాంగ్రెస్ పాలన బాగుందని అర్థం. కాంగ్రెస్.. రాష్ట్రంలో మంచి పాలన ఉందని ప్రశంస మాకు మంచిదేనని ఆయన పేర్కొన్నారు. బీజేపీ లో ఉన్న ఐదుగురిలో కూడా కొందరు బయటకు వస్తారని జగ్గారెడ్డి ఆరోపించారు. రంజాన్ రోజు ముస్లిం లు మా ఇంటికి బిర్యానీ పంపించే వాళ్ళు అని మోడీ చెప్పారు. ప్రభుత్వం రాదని భయం పట్టుకుని మాట్లాడుతున్నారు. వేషం మారింది.. బాషా మారింది. వంగి వంగి దండాలు పెడుతున్నారు మోడీ. కేటీఆర్ ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నరు. కేటీఆర్ మాట్లాడినా.. హరీష్ మాట్లాడినా రేవంత్ మీద బురద జల్లడమే. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీరు కూడా దందా చేశారా..? మీరు చేశారు కాబట్టి.. మేము కూడా చేస్తాం అనుకుని మాట్లాడుతున్నాడు కేటీఆర్. తెలంగాణలో హత్యా రాజకీయాలు లేవు.. ప్రభుత్వం దాన్ని ప్రోత్సహించదు. కేటీఆర్.. జూపల్లి మీద అభాండాలు వేస్తున్నారు. రాజకీయ విలువల గురించి కేటీఆర్ మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుందన్నారు.

## గనుల శాఖలో అవినీతి చెద

మొదటిపేజీ తరువాయి..

వచ్చినప్పటి నుంచి అవినీతి, ఆక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుంటోంది. ఇటీవల ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్ రావును అరెస్టు చేయడం కలకలం రేపిన సంగతి తెలిసిందే.. అంతకుముందు ఫోన్ల ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన ప్రణీత్ రావును అరెస్టు చేసిన విషయం తెలిసిందే అదే కేసులో పోలీసు అధికారులు భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావు అరెస్టయి జైల్లో ఉన్నారు. ఎస్ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కు రెడ్ కర్నార్ నోటీసులు జారీ కాబోతున్నాయి. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్ కేసును తారుమారు చేసేందుకు యత్నించిన పంజాగుట్ట సీఐ దుర్గారావుపై సర్కారు సస్పెన్షన్ వేటు వేసింది. ఈ వ్యవహారాన్ని లోతుగా పరిశీలించి సంచలన నిర్ణయం తీసుకున్నది. రాణా మొత్తాన్ని ట్రాన్స్ ఫర్ చేయడం కలకలం రేపింది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967